
శ్రీ కృష్ణ దత్తకృత

# శ్రీ కృష్ణ భాగవతము



బృందా విహారం ప్రేమ స్వరూపం, ద్వారపురీశం ధర్మాధారమ్
శ్రీ యోగిరాజం గురుస్వరూపం శ్రీకృష్ణదత్తం ప్రణమామ్యహమ్

డా॥ జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి, M.Sc., Ph.D.

శ్రీ కృష్ణ దత్తకృత

# శ్రీ కృష్ణ భాగవతము



దత్త భక్తులు :

డా॥ జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి M.Sc., Ph.D.

రామిరెడ్డిపేట - నరసరావుపేట

విక్రమ నామ సం॥
శ్రావణ బ॥ అష్టమి
శ్రీకృష్ణజయంతి
23-8-2000

మూల్యము :
గురుదక్షిణ
30 రూపాయలు

## ప్రతులకు :

**విజయవాడ**

1. శ్రీ చిలుకూరు బాలకృష్ణమూర్తి
శ్రీమతి భవాని
D.No. 41-15-4, నల్లగేటు డౌన్
కృష్ణలంక, విజయవాడ-520 013
ఫోన్ నెం : 521 809.

2. శ్రీ శిష్ట్లా భీమశంకరం
ఓగిరాలవారి వీధి
సత్యనారాయణపురం
విజయవాడ
ఫోన్ నెం. 531167

3. D.S.KSN. మూర్తి (అజయ్)
సాయిరత్న టవర్స్
సత్యనారాయణపురం
విజయవాడ-520011
ఫోన్ నెం. 531321

**హైదరాబాద్**

1. శ్రీ. సి. వి. రమణ
MIG II Block 20
F.14 బాగ్ లింగంపల్లి
హైదరాబాద్ - 44
ఫోన్ నెం. 7667758

2. శ్రీ. టి. దేవోత్తం
నెం.1-8-37సి
చిక్కడపల్లి
హైదరాబాద్ - 20
ఫోన్ నెం. 7645883

3. శ్రీ. పి. వి. కృష్ణమూర్తి
ప్లాట్ నెం.19, SBI కాలని
బాగ్ అంబర్‌పేట,
హైదరాబాద్
ఫోన్ : 7618805

**నరసరావుపేట**

ప్రొ॥ డా॥ జన్నాభట్ల వేణుగోపాలకృష్ణమూర్తి M.Sc., Ph.D.
రామిరెడ్డిపేట, నరసరావుపేట

---

ముద్రణ :
సవితా ప్రింటర్స్ విజయవాడ - 520002.
ఫోన్ నెం : 576670.

ఓం

# శ్రీ కృష్ణ భాగవతము

## ముందుమాట

దత్తభక్తులు శ్రీ జన్నాభట్ల వేణుగోపాలకృష్ణమూర్తి గారు కెమిస్ట్రీ ప్రొఫెసర్. వీరు మహాపురుషులు. శ్రీ దత్తభగవానుల సాక్షాత్కారమే కాక బహు దేవదేవతల దర్శన భాగ్యం పొందిన మహనీయులు. ఒక కృష్ణాష్టమి పర్వదినాన శ్రీ కృష్ణభగవానుని సాక్షాత్కారం పొందారు. శ్రీకృష్ణ భగవానుడు వీరిని ఆలింగనం చేసుకొని వీరిలో ఐక్యమయ్యారు. వెంటనే వీరి నోటి నుండి వెలువడిన అమృతమే ఈ శ్రీకృష్ణ భాగవతము.

మా దంపతుల పురాకృత పుణ్యఫలమే మాకు వీరి సేవ లభించడం తద్వారా శ్రీదత్త భగవానుని సేవ లభించడం జరిగింది. శ్రీదత్త భగవానుని సేవలో శ్రీదత్త వేదము, శ్రీదత్తగురు భగవద్గీత మొదలగు పవిత్ర గ్రంథములు భక్తావళికి అందించడం స్వామి అనుగ్రహమే.

గురుపూర్ణిమ 16-7-2000 తేదీన శ్రీ దత్తోపనిషత్తులు అందించాము. ఇప్పుడు ఈ పవిత్రగ్రంథం భక్తమహాశయులకు అందించి తరింతుము గాక-

ఈ పవిత్ర కార్యములో ప్రధానంగా మాకు తోడ్పడిన శ్రీ శిష్ట్లా భీమశంకరం దంపతులకు, శ్రీ దసిక శ్రీకృష్ణ సూర్యనారాయణమూర్తి దంపతులకు ఇతర భక్తకోటికి మా కృతజ్ఞతలు.

ఈ పవిత్రగ్రంథమును పఠించి తరించ వినతి.

ఇట్లు
శ్రీ దత్త భగవానుని సేవలో
**చిలుకూరు బాలకృష్ణమూర్తి**
**శ్రీమతి భవాని**

కృష్ణలంక, విజయవాడ
విక్రమనామ సం॥
శ్రావణ బహుళాష్టమి
శ్రీకృష్ణజయంతి, 23-8-2000

# భక్తమహాశయులకు

## విన్నపము

భక్తమహాశయులారా !

శ్రీదత్త భగవానుని కృపాకటాక్షంచేత, స్వామి ఆజ్ఞానుసారం శ్రీదత్త సేవలో తరించడం మా దంపతులకు శ్రీదత్త భగవానుడు అనుగ్రహించిన వరమే. సాక్షాత్తు శ్రీకృష్ణదత్త స్వరూపులైన మా గురుదేవులు శ్రీ జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి గారి పర్యవేక్షణలో శ్రీదత్తగ్రంధమాలలో ప్రధానంగా 1. శ్రీదత్తవేదము 2. శ్రీదత్త గురు భగవద్గీత 3. దత్తోపనిషత్తులు ఇంకా దత్తావతారులు శ్రీపాద వల్లభులు, శ్రీ నరసింహ సరస్వతి, శ్రీ మాణిక్య ప్రభువు, శ్రీ అక్కలకోట మహరాజ్, శ్రీషిరిడి సాయినాధుడు, శ్రీదత్త సాయినాధుడు మొదలగు పవిత్ర గ్రంధములను భక్తావళికి అందించి తరించితిమి.

ఇప్పుడు శ్రీ కృష్ణభాగవతము అందిస్తున్నాము. ఇంకా వెలువడ వలసిన పవిత్ర గ్రంధములున్నవి. కనుక భక్తమహాశయులు ఈ పవిత్ర కార్యంలో పాల్గొని వారికి తోచిన పుష్పమును గురుదక్షిణ విరాళముగా అందించవచ్చును.

ఇట్లు
శ్రీ దత్త భగవానుని సేవలో
**చిలుకూరు బాలకృష్ణమూర్తి**
**శ్రీమతి భవాని**

విక్రమనామ సం॥ శ్రావణ
బహుళాష్టమి
శ్రీకృష్ణజయంతి, 23-8-2000

# ఆవముఖమ్

శ్లో॥ బ్రహ్మో మేష్ట శివాననైస్త్రి జగతాం సృష్టిస్థితి ధ్వంసకృ
ద్దత్తో బ్రహ్మనఏక ఏవ నిగమేహేతుద్వయాన్నిశ్చితమ్
విశ్వోత్పత్తి భృతిక్షయాన్విహితవా న్యో విశ్వరూపః వరం
కృష్ణః పూర్ణతమావతార ఉదిత స్తత్కర్మ సన్దర్శయన్.

తా॥ బ్రహ్మ-విష్ణు-శివ ముఖములతో త్రిలోకములను, సృష్టించి పాలించి లయింపచేయువాడును, ఒకే ఒకడుగ శ్రీ దత్తుడే బ్రహ్మమని వేదములో చెప్పబడిన బ్రహ్మము యొక్క నిర్వచనములోని రెండు అంశములను పరిపూర్ణ సమన్వయమైనందున నిశ్చయించబడినది. "యతోవా..." "ఏకమేవ" అని రెండు లక్షణములు బ్రహ్మమునకు చెప్పబడినవి: అయితే యీ మూడు త్రిమూర్తుల ముఖములు విశ్వమును సృష్టించి, పాలించి, లయింపచేయుటయను మూడు పనులను ప్రత్యక్షముగా చూపించుటకై, శ్రీ దత్తుడు పూర్ణతమమైన శ్రీ కృష్ణావతారమునెత్తి, మధ్య మూడు ముఖములలో యోగిరాజు అను శ్రీ దత్తుని మూలరూపములో నిలచి, విశ్వమును సృష్టించి కొంతసేపు ధరించి చివరకు తనలో ఉపసంహరించుకొని యీ త్రిమూర్తులే ఆ మూడు పనులను చేయుచున్నారనియు; ఆ త్రిమూర్తులే తానొక్కడే యనియు నిరూపించినాడు.

శ్లో॥ దత్తావధూత స్సంవాదీ, యదోర్వంశేఽవ తీర్ణవాన్
పితృశాపాస్త రాజత్వం, దాతుం కృష్ణ ఇతిశ్రుతః.

తా॥ అవధూతయదు సంవాదానంతరము, శ్రీ దత్తాత్రేయ భగవానుడు ఆ అవధూత, తండ్రియగు యయాతి శాపము చేత అస్తమించిన రాజ్యాధికారమును మరల యదువంశమునకు ప్రసాదించుటకై కృష్ణుడను పేరుతో పిలువబడుచు, యదువంశమునందు అవతరించెను.

శ్లో॥ జారత్వ చోరత్వ గుణాది మాయా
సిద్ధిప్రకాశో ముహురాత్మ యోగాత్
గీతార్థ బోధా ద్గురు రాజ భావో
యోగీశ్వరోఽదృశ్యత విశ్వరూపే.

తా॥ శ్రీ దత్త భగవానుని లక్షణములన్నియును శ్రీ కృష్ణావతారమున స్పష్టముగ గోచరించినవి. శ్రీ దత్తుడు మద్యపాన - వేశ్యాలోలత్వము మొ॥ దుర్గుణమాయచే కప్పబడియుండును. శ్రీ కృష్ణుడును అట్లే దొంగతనము, వ్యభిచారము మొ॥ దుర్గుణమాయచే కప్పబడియుండును. (దీనివలన అజ్ఞానులు తనను చేరరు). ఆత్మయోగముచేత మాటి మాటికిని అష్టసిద్ధులు (మహిమలు) ఇద్దరిలోను వ్యక్తములగుట సమానమే.

శ్లో॥ చత్వారశ్శునకాః ఖరస్వరగళా జీవాః పదాలమ్బిన
స్సేవా పుణ్యఫలాత్కఠోర నిగమాస్తే స్వామినాహ్యుద్ధృతాః
ఆస్యేరన్ధ్ర చతుష్టయేన మురలీ రూపేణ చైకీకృతా
స్సన్నాదైర్మధురామృత స్రవరసై స్తత్సేవయా తత్ఫలమ్.

తా॥ నాలుగు కఠోర నిష్ఠాపర వేదములు, పరుషస్వర కంఠములు కలవియై జీవ భావంతో వేదపురుషులు స్వామి పాదముల వద్ద వ్రేలాడుచూ, సేవచేసిన పుణ్యఫలము వలన శ్రీ దత్తస్వామిచే పాదముల నుండి ఉద్ధరింపబడి ముఖ స్థానమున ఉంచబడినారు. మరియు నాల్గు వేదములు నాల్గు రంధ్రములతో గల మురళిగా ఐక్యము చెంది ఒకే వేదముగా మారినారు. వారి పరుష స్వరమైన కర్మ మార్గము, మధురామృత స్రవరసమయములగు మంచి నాదములతో భక్తిగా మారినది. ఆయన సేవకు అదీ ఫలితము.

శ్లో॥ కఠోర నిష్ఠా యజ్ఞాది - కర్మవేద శ్శ్వరూపవాన్
ఉద్ధృతో మధురాభక్తిః వేణుస్సంసూచితో యతః

తా॥ కఠోర నిష్ఠలతో కూడిన యజ్ఞాచరణమయమైన, శునక రూపముననున్న వేదము, ఉద్ధరింపబడి, మధురభక్తి రూపమైన వేణువుగా మారినదని దీనిచేత సూచింపబడినది.

శ్లో॥ త్రిమూర్త్యాత్మావతారోఽయం
నైకమూర్తేర్దశాఽఽకృతౌ
గణ్యతే కృష్ణరూపోఽయం
దత్తః పూర్ణతమాకృతిః.

తా॥ శ్రీకృష్ణుడు త్రిమూర్తుల అత్మయగు శ్రీ దత్తుని అవతారము. అందువలన, త్రిమూర్తులలో ఒక మూర్తియగు విష్ణువు యొక్క దశావతారములలో యీ కృష్ణావతారము చెప్పబడుటలేదు. ఇది త్రిమూర్త్యాత్మక మూల పరబ్రహ్మయగు శ్రీ దత్తుని పరిపూర్ణ తమావతారము. (పరిపూర్ణతమస్సాక్షాత్, శ్రీకృష్ణోనాన్య ఏవహి అని శాస్త్రోక్తి).

శ్లో॥ నవనీతప్రియః కృష్ణః, క్షీరం దత్తప్రియం తతః
నవనీతం పయోజాతం, కృష్ణోదత్తాత్సమాగతః

తా॥ వెన్న కృష్ణునకు ఇష్టమైనది. పాలు దత్తునకు ఇష్టమైనవి. పాలనుండి వెన్న సంభవించినట్లు దత్తుని నుండి శ్రీ కృష్ణుడు అవతరించినాడు. శ్రీ దత్త భగవానుడు సదా బ్రహ్మజ్ఞానమును బోధించుట చేత గురురాజుగా ఉన్నాడు. శ్రీకృష్ణుడును గీతాబోధ చేత గురురాజుగా వెలసినాడు. ఇంత ఏల? - శ్రీకృష్ణుని విశ్వరూపములో మధ్యస్థానమున బ్రహ్మ-విష్ణు-శివముఖములతో యోగీశ్వరుడగు శ్రీ దత్త భగవానుడే నిలచి దర్శనమిచ్చెను.

శ్లో॥ రాజేశ్వర సమార్థత్వా, ద్యోగిరాజోఽయ మీశ్వరః
సర్వదేవాస్యనేపథ్య - మధ్యే షష్ఠీహి కారణే.

తా॥ రాజ = ఈశ్వర శబ్దాలు పర్యాయ పదములు. యోగీశ్వరుడనగా యోగిరాజు అగు శ్రీ దత్తుడే. విశ్వరూపములో మధ్యలో త్రిముఖుడగు శ్రీ దత్తభగవానుడు నిలచియుండగా, అయనయొక్క సర్వవేషములగు సర్వదేవతల ముఖములును. ఇరుప్రక్కల ఉన్నవి. శ్రీకృష్ణుడు అర్జునునితో ''పశ్య! మే యోగమైశ్వరమ్'' అన్నాడు. అనగా

"నా యోగీశ్వర స్వరూపమును చూడుము" అని అర్థము. ఇచట "నా" అను షష్ఠీ విభక్తి, తన కృష్ణావతారమునకు మూలకారణమగు యోగిరాజు అగు దత్తుని చెప్పుచున్నది. "హేతౌషష్ఠీ" అని కదా!

శ్లో॥ త్రిముఖైర్బ్రహ్మ నిశ్చిత్య, ముఖకర్మణి సంశయమ్
ఛేత్తుం పురాణ సిద్ధంచ, విశ్వరూప ప్రదర్శనమ్.

తా॥ త్రిమూర్తుల మూడు ముఖములచేత తానే పరబ్రహ్మమని నిశ్చయించబడిన శ్రీ దత్త భగవానుడు కృష్ణావతారమున విశ్వరూప ప్రదర్శనమును చేయుటకు కారణమేమనగా – "అసలు ఆ త్రిమూర్తులు, సృష్టి, స్థితి, లయములు చేయుచున్నారని పురాణములలో చెప్పబడిననూ, దానికి ప్రత్యక్ష ప్రమాణమేమిటి? శ్రీ దత్తుడే త్రిమూర్త్యాత్మకుడగుటకు ప్రత్యక్ష ప్రమాణమగు ఆయన స్వరూపమున్నది గదా. అట్లే త్రిమూర్తుల అధికారములకు ప్రత్యక్షమేమిటి ? అను సంశయము రాగా, దానిని నివారించుటకై కృష్ణావతారమును ఎత్తినాడు.

శ్లో॥ "సాధర్మ దేవతా ధేను, రనుయాతా స్వరక్షణే
అధర్మవ్యాఘ్ర భీతేయం, శ్రీ దత్తం కృష్ణ రూపిణమ్.

తా॥ ధేను రూపంలో ఉన్న ఆ ధర్మదేవత, కృష్ణరూపమును ధరించిన శ్రీ దత్తుని అనుసరించి వెనుక నిలబడియున్నది. ఈ ధర్మదేవతా ధేనువు, అధర్మమను పులికి భయపడి, తన రక్షణ నిమిత్తము స్వామిని విడనాడకయున్నది.





**శ్రీ జన్నాభట్ల వీరభద్రయ్య - హనుమాయమ్మ గార్లు**


(శ్రీ జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి గారి తల్లిదండ్రులు)




**(రచనా సమయంలో)**

**ప్రొ॥ డా॥ జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి M.Sc., Ph.D.**

దత్త భక్తులు





**కీ॥శే॥ చిలుకూరు సూర్యనారాయణ, చెల్లమ్మ గార్లు**
(శ్రీ చిలుకూరు బాలకృష్ణమూర్తి గారి తల్లిదండ్రులు)



**శ్రీ చిలుకూరు బాలకృష్ణమూర్తి -శ్రీమతి భవాని**



శ్రీ కోనేరు సత్యనారాయణ - శ్రీమతి శివ కాంచనలత



శ్రీ కందర్ప సీతారామయ్య , శ్రీమతి పద్మారామ్



శ్రీ శిష్ట్లా భీమశంకరం, శ్రీమతి వసుమతి



శ్రీ దశిక శ్రీ కృష్ణ సూర్యనారాయణ మూర్తి
శ్రీమతి నాగలక్ష్మి

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ కృష్ణ భాగవతమ్

## ప్రథమ దళమ్

పిఞ్ఛావతంసః పురుషో௨వతీర్ణ స్స్వర్ణవర్ణామ్బర భాసమానః
కణ్ఠే చ దామ్నా తులసీదళానా మాలిఙ్గ్యమాముత్తరళీ కరోతి 1

నెమలిపింఛమునలంకారముగ కలవాడును, బంగారు పీతాంబరముతో ప్రకాశించువాడును, కంఠమున తులసీమాలతో నున్న నొకానొక పురుషుడు దిగివచ్చి నన్ను కౌగలించుకొని నాకు గగుర్పాటును కలుగజేయుచున్నాడు.

హేమ క్షౌమ ధరో గళేచ తులసీహారః కరే వేణునా
ముగ్ధాజ్ఞవనీత మార్దవ భరై రాముక్తముక్తా స్రజైః
ఆలిఙ్గన్న హమస్మిమాశుచ ఇతి ప్రేమాబ్ధి కల్లోలవ
త్కో௨యంశ్యామయువా ప్రతిక్షణమపి ప్రత్యక్ష మాభాషతే? 2

బంగారు పట్టుధోవతి ధరించి, కంఠమున తులసీమాలతో, చేతిలో వేణువుతో, ముత్యముల మాలలతో గూడిన వెన్న యొక్క మృదుత్వముతో నిండి ముగ్ధమైన అవయవములతో, నన్ను ప్రతిక్షణము కౌగలించుకొని ''నేనున్నాను బాధపడవద్దు'' అని చెప్పుచు ప్రేమ సముద్రము మహాతరంగమువలె వచ్చుచున్న యీ శ్యామయువకుడెవరు?

ఆగత్య పాదధ్వని కిఙ్కిణీషు ముక్తావళీ భూషణ ఘోషణాసు
మాంవాదయన్వేణు మివాన్యరూపం నిత్యం సమాలిఙ్గతి
కోనునీలః?

పాదముల గజ్జెలు మ్రోగుచుండ, ముత్యముల హారములు మెల్లగ ధ్వనించుచుండ, తన వేణువుయొక్క మరొక రూపమైన నన్ను వాయించుచు, నిత్యము నన్నొక నీల వర్ణముగల పురుషుడు కౌగలించుకొనుచున్నాడు. ఎవరతడు ?

క ఏషముక్తాధరహాస దీధితి ర్విరాజమానఃపురుషః పురో మమ
తమాలవృక్ష స్స్ఫుట పల్లవాన్తర ప్రకమ్పిచణ్డాంశు రివాపరస్థ్సితః?

పెదవుల మధ్య ప్రసరించు చిరునవ్వు కాంతులతో, చిగురు టాకుల మధ్య నుండి చలించుచున్న సూర్యకాంతులతో గూడిన, అపర తమాల వృక్షము వలె, నా ఎదురుగ ప్రకాశించుచున్నట్టి యీ పురుషుడెవ్వరు ?

పాణిపాదాక్షిభిస్తామ్రై ర్నీలఃకోఽ యం మహోదధౌ
జలజైర్జల నీలీనాం సఙ్ఘాత ఇవసఙ్గతః ? (5)

ఎఱ్ఱని-పాదములు, చేతులు, కన్నులతో సముద్రములోనొక నీల వర్ణము గల పురుషుడు, ఎఱ్ఱని పద్మములు అచటనచట నున్నట్టి నీలమైన ఒక నాచు దిబ్బవలె శయనించియున్నాడు ఎవరతడు ?

పిఞ్ఛేన నీలకణ్ఠస్య మకుటోపరిశోభినా
కణ్ఠే చ తులసీహారః కమనీయః క ఏష భోః ? (6)

కిరీటము కొనపై శోభించు నెమలి పింఛముతో, మెడలో తులసీ మాలతో, కమనీయుడైన ఇతడెవరు ? భిగ్గరగ నడుగుచున్నాను.

న చిన్తయామో విషయాననన్తా నాలోచనీయానపి వేదవాదాన్
ప్రతిక్షణం యన్నలినాయతాక్షం తమేకమేవ ప్రవిలోకయామః (7)

అపార వేదవాద శాస్త్రములెన్నియో ఆలోచించవలసియున్నది. కానీ, వాటిని మేము ఆలోచించగలుగుటలేదు. ఏలనన - ప్రతిక్షణము ఆ కమలములవంటి విశాలనేత్రములుగల వాని నొక్కనినే చూచుచున్నాము.

పీతామ్బరం కాఞ్చనతన్తు పశ్య పశ్చార్ధ భాగేన ఘనం వసానమ్
తమిద్ధ నీలోజ్జ్వల రత్నరాశిం సువర్ణపాత్రస్థమివోర్ధ్వ శేషమ్। (8)

బంగారు దారములుగల ఘనమైన పీతాంబరమును నడుమునుండి క్రిందిభాగము వరకు ధరించి - బంగారు పాత్రలో

ఉజ్జ్వలములైన ఇంద్రనీల రత్నములు రాశిగ పోసియుండ, ఆ పాత్ర పై భాగమున ఎత్తుగ కనిపించు ఆ నీలరత్నముల రాశివలెనున్న వానిని నీవును చూడుము !

కస్త్వంప్రభో! చఞ్చలపిఞ్ఛమౌళే! ముహుర్ముహు ర్మా ముపయాసి మన్దమ్
ప్రాణాన్కథంధారయతే జనోఽయం త్వన్నేత్ర ముగ్ధద్యుతి మాకలయ్య? (9)

చలించు పింఛమును తలపై గల ఓ ప్రభూ! నీవు ఎవరు? మాటిమాటికిని, మూర్ఖుడైన నా వద్దకు వచ్చుచున్నావు. నీ నేత్రములందలి ముగ్ధమైన కాంతిని చూచి, ఇక యీ జీవుడు ప్రాణములనెట్లు ధరించియుండ గలడు?

మయ్యాశ్లేషం ప్రపన్నే మధుమధు మురళీనాద మోదేన సాక్షా
ల్లీలాపిఞ్ఛావతంసం శిరసి చ దధతా స్వర్ణ వర్ణామ్బరేణ,
బ్రహ్మానన్దస్సమాధౌ గుణరహితరసో యో మయా ప్రాప్యతే ప్రా
క్సంప్రత్యాప్త స్స ఏవ హ్యణురపి న తతో భిద్యతే నత్యముక్తమ్ (10)

మధురమధుర వేణుగానమును చేయువాడును, పింఛమును లీలాలంకారముగ తలపై ధరించిన వాడును, బంగారు రంగు కల వస్త్రమును ధరించినవాడును, అగునతడు నన్ను సాక్షాత్తుగ కౌగిలింప, పూర్వము సమాధిలో ఏ నిర్గుణ బ్రహ్మానంద రసమునననుభవించి యుంటినో దానినే ఇప్పుడును పొందితిని. అణుమాత్ర భేదముకూడ లేదు. సత్యమును చెప్పుచున్నాను. (అవ్యక్త బ్రహ్మమే వ్యక్తమైనదని భావము).

కృష్ణ! గోవిన్ద! గోపాల! గోపీలోల! గురూత్తమ!
నారాయణ! నమమిత్వాం స్మరామిత్వా మహర్నిశమ్! (11)

కృష్ణా! గోవిందా! గోపాలా! గోపీలోలా! గురూత్తమా! నారాయణా! నిన్ను నమస్కరించి రాత్రింబగలు నిన్నే స్మరించుచున్నాను.

అధునా లోక వృత్తాన్తై, రలమస్మాను కుణ్ఠితైః
మధుసూదన పాదాబ్జ మధునా వయ మున్మదాః (12)

మాయందు ప్రవేశించుటకు వీలుగాని యీ లోక విషయము లింక చాలును. మధుసూదనుని పాదారవింద మధువును గ్రోలిన ఉన్మాదముతో నిపుడున్నాము.

నచిత్త భ్రమో నాపి తేజస్స్వరూపం న సాక్షాత్కృతిః కేవలా దూరతశ్చ
మయాలిఙ్గితో గాఢ మాలిఙ్గమానః, కిమన్య త్ప్రమాణం ప్రభోః
పిఞ్ఛ మౌళేః? (13)

చిత్తభ్రమముకాదు. ఒక తేజోరూపము కాదు. దూరమునుండి సాక్షాత్కారము కాదు. నన్ను గట్టిగ కౌగలించుకొనగ, నేనతనిని గట్టిగ కౌగలించుకొంటిని. నాప్రభువైన పింఛమౌళి విషయమున ఇంతకన్న వేరు ప్రమాణమేమి కావలయును ?

శ్లోకః కోఽపి మయా న హన్త! లిఖితోవ్యర్థాక్షరోఽప్యన్తరా
సాక్షాత్తామనుభూతి మత్రసమయే ఛన్దోగణాద్యశ్రమే
యూయం నిశ్చినుధ స్వయం సహృదయా శ్లోకై రమైర్మామకః
పిఞ్ఛాలఙ్కృత శేఖర స్సచమయా సాక్షాత్కృతో వా నవా. (14)

గణములను వ్యర్థపదముతో పూరించి ఛందస్సులనభ్యసించు చిన్ననాటి సమయమందును, సాక్షాత్తుగ ననుభూతి లేనిది ఏ శ్లోకమును వ్రాయలేదు. ఓ సహృదయులారా! ఈ శ్లోకములను చూచి పింఛాలంకార మౌళియైన నావాడు నాచే చూడబడెనో లేదో మీరే నిశ్చయింపుడు.

ఉత్పాద్యకావ్యైః కవితాశ్రియంతాం సాహిత్య సిన్ధోర్మధనేన పూర్వమ్
కృష్ణోద్ధృతాశ్శైలజడా శ్చిరాయ లక్ష్యామృతం భాగవతం భజామః

సాహిత్యసముద్రమును మథించి, కృష్ణునిచే పైకి ఎత్తబడిన మందర పర్వతమువలె జడులైన మేము, కవితాలక్ష్మిని, కావ్యములద్వారా, పుట్టించితిమి. ఇపుడు మా అసలు లక్ష్యమైన భాగవతామృతమును సేవించుచున్నాము.

కావ్యైః ప్రకృతి మారాధ్య పురుషం సంప్రతిస్తుమః
అనూహ్యబ్రహ్మభావస్తు కదాచిదపినోహ్యతే. (16)

కావ్యములను రచించి, ప్రకృతినారాధించి, ప్రస్తుతము, పురుషుని స్తుతించుచున్నాము. అనూహ్యమైన బ్రహ్మమును గురించి ఎప్పుడును ఊహించుటలేదు.

భో! భో! నిర్గుణనిష్క్రియాత్మరసికా వేదాన్త వృద్ధా విద
స్సాష్టాఙ్గ ప్రణతా గృహాణి భవతాం ద్రాక్పావయధ్వం యతః
సా నీలా యమునా చ తత్తటవనం నీలం చ బృన్దావనం
తస్మి న్నీలమణి ర్నిధి ర్మమ హరిః ప్రధ్వంసభావాయ వః! (17)

ఓ నిర్గుణ-నిష్క్రియ- ఆత్మరసికులారా! వేదాంత వృద్ధ పండితులారా! మీకు సాష్టాంగ నమస్కారము. మీ గృహములను త్వరగ పావనము చేయుడు. ఆ నీల యమునయు, దాని తటము పైనున్న బృందావనము, దానిలో నా పెన్నిధియగు నారాయణుడను నీలరత్నము, మీ దృష్టిలో అశాశ్వతములైనందున నశించుచున్నవి గదా !

మామా పున ర్గమయ నిర్గుణ సచ్చిదాత్మ
జ్ఞానాతపేన సలిలం ప్రియ కృష్ణరూపమ్
కృచ్ఛ్రేణ సాధిత మిదం కిల భక్తి శీతై
ర్వాతై ర్ఘనీకృతహిమస్ఫటికం దయార్ద్రమ్. (18)

నిర్గుణమని చెప్పబడు (నిజముగ నిర్గుణము కాదు -సగుణము) సచ్చిదాత్మ జ్ఞానమను ఎండచేత, కష్టపడి భక్తి శీతవాయువులుచేత ఘనీభవింప చేసిన దయార్ద్రమైన ప్రియమైన కృష్ణ రూపమను మంచు స్ఫటికమును, మరల ఆ ఆత్మయను నీటిగ మార్చ వలదు. మార్చవలదు.

స్ఫురత్ప్రవాళాధర వేణునాదా న్మయూర పిఞ్ఛంమకుటే దధానాత్
కృష్ణావతారా దపరం సఖే। కిం విలోకనీయం చ విచిన్త నీయమ్?

మెరయు పెదవులను చిగురుటాకులతో వేణునాదమును చేయుచున్నవాడును, మయూర పింఛమును కిరీటమున ధరించిన వాడుననగు, కృష్ణావతారము కన్న చూడవలసినది చింతించవలసిన దియును ఏమున్నది ? మిత్రమా! చెప్పుము.

తపస్వినా మప్యనురక్తమన్తః కల్లోయన్తం మురలీకలైః కః
తమాకలయ్యా కలనీయమేకం పశ్యే త్పరం మన్దమహాశయోऽపి ?

తాపసులగు గోపికల యొక్క చిత్తములనుగూడ, మురళీ కలములతో, అనురాగకల్లోలితములను చేయుచున్నవానిని, చూడవలసినట్టి ఒకే ఒకనిని, చూచిన తరువాత, ఎంత మూర్ఖమహాశయుడైనను, మరియొక దానినెవడు చూచును ?

అభిన్న రాగాన్యపి వేణుగానై ర్భిన్నాని బృన్దావనవల్లవీభిః
మహాంసి హంసైః పరమైర్విముక్తై ర్నీలాని నీలాని విలోకితాని. (21)

బృందావనములో వేణుగానములచేతను, గోపికలచేతను, భిన్నములయ్యును భిన్నముకాని రాగ (పాట యొక్కరాగము/.ప్రేమ) ములు కల నీలనీల కాంతులును ముక్తులైన పరమహంసలును చూచిరి. (రాగము వేణుగాన భిన్నము - గోపికల చేత అభిన్నము).

వన్దనం వాసుదేవాయ రమమా ణాయ రాధయా
బృన్దావన మరన్దానాం మరన్దాయ మహాత్మనే (22)

బృందావనములోని పూలమకరందములకే మకరందమైన, రాధా రమణుడగు వాసుదేవ మహాత్మునకు వందనము.

శ్యామబాల। కథయామ్యపిత్వా స్త్వచ్ఛమత్కృతిషు కేవల మేకామ్
గోపికాసువిదధాసి చ మోహం పాణ్డవే హరసి తం చ విముక్త్యై

ఓ శ్యామబాల! నీ చమత్కారములలో నొక్కటియైనను నాకు చెప్ప తరమా ? ఒకే మోక్షము కొరకు గోపికలకు మోహమును మార్గముగ చేసి, అదే మోహమును ఆ మోక్షము కొరకే, అర్జునునకు వలదని నిరూపించితివి।

స వామదేవో నను వాసుదేవ స్స వాసుదేవో నను వామదేవః
స కామహన్తా స చ రాసకేలి స్సఏవ ధర్మ స్తదతిక్రమశ్చ. (24)

ఆ శివుడే ఈ కృష్ణుడు. ఈ కృష్ణుడే ఆ శివుడు. మన్మథుని దహించినదియు - రాసక్రీడను చేసినదియును, ధర్మస్వరూపమును - ధర్మమునతిక్రమించినదియును ఒకే వ్యక్తి.

విరాగిణ స్తవస్సన్తి శివలిఙ్గాభిషేచకాః
గోపీ చూచుకలోలస్య ప్రసాదాయ కిమద్భుతమ్? (25)

విరాగులై, శివలింగమునకు అభిషేకమును చేయుచు, గోపీస్తన చూచుకలోలుని అనుగ్రహమునాకాంక్షించుటలో నద్భుతమేమున్నది? (విరాగిణః - ప్రథమాబహువచనమైన విరాగులు, విశేషరాగముకల అను అర్థముతో। షష్ఠి ఏకవచనము కృష్ణశబ్దము యొక్క విశేషణము.)

వ్యభిచారి చ శీలేన వేదేభ్య స్తపసోఽపి చ
తమఃప్రకాశయో రైక్యం తత్త్వం చిత్ర ముపాస్మహే. (26)

శీలముచేత వ్యభిచరించినదియును, వేదములకును తపస్సుకును వ్యభిచరించు నదియునగు (వ్యభిచారము - అనైకాంతికము =నియమ రహితము) తమస్సు - ప్రకాశములయొక్క చిత్రమైన (అనూహ్యమైన) కలయిక నుపాసించుచున్నాము.

నియమధర్మతపోఽధ్వరదానతో నకలితం కలితామసహారిణమ్
కిమపికర్తు మకర్తు మథాన్యథా సముదితం ముదితం భజ వల్లవమ్.

నియమములు, ధర్మములు, తపస్సు, యజ్ఞములు, దానములు చేత చూడబడనివాడును కలియొక్క తామసమును

హరించువాడును, ఏది ఏమైనను చేయగలిగి, చేయకుండ నుండగలిగి, మరొకవిధముగా చేయగలిగిన తన శక్తిని చూపించుటకు పుట్టిన సంతుష్టుడైన గోపాలుని. భజింపుము.

ఆలోకయామహే దృష్ట్వా యం సంసారః పలాయతే
కాలం కాల జరాసన్ధ - రణభూమి పలాయనమ్. (28)

ఎవరిని చూచి సంసారమే పరుగెత్తి పోవునో, అతడే కాలమయ్యును, కాలయవన - జరాసంధుల రణమునుండి పరుగెత్తి పోవుట చూచుచున్నాము.

సచిరాదవలోక చాతకానాం శ్లవనశ్రాన్తిమతాం మమోత్సవాయ
భవపల్వల నిర్విలోకనానాం ప్రతిపన్నః కమనీయ కృష్ణమేఘః (29)

సంసారమను బురదగుంట వైపునకు చూడక ఎగిరి ఎగిరి అలసిపోయినట్టి నాచూపులను చాతకములకు పండుగ చేయుచు, ఆ కృష్ణ మేఘము గోచరించినది.



శ్రీ కృష్ణపరబ్రహ్మణే నమః

# శ్రీ కృష్ణ భాగవతమ్

## ద్వితీయ దళమ్

గోపీ పీన పయోధరాంశుకమపాకర్ష న్మహామోహితం
మోహచ్ఛేదకరం ప్రబోధవచనైః పార్థస్య తత్త్వాన్వితైః
కృష్ణం సర్వత తమోஉపహారి జగతాం లీలాచమత్కారకం
జ్యోతిః కిఞ్చిదహర్నిశం మనసి నః క్రీడాపరం వర్తతే. (1)

మహామోహముతో గోపికల పయ్యెదను లాగియుండియును, వేదాంతప్రబోధవచనముల చేత అర్జునుని మహామోహమును ఛేదించునదియు, స్వయముగ నల్లనిదయ్యును అన్ని తమస్సులను లోకములందు పోగొట్టుచున్నదియు, లీలా చమత్కారములను చేసి క్రీడించునొకానొక జ్యోతి మా మనమున మెదలుచున్నది.

"బధ్వా త్వాం హన్మి శీలచ్యుత! నను కిమియం వృత్తిరార్యస్య లోకే
భక్తివ్యాజేన గోప్యా కితవ! రతిపరః కింత్వ మచ్ఛన్నదేవః ?"
ఆక్షిప్తంరుక్మిణైవంగుణయవనికయాஉஉచ్ఛాదితం ప్రాప్తుమాప్తైః
ర్బ్రహ్మజ్ఞైః ఖేలనస్థం శిశుభిరకలితం వస్తు నః పాతుకిఞ్చిత్. (2)

"ఓ శీలరహితుడా! నిన్ను బంధించి చంపెదను. ఇది లోకమున పెద్ద మనుషులు చేయు పనియేనా? భక్తియని మోసము చేసి గోపికతో రమించిన తుంటరీ! నీవు నిజమైన దేవుడవా?" ఈ విధముగ రుక్మిచేత నాక్షేపించబడినదియు, త్రిగుణములను ముసుగుచేత కప్పబడినదియును, తనను పొందవలయునని వచ్చిన బ్రహ్మర్షులతో నాడుకొనుచున్నదియును, శిశువులకు కనబడనదియునగు నొకానొక వస్తువు మమ్ములను రక్షించు గాక.

''జారస్త్వం బాల్యచోర స్త్వమితి జనపుర స్సాత్వతీసూను నోక్తః
''పూజ్యస్త్వం బ్రహ్మశుద్ధం త్వ'' మితి ముని గణైరేవ జేగీయ మానః
కర్ణాభ్యా మేక వారం ద్వయమపి రదన జ్యోత్స్నయాఽలఙ్కృతోష్ఠ
శ్శృణ్వ న్యజ్ఞోచ్చపీఠస్థితి రవతు స వఃకోఽపి కామావతారః (3)

''నీవు జారుడవు, బాల్యమునుండి చోరుడవు, అని శిశుపాలుని చేత సభలో చెప్పబడుచు ''పూజ్యుడవు నీవు శుద్ధ బ్రహ్మము'' అని ముని గణములచేత కీర్తింపబడుచు, రెండు చెవులతో నిందాస్తుతులనొకేసారి వినుచు, పలువరుస వెన్నెలచేత నలంకరింపవడిన పెదవులతో, యజ్ఞమునందు ఉన్నత పీఠముపైనున్న ఒకానొక మన్మథుని అవతారము మిమ్ములను రక్షించుగాక.

ఆస్తామస్య దశావతార వలయో దిక్చక్రకల్పో మన
స్తస్మిన్నేవ నివిష్ట మూర్ధ్వగగనే నారాయణః కేశవః
శ్రీనాథో మధుసూదనో మురరిపు శ్చక్రీతి యో గీయతే
విష్ణోర్నామభి రేక ఏవ పురుషః పూర్ణ శ్శరచ్చన్ద్రమాః (4)

పది దిక్కులవలె, నారాయణుని దశావతారములుండుగాక. అన్ని దిక్కులలో ఊర్ధ్వమైన దిక్కువలెనున్న యీ కృష్ణావతారము పై మా మనస్సు లగ్నమైనది. ఏలనన, నారాయణ-కేశవ-శ్రీనాథ-మధుసూదన - మురరిపు - చక్రి మొ॥ విష్ణు నామములతో పూర్ణశర చ్చంద్రునివలె పిలువబడుచున్న ఒకే ఒక అవతారము కృష్ణుడు గదా.

లుబ్ధాగ్రేసర సార్వభౌమ! కిమిదం లాజా న్ద్విజా న్నిర్ధనా
న్మిత్రా దాహరసే దదాసిన పున ర్నిష్కంచ లక్ష్మీపతే!
హా స్వామిన్! కియతీ దయా తవ న చేత్సారుక్మిణీ న్యగ్రహీ
ల్లక్ష్మీ రేవ కుచేల మాశ్రయతి కో జానాతి తత్త్వం తవ? (5)

లోభిగుణములు కలవారిలో సార్వభౌమా! ఏమిటీపని? బ్రాహ్మణుడు, నిర్ధనుడు, మిత్రుడునగు కుచేలునుండి అటుకులను కాజేయుచున్నావు. లక్ష్మీపతీ! అతడికి ఒక్క రూకనైననీయలేదు గదా.

అయ్యో! స్వామీ ! నీ దయ ఎంతయని చెప్పగలను! ఆ రుక్మిణీయే ఆపకుండినచో లక్ష్మీదేవియే కుచేలునాశ్రయించవలసియున్నది. (మూడవ పిడికిలి అటుకులు తినుట రుక్మిణి ఆపకపోయినచో లక్ష్మీదేవియే కుచేలుని చేరి యుండెడిది) నీ తత్త్వమునెవడు తెలియగలడు ?

స్థగితం కమలద్వన్ద్వం మన్యే తే నయనద్వయమ్
యమునామ్భో దయాశైత్యా త్త్వంహిమస్ఫటికీకృతమ్. (6)

నీ రెండు కన్నులును ఇరుక్కొని పోయి నిలచిన రెండు పద్మములని తలచెదను. ఏలనన నీవు, కరుణయను శీతలత్వము చేత మంచుగడ్డగా మారిన యమునా జలము. (ఆ గడ్డలో స్తంభించిపోయిన రెండు కమలములే కృష్ణుని కన్నులు).

రవిరుచిరహిమామ్భో దన్త దీధిత్యుపేతం
కిసలయ మధరం తే మన్దహాసేన మోహాత్
కలయతి దశనాగ్రైః పీడితోష్ఠ స్రవాస్రై
ర్విరచితనవలాక్షాకౌతుకా రాధికాఽపి. (7)

సూర్యకిరణములచే మెరయు బిందువులతో గూడిన చిగురుటాకు వలె, మందహాస దంతకాంతులతో కూడిన నీ పెదవిని, మోహముచే, తనపంటికొనలచే కొరకబడిన పెదవియందు స్రవించుచున్న రక్తముతో క్రొత్తగనలంకరించిన లాక్షారసము యొక్క అలంకారముతో, రాధిక చూచుచున్నది.

సాయన్తనే ధేను నివర్తనాయ ప్రయుజ్యమానం పురుషోత్తమేన
బృన్దావనే స్పన్దిని మన్ద మన్దం శృణోమి సంప్రత్యపి వేణు గానమ్

సాయంకాలమున, ఆవులను మళ్ళించుటకై, బృందావనము గూడ స్పందించగ, పురుషోత్తమునిచే చేయబడిన మందమంద వేణు గానమును ఇప్పటికి వినుచున్నాను.

న తార్కికై స్తత్త్వమిదం ప్రపన్నం, యేషాం మతే నో గగనారవిన్దమ్
నీలామ్బువాహే నలినద్వయేఽపి, సన్దృశ్యమానే కరుణామరన్దే

తార్కికులీ తత్త్వమునర్థము చేసుకొనలేరు. ఏలనన, వారి మతమున గగనారవిందము లేదు. కానీ కృష్ణుడను నీలగగనమునందు కరుణామకరందము గల కన్నులను కమలములు ఒకటి కాదు - రెండు చక్కగ కనిపించుచున్నవి.

దిక్పాలానాం మకుట ఘటితం స్వర్ణసమ్పత్తి రూపం
వామాసూతే హృదయ నిలయా యస్య దృష్ట్యా హిరణ్యమ్
సోఽయం వన్యాం విహరతి గవాం పాలకో గోమయాఙ్కః
కౌపీనాఙ్గో గతదినకృతాహార కాసారపాయీ। (10)

ఎవని యొక్క ప్రియురాలు అయిన లక్ష్మీదేవి తన ఎడమకంటి చూపు మాత్రము చేతనే, దిక్పాలుర కిరీటములలోనున్న స్వర్ణసంపద రూపమైన హిరణ్యమును ప్రసాదించగలదో, ఆ కృష్ణుడు ఆవులను తోలుకొననుచూ ఆవు పేడ మరకలతో, గోచీ గుడ్డతో, చద్ది అన్నము తినుచు, చెరువులలో నీరములను త్రాగుచు వనములందు తిరుగుచున్నాడు।

యత్పదాఞ్చలకృతే స్థితా శ్చిరం, దగ్ధమన్మథశరా స్తపస్వినః
దహ్యమానవపుషా మనోభువా రాధికా చరణయోఃపతత్యయమ్।

ఎవని పాదముల యొక్క కొసను చేరుటకు, మన్మథ శరములను దహించిన తాపసులగు మహర్షులు వేచియున్నారో, అతడు మన్మధుని తాపముచే కాలుచున్న శరీరముతో రాధికయొక్క చరణములపై బడుచున్నాడు।

తల్పశేషఫణిన స్సహస్రశ శ్శ్వాసవాయువిషసఙ్గ నీలిమ
అన్యథాస్ఫటిక నిర్మలం మహ శ్శుద్ధ సత్త్వ మవలోకయామహే (12)

తాను పడుకొన్న శేషతల్పము యొక్క సహస్రఫణముల శ్వాస వాయువుల విషసంగముచేత నీలమైనది కానీ, స్వయముగ స్ఫటిక నిర్మలమైన శుద్ధ సత్త్వ గుణమైన విష్ణు తేజస్సును చూచుచున్నాము.

వామే రశ్మిచయం నిధాయ చ కరే ప్రత్యుత్థిత స్స్యన్దనే
సాక్షా ద్వీర రసావతార కలయా సంయోజయ న్నాననే
దధ్మౌదక్షిణ హస్త సమ్భృత మసౌ శఙ్ఖంస నారాయణో
మానభ్రూణకులక్షయాన్తిమశమః కౌరవ్యవర్గస్త్రియామ్ (13)

ఎడమచేతితో పగ్గములను పట్టుకొని, రథమునందు లేచి నిలబడి, సాక్షాత్తు వీర రసావతారము యొక్క కళతో కనిపించుచు, కౌరవుల పక్షమువారి అంతఃపుర కాంతల యొక్క మానమాత్ర గర్భములు కూడ నశించు వరకు శాంతి నొందని నారాయణుడు కుడి చేతిలో శంఖమును తీసుకొని, ముఖమునందుంచి, మహానాదము చేసెను.

నివేశ్య వక్త్రే నవనీతపిణ్డం
యో వల్లవీనాం హృదయం జహార
సోఽయం హరత్యేవ హరిః కురూణాం
ధైర్యం ముఖోదఞ్చిత పాఞ్చజన్యః (14)

ముఖమునందు తెల్లని వెన్నముద్దనుంచుకొని ఎవడు గోపికల హృదయమును హరించెనో, (అతడే) ఆ హరియే ముఖమునందు తెల్లని పాంచజన్యమునుంచుకొని కౌరవుల ధైర్యమును హరించుచున్నాడు.

బృన్దావనా ద్గారుడరత్నకోశా
ద్గోపాఙ్గనా విద్రుమహార మధ్యాత్
స రాధికామౌక్తిక మిశ్ర నీలం
చేత శ్చిరం చోరయతి ప్రభుం మే (15)

ఆకుపచ్చని గారుడరత్నముల కోశమువంటి బృందావనములో, గోపికలను పగడముల హారము మధ్యభాగమునుండి, రాధయను ముత్యముతో గూడిన నా ప్రభువను ఇంద్రనీలమణిని నా మనస్సు చిరకాలము దొంగిలించుచున్నది.

అరుణాధరయో ర్వేణుం తరుణం కరుణార్ణవమ్
యాచే చరణదాస్యాయ మరణాయాథునాఽథవా (16)

అరుణములైన పెదవుల మధ్య వేణువుగలవాడును, తారుణ్యము గలవాడును, కరుణా సముద్రుడునగు శ్రీ కృష్ణుని పాదదాస్యమునకై యాచించుచున్నాను. అది చిక్కకపోయినచో నిప్పుడే మరణమును యాచించుచున్నాను.

యువతిం ప్రతి కామీవ కాలో వేగేన ధావతి
కృష్ణమేఘపదం గమ్య మస్మాకం గగనాయతే (17)

కాలము, యువతివెంట పడ్డ కామకునివలె, వేగముగ పరుగెత్తుచున్నది. కానీ, మాకు ఆ కృష్ణమేఘ పదము గమ్యము. అది చేరుటకు గగనమగుచున్నది. (మేఘము గగనమునందుండును కాన మేఘపదము గగనమే).

ఆదిశేషవలయాఙ్గశాయినం
శఙ్ఖచక్రమురలీకరం భజే
పిఞ్ఛకోటిమకుటం మహార్ణవా
దుత్థితం కమపి లోక నాయకమ్. (18)

ఆదిశేషుని వలయశరీరము యొక్క శయ్యపై పడుకున్నవాడును, శంఖచక్రములను వేణువును చేతులయందు కలవాడును, కిరీటము యొక్క కొనపై నెమలి పింఛము కలవాడు, మహాసముద్రము నుండి లేచినట్టి, ఒకానొక లోక నాయకుని సేవించుచున్నాను.

కమలం కమలేన సీయతే
కమలం య చ్చరణం కరేణ తే
వదనం రదనద్యుతి ర్ప్రభౌ
కమలాయాః కమలాసనస్య చ (19)

పాదకమలము, పాణికమలముతో, ముఖ కమలము వద్దకు తీసుకొని పోవుచున్నట్టి నిన్ను చూచి కమలయు (లక్ష్మి), కమలాసనుడును (బ్రహ్మ) తమ దంతకాంతులను ప్రకాశింపజేసిరి. (నవ్విరి).

కదా పీతవాసో వసానా శ్శరీరే
వయం వాసుదేవాయ సంన్యస్తవన్తః
హరే! రాధికాలోల! గోపాలకేతి
స్మరన్తో నటామః కరే కాంస్యతాలాః ? (20)

ఎప్పుడు మేము పీతాంబరములను ధరించి, ఆ వాసుదేవుని కొరకు సంన్యసించి హరీ! రాధికాలోలా! గోపాలకా! అని స్మరించుచు చేతిలోని తాళములను వాయించుచు నృత్యమును చేయుదుమో గదా!

వేణువాదన మధుస్వనాన్వితః
కిఙ్కిణీచరణ నర్తన క్రమః
వల్లవీ హృదయ వల్లవ ప్రదః
కోఽపి గోపకితవస్య జృమ్భతే (21)

మధురమైన వేణునాదముతో గూడినదియును, గోపికల హృదయములను చిగురింపచేయునదియును, ఒకానొక గోపధూర్తుని, కాలిగజ్జెల ధ్వనితో గూడిన నృత్యము విజృంభించుచున్నది.

పాతు తస్య కిమిహేతి గోపికా-
బృంహణాయ సహసా కుచగ్రహే
కేలికన్దుకయుగం మమ చ్యుతం
దీయతాం తదితి దత్త ముత్తరమ్ (22)

హఠాత్తుగ గోపిక యొక్క పాలిండ్లు పట్టుకొనగా ''ఏమిటీ పని?'' అని ఆ గోపిక గద్దించి అడుగ, ''నా ఆట బంతులు రెండును పోయినవి. అవియే ఇవి. ఇమ్ము'' అని కృష్ణుడిచ్చిన సమాధానము మనలను రక్షించుగాక.

మహనీయ మహంమన్యే మహో నీలం మహాత్మనః
అశ్రాన్త తాడనాజ్జాతం గోపీనీలోత్పలేక్షణైః (23)

మహాత్ముడైన కృష్ణుని మహనీయమైన తేజస్సు నీలమగుటకు కారణము బహుశః గోపికల చూపులను నీలోత్పలములచేత సంతతము కొట్టబడుటయే అని తలచుచున్నాను.

అధర మధుర మన్దస్మేర మాణిక్యముక్తా-
వ్యతికర రుచి సన్ధ్యాసూర్య ధౌతాంశుశోభమ్
కరుణరస కణార్ద్రీ పీత పశ్చార్ధవాసః -
కనకశిఖర మేఘం కఞ్చిదావాహయామి (24)

సంధ్యాసూర్యులవలె, మాణిక్యముక్తాఫలములవలె, మధుర మందహాసముతో గూడిన ఎఱ్ఱని పెదవి యొక్క కాంతితో శోభించుచున్న వాడును, నడుము క్రింద బంగారు పీతాంబరము ధరించిన, బంగారు శిఖరము (మేరు) పైనున్న ఒకానొక (సంధ్యాసూర్యునితో గూడిన) మేఘమును, కరుణకణరసము కొరకు ఆవహించుచున్నాను.

కార్యకారణ సమ్బన్ధా దూరం తిష్ఠన్తు తార్కికాః
నవనీత దధిక్షీరం భుక్త్వాఽపి భ్రమరద్యుతేః (25)

కారణ గుణములు కార్యమునందుండునను తార్కికులు యీ కృష్ణునకు దూరముగ నుండుడు. తెల్లని వెన్న, పెరుగు, పాలు, భుజించి నల్లని తుమ్మెద వలెనున్న కృష్ణుడు కార్యకారణభావమునకు అందడు.

స్వేదస్ఫురత్తిలక సఙ్కుల కున్తలాన్తం
పారిప్లవ శ్రవణకుణ్డల మౌళి బర్హమ్
వేణుస్వనాను పదనర్తిత కిఙ్కిణీకం
గోపం భజే కమపి రాసరసైకలోలమ్ (26)

చెమటచే మెరయుచు, అలకల చివరలతో కూడిన తిలకము గల వాడును, చలించుచున్న శ్రవణకుండలములును, తలపై పింఛమును గల వాడును, వేణునాదమునకు తగినట్లు నర్తనము చేయు కాలిగజ్జెలు గలవాడును, రాసక్రీడారసలోలుడగు ఒకానొక గోపాలుని సేవించుచున్నాను.

రత్నప్రభా మేఖలయేన్ద్రచాపం<br>
ముక్తావలీ హారతటిల్లతాఙ్గమ్<br>
పశ్యామి ముక్త శ్రమవారి బిన్దుం<br>
క్రీడావరం శ్రావణ కృష్ణమేఘమ్. (27)

రత్నప్రభలతో గూడిన మొలనూలు అను ఇంద్రధనస్సు గలవాడును, ముత్యముల హారములను విద్యుత్తులతో గూడిన శరీరము గల వాడును, స్వేద జలబిందువులను రాల్చుచున్న క్రీడించు శ్రావణమాస కృష్ణమేఘమును చూచుచున్నాను.

గగనవత్సకలాన్తర సంస్థితం<br>
జలధి వత్కరుణారస పూరితమ్<br>
ఉభయనీలమహః కిరణాకరం<br>
భజ నిశాచర కాలఫణామణిమ్

గగనము వలె సర్వము యొక్క అంతరమునందు అధిష్ఠానముగ నున్న వాడును, సముద్రమువలె కరుణారసముచేత నిండినవాడును, గగన-సముద్ర నీలవర్ణము యొక్క తేజఃకిరణములకు స్థానమైన వాడును, రాక్షసులకు (కాలమైన) కాలసర్పము యొక్క పడగయందున్న నీల మణియునగు వానిని సేవింపుము.

ఆలోలావయవై స్తరన్త ముదకక్రీడాపరం ప్రస్ఫుర<br>
న్ముక్తా భూషణ పాణిపాదముపరి ప్రేక్షాజనః కాతరః<br>
కాళిన్ద్యా మవలోలఫేనకణికామాలాం సపద్మాఙ్మితాం<br>
మత్వా కామపి వీచికాం కిల శిశుం కృష్ణం నిమగ్నాశయః (29)

కదలుచున్న అవయవములతో యమునానదిలో కృష్ణుడీదుచుండగ, ఆ అవయవములు యమునా నది తరంగములవలెను, ముత్యముల హారములు నురుగు చారలవలెను, కాలు చేతులు పద్మములవలెను కనిపించగ, కృష్ణుని కూడ ఒక తరంగమని భావించి, తటముపైనున్న ప్రేక్షక జనులు కృష్ణుడు మునిగిపోయెనని భయపడుచున్నారు.

యద్బీజాక్షర కోణయన్త్ర శతక ధ్యానస్థిరై స్తాపసై
స్సర్గస్య ప్రభవ స్థితి ప్రళయకృ జ్జ్యోతిః పరం మృగ్యతే
కృష్ణాకారధరం తదేవ యమునా కూలేషు బీజస్రజాం
గణ్డే యాదవ యోషితాం మకరికాపత్రక్రియానిష్ఠితమ్ (30)

బీజాక్షరములను కోణములందుగల శతయంత్రముల ధ్యానస్థిరులగు తాపసులచేత, సృష్టి స్థితి ప్రళయకారణమగు ఏ జ్యోతి వెతుకబడుచున్నదో, అదే కృష్ణాకారమును ధరించి యమునా తీరములందు, పూసలపేర్లు గల గోపికల చెక్కిళ్ళపై మకరికా పత్రములను రచించుటయందు లగ్నమైయున్నది.

ఆలమ్బ్య చరణం తస్య ప్లుష్టో బ్రహ్మాస్త్ర తేజసా
యేన పల్లవిత స్సుప్తః పాణ్డువంశాఙ్కురః క్షణాత్ (31)

ఆ కృష్ణుని చరణము స్పర్శచేత, పాండువంశాంకురము, క్షణకాలమున, బ్రహ్మాస్త్ర తేజస్సు చేత మాడిపోయినదియైనను, తిరిగి చిగురుటాకులను తొడిగినది. (పరీక్షిత్తు (శిశువు) పాదస్పర్శచేత జీవించుట).

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ కృష్ణ భాగవతమ్

## తృతీయ దశమ్

గఙ్గామ్బునః పాపహరస్య హేతు
స్సంసార వార్ధే స్తరణైక సేతుః
అన్విష్యతే గోపభవాభినేతుః
తస్యైవ పాదః పురుషోత్తమస్య (1)

పాపమును హరించు గంగాజలమునకు పుట్టుక కారణమును, సంసారసాగరమును తరించుటకు ఒకే ఒక వంతెనయునగు, గోపాలుని జన్మయును వేషముననున్న ఆ పురుషోత్తముని పాదమే అన్వేషించబడుచున్నది.

భీతి ర్నామచ కీదృశీత్యవిదితః పార్థో భయోత్కమ్పితో
యస్యాలోక్య హి విశ్వరూప మరుణక్రోధజ్వాల ద్దీధితి
భామాయా స్సకిలైవ గోత్రకలుషే కిఞ్చిత్సమావిష్కృతా
భ్రూభఙ్గాదధరోష్ఠ కమ్పనకులా ద్దామోదరో వేపతే! (2)

భయమన్ననేమో ఎరుగని అర్జునుడు గూడ ఎవని ఎర్రని కోప జ్వాలల తేజస్సులతో గూడిన విశ్వరూపమును జూచి భయముతో కంపించెనో, ఆ కృష్ణుడే, పేరుమార్చి చెప్పిన దోషమువలన సత్యభామ కొంచెము ప్రకటించిన కనుబొమలముడిని, పెదవుల కంపమును చూచి, కంపించుచున్నాడు !

ఏకాఙ్ఘ్రి సంస్థిత శరీరభరై స్తపోభి
ర్యం ప్రాప్నువన్తి న యుగై రపి యోగివర్యాః
జానుద్వయేనస పురోగమనః పతిష్ణు
ర్బాలాయతే భువన నాటక సూత్రధారః! (3)

ఒక కాలిపై నిలబడి శరీరభరమును మోయునట్టి తపస్సులను చేయుచుండియు యోగి వర్యులు, యుగములు దాటినను, ఎవరిని చేరలేకున్నారో, అతడు, మోకాళ్ళపై ముందుకు జరుగుచు, కదులుచు భువన నాటక సూత్రధారియైన కృష్ణుడు, బాలునివలె నటించుచున్నాడు!

దణ్డాగ్రభిన్న పిఠరీపయసా చ తృప్తో
గచ్ఛన్నహి వ్రజవధూనిగృహీత చోరః
ఆలిఙ్గ్య తా మధర చుమ్బన మోహితాయాం
క్షీరాజ్యదత్తకలుషా దుభయార్థ సిద్ధః ! (4)

కర్రకొనతో పాలపిడతకు చిల్లిపెట్టి పాలుత్రాగి బయటకు పోవు చోర కృష్ణుడు, గొల్లభామచేత పట్టుబడి, ఆమెను కౌగలించి పెదవిపై ముద్దుపెట్టి పాలగుర్తును ఆమె మూతిపై వేసి, ఆమె మొహమాటముతో మైమరిచియుండ తప్పించుక పోవుటయే గాక, దొంగతనము కూడ ఆమెపై మోపి రెండు పనులను సాధించెను.

కేచి న్మహాశేష శయస్య భక్తా
స్సక్తాః పరే చన్ద్ర కలావతంసే
యం ప్రాప్య శమ్భావపి పార్థ పుష్పం
చక్రీ శివ శ్చేతసి న స్స ఏవ. (5)

కొందరు శేషశాయి యగు విష్ణుని భక్తులు, మరికొందరు చంద్రకళాధరుడగు శివుని భక్తులు. మా మనస్సులో ఏ విష్ణువునకర్పించిన పుష్పములు శివునియందు కూడ కనిపించునో అట్టి విష్ణు-శివ స్వరూపుడగు కృష్ణుడే వున్నాడు.(అర్జునుడు కృష్ణునికి అర్పించిన పుష్పములను కైలాసమున శివునిపై చూచెను).

సత్యం మనో ! వద సమస్త దిగన్తరాళ-
బభ్రమ్యమాణ ! హృదయే నిహితః కరోఽయమ్
పిఞ్ఛావతంస మురళీకర వారిజాక్షా
దన్య త్కిమస్తి ననుసున్దర శబ్దగమ్యమ్ ? (6)

ఓ మనమా ! సమస్త దిక్కుల మధ్య దేశమున భ్రమించు మన్నావు గదా! హృదయము పై చేయి పెట్టుకొనుచున్నాను. నిజమును చెప్పుము. నెమలీ పింఛమును ధరించి, వేణువును చేతిలో బట్టుకొనిన, కమలలోచనుడగు కృష్ణుని కన్న వేరొక వస్తువు సుందర శబ్దమునకు అర్థమైనది ఉన్నదా?

కర్ణాన్తాయత మీనరూప కమలచ్ఛాయాక్షి లీలావలీ
యాం యా మావలతే విలాస కలనా కృష్ణస్య బృన్దావనే
సా సా మోహదృశా వివర్తితతను స్తత్రైవ యత్రస్థితా
సంరక్తావయవా పపాత హరిణీ బద్ధేవ విద్ధేషుణా. (7)

కర్ణాంత పర్యంతము విశాలమైన మీనముల వంటి రూపము కలిగి, కమలముల కాంతితో కూడిన నేత్రముల లీలలతో గూడిన కృష్ణుని విలాస దృష్టి బృందావనమందు ఏయే గోపికపై బడెనో, ఆయా గోపిక, అచ్చట నిలబడినది నిలబడినట్లే రక్తాంగములతో (ప్రేమ / నెత్తురు=రక్త) మోహ దృష్టులతో (మోహ=అనురాగ విశేషము / మూర్ఛ) కట్టివేయబడి బాణముతో కొట్టబడిన లేడివలె కింద పడెను.

సంవృత్యశక్య విపులచ్ఛదపల్లవాభ్యా
మీషత్కషాయ హృదయఙ్గమ సున్దరాభ్యామ్
కృష్ణస్య ముగ్ధకమలోపమలోచనాభ్యాం
కా న స్ఖలేదపి తపశ్చరమాః పుమాంసః ? (8)

కనురెప్పలను పల్లవములను, మూయుటకు వీలు గానివి, కొంచెము ఎరుపురంగు కలిగి హృదయమును కలచివేయు, సుందరము లును, ముగ్ధ కమలముల వంటి కృష్ణనేత్రముల చేత ఏ స్త్రీ చలించదు? తాపసులైన పురుషులే చలించిరి !

రూపం కృష్ణస్యరమ్యేషు తత్రాపి నయనద్వయమ్
ఇతి పాణ్డవదూతేஉస్మి న్నల్లాపోஉపి కురుస్త్రియామ్. (9)

"అందమైన వాటిలో కృష్ణుడే ఎక్కువ అందము. అందులోను కృష్ణుని నేత్రములింకను అందము" - ఈ విధముగ కౌరవ రాయబారమునకు పోయినపుడు శత్రువులైన కౌరవుల స్త్రీలు పలికిరి!

ఉద్ధృత్య గోవర్ధన మాశు నీలం
నఖాఞ్చలేనైవ కనిష్ఠికాయాః
స నీలభాల స్స్ఫుటితోర్ధ్వ కోణా
న్నిర్యత్కరచ్ఛాయ ఇవేన్ద్ర నీలః (10)

నీలమైన గోవర్ధన పర్వతమును చిటికెన వ్రేలు గోటి కొనతో నెత్తిన నీలబాలుడు, ఒక కోణము పగులగ దానినుండి కిరణపుంజము పైకి లేచి విస్తారమైన కాంతిని వహించిన ఇంద్రనీలరత్నము వలె నుండెను.

భూమేర్వృన్తావలమ్బం విగళితయమునా కేశపాశోత్పలం వా ?
కాళిన్దీ గన్తు కామా పితృగృహగగనం లఙ్ఘనోద్యత్పదా వా ?
పాదేనైకేన గోవర్ధన ఇహ తపసా పక్షకామస్స్థితో వే
త్యాఖ్యానం ఖేచరాణాం వ్రజ శిశు విధృతే పర్వతే శ్రూయతేస్మ

గోపాలుడు పర్వతమునెత్తి యుండగ "భూమియొక్క కేశపాశమైన యమునానది యొక్క బంధమునుండి జారి వృంతముపై నిలచిన నీలోత్పలమా ? తన పుట్టిల్లు అగు సూర్యుని మండలమునకు పోవనెంచి ఎగురుటకు పాదాగ్రములపై నిలబడిన యమునా నదియా? మరల తన రెక్కలను కోరుచు, ఒంటి పాదములపై నిలచి తపము చేయుచున్న గోవర్ధన పర్వతమా ? "అని పలువిధముల ఖేచరుల వ్యాఖ్యానములు వినబడెను.

అమృతోదయకార్యాన్తే ధరావర్ష జలార్ణవాత్
విష్ణునా ప్రాప్తరూపేణ ప్రోత్క్షిప్త ఇవ మన్దరః (12)

అమృతోత్పాదన కార్యానంతరము, భూమిపైన కురిసిన వర్షజల సముద్రము నుండి కూర్మము తన విష్ణురూపమును తాల్చి మందర పర్వతము నెత్తినట్లుండెను.

మోహేన మాత్సర్యధియా రుషాఽహం
కామేన లోభేన మదేన బద్ధః
తథాఽపి మయ్యేవ దయావతస్తే
కింకారణం కృష్ణ! వద ప్రభో! మే (13)

నేను మోహ,మాత్సర్య, క్రోధ, కామ, లోభ, మదములచే బంధింపబడియున్నాను. అయినప్పటికిని, నాయందే దయ చూపుటలో కారణమేమి? ఓ కృష్ణ ప్రభూ! చెప్పుము.

మధురాధిపవేణునిస్వనై
ర్మధురైః పల్లవితాఽధరామృతైః
అవృతేః పరశబ్దగర్దభ -
క్షతిభీతా మమ కర్ణ వల్లరీ. (14)

మధురానగరాధిపతియైన కృష్ణుని మధురమైన అధరామృతములతో తియ్యనైన వేణుగానముల చేత పల్లవించిన నా శ్రవణలత, కంచె లేనందున, ఇతర శబ్దములను గార్దభములు కొరుకు భయమును కలిగి యున్నది.

మృత్యోః కదా భవతి వా జరసి స్మృతి ర్మే
కచ్చి ద్భవే దితి న వేద్మి తతోఽధునైవ
నారాయణాయ నలినీదళలోచనాయ
నారఙ్గవర్ణవసనాయ నమశ్శతాని (15)

మృత్యువు ఎప్పుడు వచ్చునో, వార్ధకమున స్మృతి శక్తియుండునో లేదో తెలియదు. కాన, ఇప్పుడే నళినీదళ నేత్రుడును, నారంగవర్ణ వస్త్రమును ధరించిన నారాయణునకు నమస్కార శతములు.

అయుం కథం ను స్ఫురదిన్ద్ర నీలతః
ప్రవాళముక్తాఫలకాన్తిమిశ్రమః ?
ఇతి క్షణం వ్యాకులితా ముహూర్వయం
మధుస్మితేఽస్మి న్మధు సూదనే స్థితే (16)

"ప్రకాశించుచున్న ఇంద్రనీల రత్నమునుండి, ఎర్రని పగడముతో కూడిన ముత్యముల కాంతి వచ్చుచున్నది, ఇది ఎట్లు ? అని మేము, మధురమైన పెదవులతో మందహాసమును చేయుచు, మధుసూదనుడు మాముందు నిలచునప్పుడు ఒక్క క్షణము, పై ప్రశ్నతో వ్యాకుల పడుచుందుము.

సంసార ఏవ హి వినశ్యతి తస్య సాక్షా
త్కారేణ కోఽపి న కథం మమ పాపలేశః ?
పాపేన పుణ్యమపి చాస్తమితం సమం మే
ధ్వస్తా దివా హి తమసా సహ చన్ద్రికా చ. (17)

ఆ కృష్ణ సాక్షాత్కారముచేత సంసారమే నశించును. ఇక, నాయొక్క పాపలేశమేల నశించదు? పాపముతోబాటు నా పుణ్య మంతయును నశించినది. పగలు రాగానే, రాత్రితోబాటు వెన్నెలయు నశించును గదా.

హే కృష్ణ! వృష్ణికులసాగర పూర్ణ చన్ద్ర !
హే గోప! పాపకుల పర్వతవజ్రపాత !
హే నాథ! సాధుపరి రక్షణ బద్ధ దీక్ష !
త్రాణాయ కిఞ్చి దవధారయ మే దయాళో ! (18)

ఓ కృష్ణా ! యాదవ వంశ సముద్రమునకు పూర్ణ చంద్రుడా! ఓ గోపాలా ! పాపకుల పర్వతములకు వజ్రపాతమా ! ఓ నాథా ! సాధువులను రక్షించుటకు దీక్షను వహించినవాడా ! ఓ దయాళూ ! నన్ను రక్షించుటకు కొంత ఆలోచించుము.

వల్లవ్యాః కుసుమాయుధోదయమనః కల్లోలితాయాః క్షణం
కిఞ్చిత్కుఞ్చితవామలోచన కృతం సఙ్కేత మాలమ్బసే
నిర్ధూతస్మరనిర్వికారతపసాం స్పృష్ట్వాది బద్ధాయ చ
భ్రూమధ్య స్థిర వీక్షణాయ యతినాం దత్తం త్వయా నోత్తరమ్?

మన్మథుని యొక్క ఆవిర్భావము చేత మనస్సు కల్లోలిత మగుచుండ, కొంచెము కుంచించిన ఎడమకన్ను గీటుచే చేయబడిన గోపికా సంకేతమును, క్షణకాలముననే గ్రహించి అనుసరించుచున్నావు. జగత్సృష్టి కాలమునుండి, మన్మథుని ఎగురగొట్టి నిర్వికార తపస్సులను చేయుయతుల భ్రూమధ్యమునందు స్థిరముగ బంధించిన దృష్టికి నీవింతవరకును సమాధానమునొసగలేదు.

కాలకర్మశబరద్వయాశనే
షడ్గుణగ్రథితజాల పాతితమ్
మామిహద్విజసుతప్రద। ద్విజం
పాహికృష్ణ! భవబీజ కర్షితమ్. (20)

కాలము, కర్మము అను కిరాతుల భోజనము కొరకు, షడ్గుణములతో చేసిన వలలోనికి లాగబడిన ద్విజాడైన (విప్రుడు, పక్షి), సంసారబీజాకర్షితుడైన, నన్ను; ఓ ద్విజసుతప్రదా। కృష్ణా। రక్షింపుము.

నీలానాం మహసాం రాశిః కోఽపి గోపీ మనోహరః
విలాసానాం సమాహార స్సర్వదాఽస్మత్పురస్సరః (21)

గోపికల మనస్సులను హరించినదియు, విలాసముల సమాహారమును, అగు నీలకాంతుల యొక్క ఒకానొకరాశి, మాముందు, సర్వదా నడుచుచుండును.

రుద్ర శ్శూలం వినాఽపి ప్రళయముఖశిఖావిశ్వరూపేణ సాక్షా
త్త్రాతః కామస్య వామా హృదయవిదళనే పుష్పచాపంవినాఽపి
కర్ణాశ్వత్థామ శత్రు ద్వయకలహకృతౌ త్రాత త్రాత స్సురర్షేః
పాణౌ వీణాం వినాఽపి వ్యవహృతి సమయే కోన కో నాయమాత్తే?

త్రిశూలము లేక పోయినను, ప్రళయముఖ జ్వాలలతో గూడిన విశ్వరూపముతో సాక్షాత్తుగ రుద్రుడును, పుష్పధనస్సు లేకపోయినను స్త్రీల హృదయమును ఛేదించుటయందు సాక్షాత్తుగ మన్మథుని

అబ్బయును, కర్ణ-అశ్వత్థామల మధ్య కలహమును పెట్టుటలో చేతిలో వీణ లేకపోయినను సాక్షాత్తుగ, నారదుని తాతయును, ఆయా వ్యవహార సమయము వచ్చినపుడు ఎవరెవరు కాడు ?

కమలలోచన! కిఞ్చిదవేక్ష్యతా
మయమపి ప్రణయీ తవ తత్త్వతః
వృజినకృష్ణకలశ్చ విశేషతో
భవ సవర్ణధియాఽ- వ్యభిమానవాన్. (23)

ఓ కమలలోచనా ! కొంచెము ఇటు చూడుము. వీడును యథార్థముగ నిన్ను ప్రేమించువాడు. పాపమను నల్లరంగు కూడ విశేషముగ నున్నది. కాన, సవర్ణాభిమానముతోనైనను (సవర్ణ= ఒకేరంగు) నాయందు అభిమానమును చూపుము.

బర్హంకమలనేత్రస్య గమనోత్కమ్పికస్యచిత్
మనో హరతి మే నిత్యం బద్ధం మకుట కోటిషు. (24)

ఒకానొక కమలలోచనుని యొక్క కిరీటము యొక్క కొనల పైనున్నట్టిదియు, గమనముచేత కంపించుచున్న నెమలి పింఛము నిత్యము నామనస్సును హరించుచున్నది.

పతివ్రతానా మపి వల్లవీనాం
శయ్యాగతానాం వ్యభిచారహేతుః
మోహావహస్యాపి మహామునీనాం
తస్యైవ వేణుధ్వని రేణు రేకః (25)

శయ్యలయందు భర్తలతోనున్న పతివ్రతలగు గోపికలైన మహామునులకును నియమమునుండి తప్పించి మోహమును కల్పించుటకు కృష్ణుని యొక్క వేణుధ్వని రేణువు ఒకటి చాలును.

ఝుల ఝ్ఝుల ఝ్ఝులఝులరవకిఙ్కిణికాభిః కోఽయం గోపశిశుః ?
ఏకపదాక్రాన్తభువీవ స ననమగ్రపదద్వయ విస్ఖలనః (26)

ఝులఝుల రవములను చేయు కాలిగజ్జెలతో అడుగులు వేయుటలో తొట్రుపాటుబడుచున్న యీ గోప శిశువు, ఏకపాదముతో భూమినాక్రమించగ, రెండవపాదమునకు చోటులేక కింద పడుచున్నట్లు నడుచుచున్నాడు. ఎవరు ? (వామనావతారమున ఒక పాదముతో భూమి నాక్రమించిన కథ ఇచట సూచింపబడుచున్నది.)

దినాన్తే గోధూళి స్తిమిత చలముక్తాఫల సర
స్సమావృత్త శ్శైలా త్పథి ఘటవతీ ర్గోపయువతీః
సహాసం వామాక్షి స్ఫురణకితవవ్యాఞ్చ్యవచనై
ర్వివృత్తాఙ్గీస్తన్వ న్విలసతి స గోపాల రసికః (27)

సాయంకాలమున, ఆవుల గిట్టల ధూళిచే మందగించిన కాంతి గల ముత్యముల హారములుగల కృష్ణుడు కొండనుండి ఆవులను తొలగించుకొని వచ్చుచు, దారిలో మంచినీటి కుండలను మోయుచు వచ్చుచున్న గోప యువతులను, నవ్వుచు, ఎడమకన్ను గీటుచు, చిలిపి కూతలచే వారిని మెలికలు (సిగ్గుతో) తిరుగునట్లు చేయుచున్న గోపాల రసికుడు ప్రకాశించుచున్నాడు.

విహాయార్థం ధర్మార్జితమపి సతీర్ధర్మ విధినా
గృహీతా వర్తన్తే తపసి యతయో బద్ధమనసః
పరద్రవ్య క్షీరాపహరణ చణోయాదవ సుహృ
ద్వధూశీల క్రీడే వికసతి రహస్యం కిమిహ వః ? (28)

ధర్మార్జితమైన ధనమును, ధర్మ విధిప్రకారముగ కళత్రములను స్వీకరించియు, ఎవరి కొరకు యతులు రెండిటిని వదలి తపస్సులు చేయుచున్నారో అతడు పరద్రవ్యమైన క్షీరమునపహరించుటయందు నేర్పరియను, గోప మిత్రుల వధువుల శీలముతో నాడుకొనువాడునగు కృష్ణుడు. ఇచట రహస్యము మీకేమైన గోచరించుచున్నదా ?

సృష్టిభావ పరమాత్మ భావయో
శ్శర్వరీ దివసయో రివాన్వయమ్
ఇద్ధ నీలమణి దీపముజ్జ్వలం
కాన్తిమన్త మవలోకయామహే (29)

సృష్టి భావము - పరమాత్మ భావము అను రెండు రాత్రింబగలు వలె విరుద్ధ భావముల కలయికయు, కాంతితో గూడిన ఉజ్జ్వల ఇంద్రనీల మణిదీపమును చూచుచున్నాము. (ఇంద్రనీల నైల్యము = కాంతియొక్క ప్రకాశము రెండున్నవి)

గోపాలకాయ గరుడోపరి గోచరాయ
కర్ణాన్త నేత్రకమలద్యుతి కోమలాయ
పాపక్షయాయ భవపాశవిపాట నాయ
ప్రేమార్ణవాయ నతయః పురుషోత్తమాయ. (30)

గరుడునిపైన కనిపించు గోపాలుడును, కర్ణాంతపర్యంతము లగు నేత్రకమలముల కాంతితో కోమలుడును, పాపమును పోగొట్టు వాడును, సంసార పాశమును త్రుంచువాడును, ప్రేమ సముద్రమును అగు పురుషోత్తమునకు నమస్కారములు.

నారాయణాయ యమునారాసకేళి రసపారాయణాయ, కరుణా ధారాధరాయ హృదయారాధితాయ నవచోరాయితాయ మనసామ్ హీరావళీ కనక హారార్చి తావయవ నీరాజితాయ విబుధైః కీరాయితాయ మమ తేరాధికా హృదయ కారాగృహాయ నతయః

యమునానది రాసకేళి రసమునందులోలుడును, కరుణా మేఘమును, హృదయమందునారాధితుడును, మనసు దొంగిలించు కొత్త దొంగయును, వజ్ర సువర్ణ హారములతో గూడిన అవయవములకు విబుధులచేనీయబడిన నీరాజనము కలవాడును, రాధాహృదయ పంజర కారాగృహవున చిలుకయైనవాడునగు నారాయణునకు నమస్కారములు.

ఉత్క్షిప్త దక్షిణకరోద్ధృత తోదనాదిం
వామేన రశ్మినిచయం వినియమ్య లోలమ్
భీష్మాభితామ్రనయనార్ద్ర పదమ్బుజాక్షం
తంపార్థ సారథి మహం ప్రణమామి నిత్యమ్ (32)

ఎత్తబడిన కుడిచేతిలో ధరించిన చెర్నకోలతో, ఎడమ చేతితో చలించు పగ్గములను పట్టుకొని, కమలాక్షుడను పేరును సార్థకము చేయుచు భీష్మునియందు ఎర్రని పద్మములవంటి కన్నులతోనున్న పార్థ సారధిని నిత్యము నేను నమస్కరించుచున్నాను.

ఆశాదీపః కశ్చిదస్మాభిరూర్ధ్వం
సంసారోగ్రక్షామ తప్తైశ్చిరాయ
తేజోరాశి స్తోయదానాం నవానా
మానన్దాయ ప్రేక్ష్యతే కృష్ణకృష్ణః (33)

సంసారోగ్రక్షామము యొక్క తాపము చేత బాధపడుచున్న మాచేత, ఆకాశమున ఒకానొక ఆశాదీపము, నవమేఘముల కాంతిరాశి, కృష్ణకృష్ణ వర్ణముగ గలిగినది. ఆనందము కొరకు చూడబడుచున్నది.

వ్యలోకి మృద్భక్షణ శఙ్కయా శిశో
ర్యశోదయా వ్యాత్త ముఖే సముద్గతః
అజీర్ణ చౌర్యార్థ ఇవాస్యకుక్షితః
ఖగోళ రాశి ర్నవనీత సఞ్చయః. (34)

మట్టితినెనన్న శంకతో యశోద కృష్ణుని నోరుచూపమనగ, తెరచిన కృష్ణముఖమునందు తెల్లని ఖగోళరాశి పొట్టలోనుండి వచ్చిన జీర్ణము కాని దొంగసొమ్ము అగు వెన్నముద్దల వలె కనిపించెను.

వీరాయ కంసాది నిశాచరాణాం
మారాయ రాధాఽఽది మనస్వినీనామ్
పారాయ సంసార మహామ్బురాశే
శ్చోరాయ జారాయ తవ శ్చరామి. (35)

కంసుడు మొ॥ రాక్షసులకు వీరుడును, రాధ మొ॥ మానవతులకు మారుడును, సంసారమహాసముద్రమునకు పారమునున అగు జారుడును, చోరుడగు వాని కొరకు తపస్సును చేయుచున్నాను.

ప్రభాతే పాటులఃకిఞ్చి ద్వల్లవీకుచకుఙ్కుమైః
తమాల వల్లవః కోఽయం శేతే బృన్దావనే చ్యుతః ? (36)

గోపికల కుచ కుంకుమల చేత కొంచెము పాటల వర్ణము కలిగి, ప్రభాతమున బృందావనమునందు చ్యుత తమాల పల్లవములవలె పడుకొని యున్న ఇతడెవరు? (గోపికలు వెడలిపోయినను నిద్రపోవు చున్నాడని, రాలినట్టి అను అర్థములు చ్యుత శబ్దమునకున్నవి.)

అయంను మురలీనాదో నాథస్య మురవిద్విషః
గోపగోపీగవామఙ్గ మావర్తయతి నర్తితమ్. (37)

మురారియగు నాథుని మురలీనాదమన్న ఇదియా ? గోపాలురు, గోపికలు, గోవులు నర్తించుచు మెలికలు తిరుగుచున్నారు!



శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ కృష్ణ భాగవతమ్

## చతుర్థ దశకమ్

జృమ్భతాం హృదయ జృమ్భతాం రసో
జృమ్భతా మనిశ మర్ణవోర్మిభిః
జారచోర చరితాఙ్క చన్ద్రమా
స్సర్వసద్గుణ కల స్స దృశ్యతే. (1)

ఓ హృదయ సముద్రమా ! పొంగు తరంగములతో నెల్లప్పుడును నీయొక్క రసము విజృంభించుగాక, విజృంభించుగాక, విజృంభించుగాక. సర్వసద్గుణకలా పూర్ణుడైన వాడును, జారచోర చరితములను మచ్చలను గలవాడునగు పూర్ణ చంద్రుడు (కృష్ణుడు) కనిపించుచున్నాడు గదా.

పానస్రవత్క్షీరఝురాశ్శరీరే
బాలస్య విష్ణోశ్చరణ ప్రయాణాః
మన్దాకినీ జన్మ పదోన్ముఖాః కిం
కాదమ్బినీ నిర్గమ హంసమాలాః ? (2)

బాల విష్ణువు యొక్క నీల శరీరమున కారుచు, త్రాగుచున్నప్పుడు జారుచున్న పాలధారలు, గంగ పుట్టిన చోటు అగు కృష్ణపాదముల వైపునకు పోవుచు, నీలాకాశమున, గంగాజన్మస్థలమైన హిమాలయము వైపునకు పోవుచున్న హంసమాలల వలె ఉన్నవి కదా !

నక్షత్ర జాలా గగన స్థలీవ
ఫేనప్రతానా యమునా నదీవ
విభాతి ముక్తాభరణా తనుస్తే
దీపావళీ రఞ్జిత శర్వరీవ. (3)

నక్షత్ర సమూహములతో గూడిన నీలాకాశమువలెను, నురగు సమూహములతో గూడిన యమునానది వలెను, దీపావళులతో గూడిన రాత్రి వలెను, ముత్యముల హారములతో గూడిన నీ నీల శరీరము భాసించుచున్నది.

నీలనీలమహసాం మహోదయః
కోఽపి కోఽపి కమనీయ విభ్రమః
వేణునాదమధురో విలక్షణో
మన్మన స్తరళయత్యహో! ఘనః (4)

నీలనీల కాంతుల సముహము యొక్క గొప్ప ప్రదర్శనము, అనిర్వాచ్య కమనీయ విభ్రమము కలిగినదియును, వేణునాదమధుర విలక్షణమునగు ఒకానొక మేఘము నామనమును చలింపచేయుచున్నది. (మేఘము కర్కశ ధ్వని కలిగి యుండును కానీ ఇది మధుర వేణు నాదమును కలిగియుండుటచేత విలక్షణమని భావము.)

కాలాలకాలజ్కృత ముగ్ధమాస్యం
తవోజ్జ్వల ద్దీధితి మన్దహాసమ్
నీలోత్పలం సభ్రమరం హిమాంశు
స్ఫురత్తుషారామ్బు కణంస్మరామి. (5)

నల్లని ముంగురులతో అలంకరింపబడి, ఉజ్జ్వలమైన కాంతితో గూడిన చిరునవ్వు కలిగినదియును అగు నీ ముఖము, తుమ్మెదలతో గూడి, చంద్రకిరణములచే మెరయు మంచు నీటి బిందువులు గల నీలోత్పలమువలె ఉండునని స్మరించుచున్నాను.

''నానాధామహృతం వయః పిబసి కిం క్షీరార్ణవం కుక్షిగం
కృచ్ఛ్రేణాపి బిభర్షి బాల! ఫలితం కింకర్మ తావత్తవ?''
''నూనం ప్రాగయమర్ణవో హిపయసాం స్యాన్మాం మహాం స్తర్క్యతా
మిత్యుక్తి ర్వ్రజవృద్ధ కృష్ణచలితా సావోధియ శ్ఛేదయేత్. (6)

'' ఓ బాలుడా ! అందరి ఇండ్లలో పాలను దొంగిలించి తాగుచున్నావు. ఈ పొట్టలో ఒక పాలసముద్రమునే ఎంతో కష్టపడి మోయుచున్నావు. నీకేమి కర్మఫలమిది ?'' అని ఒక గోప వృద్ధుడు ప్రశ్నించగ, కృష్ణుడు '' ఈ పాలసముద్రము నన్ను వెనుక మోసియుండవలెను కావుననే కర్మఫలానుసారముగ దానినిపుడు మోయుచున్నాను'' అని చెప్పిన సమాధానము మీ బుద్ధులను ప్రేరేపించుగాక.

తదపత్యం యశోదాయా గోపీ పత్యన్తరం మమ
అగత్యన్తర దీనస్య సాఙ్గత్యం కి ముపేక్షతే ? (7)

యశోద యొక్క అపత్యము, గోపికలకు పత్యంతరమునగు కృష్ణుడు, వేరు గతిలేని దీనుడగు నాయొక్క సాంగత్యమును ఉపేక్షించునా?

యః పూతనాస్తన ఘటాద్విష మాచ కర్ష
తజ్జీవితం తదను మౌక్తిక సూత్రమధ్యః
హాలాహలం తదమృతం చ పయస్సముద్రా
దావృత్త శేషశిఖరీవ స వోజయాయ. (8)

పూతన యొక్క స్తన ఘటమునుండి, ముత్యముల హారమును మొల నూలుగ గల కృష్ణుడు, ముందు విషమును, తరువాత జీవితమును లాగివేయుట, తెల్లని శేషుడు మొల నూలుగ గల మేరు పర్వతము పాల సముద్రము నుండి ముందు హాలాహలమును, తరువాత అమృతమును తీసినట్లు తీసెను. అట్టి కృష్ణుడు మీకు విజయము నొసగు గాక !

గోధూళిస్తిమితా వలోక యమునా తీరాధ్వనాఽఽవర్తినీః
కక్ష్యావర్తిత వారిపూరిత ఘటై ర్గోపాల కన్యా స్స్పృశన్
వక్షోజేషు కథం ఘటత్రయభరః ఖేదాయ నాయం మయా
సాహాయ్యం తదితి బ్రువన్ స్మితముఖీ ధూతో హరిః పాతు వః. (9)

అవుల గిట్టల ధూళిచే సరిగా కనపడని సాయంకాలపు మసక చీకటిలో యమునా తీరమునుండి నీటి కడవలను చంకలలో పెట్టుకొని

వచ్చుచున్న గోపకన్యలను వక్షోజములందు స్పృశించుచు "అయ్యో పాపము! మూడు కడవల నొకసారి మోయుచున్నారే! సాయము చేతును" అనుచున్న కృష్ణుని చిరునవ్వుల ముఖములతో విదలించుచున్న గోప కన్యల చేత నెట్టబడుచున్న కృష్ణుడు మిమ్ములను రక్షించుగాక !

హమ్! కాలయవనం కర్ష న్నీలం ధావతి కిం ను తత్ ?
తేజో, భ్రమర సన్దోహం వాయుధూత మివోత్పలమ్. (10)

నిశ్శబ్దము ! కాలయవనుని ఆకర్షించుచు, నీలమైన తేజస్సు ఒకటి, నల్ల తుమ్మెదల గుంపును ఆకర్షించుచు, గాలిచే నెగురుచు పోవుచున్న నీలోత్పముల వలె, పరుగెత్తుచున్నది. ఏమిటి అది ?

హే రామ ! సూర్యకుల ! శార్ఙధనుర్ధర ! త్వం
యోగీన్ద్ర చిత్త కమలోదయ ! దుర్నిరీక్ష్యః
నిత్యంతు కృష్ణ! శశివంశజ ! చక్రపాణే
గోపీ విలోక కుముద ప్రముదావలోక్యః. (11)

ఓ రామ ! సూర్య వంశమువాడా ! శార్ఙమనుధనస్సును పట్టిన వాడా! నీవు యోగీంద్రుల చిత్త కమలములను వికసింపచేయుదువు. నీవు చూచుటకు వీలుకాని వాడవు. కృష్ణా ! చంద్రవంశము వాడా ! చక్రపాణీ! గోపికల చూపులను కలువలకు సంతోషమును కలిగించువాడా ! నీవు నిత్యము చూచుటకు వీలున్నవాడవు.

మయి తే కమలాపతే ! క్షణం
కమలాక్షి ద్విగుణీకృత శ్రియః
అవలోక పరమ్పరాకులా
దవలోకోఽపి స కోఽపి పాత్యతామ్. (12)

రెండు కమలముల వంటి నేత్రములందు రెట్టింపుగానున్న లక్ష్మి (శోభ) కళకలవాడా ! కమలా పతీ ! నీ చూపుల పరంపర నుండి ఏదో ఒక చూపును ఒక్క క్షణ కాలము నాయందు ప్రసరింపజేయుము.

కుతోమామ పహాయత్వం గతోఽసి మధుసూదన।
ఏతేషు దివసేష్వస్మి ఖలో భూయా నులూఖలః. (13)

ఓ మధుసూదనా ! నన్ను వదలి ఏల యిన్ని రోజులు పోయి వుంటివి. నేను నిన్ను కట్టివేసిన రోలువలె చాల చెడ్డవాడను సుమా !

వరతత్త్వామృతాసార - వర్షిణీమతిహర్షిణీమ్
వేణుగోపాల కృష్ణాఖ్య - మూర్తి మార్తిహరాం స్తుమః. (14)

పరతత్త్వామృతమను మహావర్షమును వర్షించునదియు, అతి హర్షముతో గూడినదియును, ఆర్తిని హరించునదియునగు వేణుగోపాల కృష్ణ మూర్తిని స్తోత్రము చేయుచున్నాము.

అలఙ్కృతా వధూర్యద్రహే వైదర్భీ యేన సైవ మే
కవితా తం హరత్వద్య కర్మణో నియమోహ్యాయమ్. (15)

అలంకరింపబడిన (అలంకారములగు ఉపమ మొ॥ వాటితో గూడిన) వైదర్భియైన రుక్మిణి (వైదర్భరీతి) ఎవని చేత పూర్వము దొంగిలింపబడెనో, ఆ అలంకృత - వైదర్భరీతియగు నా కవిత, అతడిని దొంగిలించు గాక. కర్మనియమము ప్రకారము ఇది సరియే గదా.

గోపాల! తారయసి కిం భవ వారి రాశిం
మధ్యే ఖలం దృఢనిబద్ధములూఖలం మామ్
ఉన్మాద ఏష సహజః కిల యాదవానాం
నిమ్బప్రమాణ ఇతి లోకవచోఽత్ర సత్యమ్. (16)

ఓ గోపాలా ! నడుముకు రోలు గట్టుకొన్న ఖలుడైన నన్నును, సంసార సముద్రమును దాటింతువా ! గొల్లవారికి వేపకాయంత వెర్రి సహజముగనున్నదన్న లోకోక్తి నీయందు సత్యమే అగుచున్నది.

విలమ్బోఽద్య కుతఃకృష్ణ! వినాఽఽహ్వానం ప్రపద్యసే
సహస్ర వల్లవీ బాహు - బన్ధనేషు క్వ వా హృతః ? (17)

కృష్ణా ! ఏల యీరోజు ఇంత ఆలస్యము చేయుచున్నావు. ప్రతిరోజు పిలువకయే వచ్చెడి వాడవు గదా. వేయి గోపికలలో ఏ గోపిక బాహుబంధములో చిక్కియున్నావో గదా.

క్వ శజ్ఞ చక్రధ్వజ లాఞ్ఛనం తే
పాదారవిన్దం పురుషోత్తమస్య ?
క్వ పాణి రస్మాక మభాగ్య రేఖ
స్సంవాహనాశా కమలాస్మితాయ. (18)

శంఖచక్రముల గుర్తులతో గూడిన పురుషోత్తముని పాదపద్మ మెచ్చట ? దురదృష్ట రేఖలు గల మా హస్తమెచ్చట ! ఆ పాదారవిందమును పిసికి సేవించు మా ఆశ, లక్ష్మీదేవి యొక్క మందహాసమునకు కారణము.

అశాశ్వతం జీవిత మత్రదృశ్యతే
న చ స్థిరం త్వయ్య పివిద్యతే మనః
భవత్పదాశా మహతీ మమేత్యతో
నిరన్తరం కృష్ణ! తవస్మితం ముఖే. (19)

ఇచ్చట, జీవితము అశాశ్వతముగ కనిపించుచున్నది. నీయందు మనస్సు స్థిరముగ నుండుటలేదు. నీ పాదములను చేరవలయునను ఆశ నాకు హెచ్చుగా నున్నది. ఇందువలననే, కృష్ణా ! నీ ముఖమున నిరంతరము చిరునవ్వు వున్నది.

దినందినం యాత మనభ్యుపేయం
కాలప్రవాహక్షత బుద్బుదం తత్
అగామ్య నిర్దేశ్య మనూహ్యా మృత్యో
రిదం మమ త్వం చ విచిన్తనీయః. (20)

కాలప్రవాహమున పగిలిపోయిన బుడగవలె, గడచిపోయిన రోజు మరల రాదు. మృత్యువెప్పుడు వచ్చునో తెలియదు గాన, రేపు అనునది వచ్చునో లేదో తెలియదు. ఈ రోజు నాది. నీవు ఒక్కడివే చింతింపదగిన వాడవు.

అనూహ్యా పాప జ్వలనాయ భావ్యతాం
స ఏవ పార్థాభయ పాణిముద్రయా
విరాజతే యో నవ మేఘ తేజసా
భ్రమత్సహస్రాంశు కిరీటవృష్ఠవాన్. (21)

అనూహ్యములగు పాపములను గూడ భస్మము చేయబడుటకు, అర్జునునకు నభయమునిచ్చు హస్తముద్రతో, తలవెనుక భ్రమించుచున్న సూర్యమండలము గల వాడును, క్రొత్త మేఘము యొక్క తేజస్సుతో నున్న వాడైన కృష్ణుడొక్కడే భావింప యోగ్యుడు.

ప్రమాణీ క్రియతే పాపే యా శ్రుతి స్స్మరణా త్తవ
మత్వావ దహనే సైవ ప్రమాణీక్రియతే మయా. (22)

ఇది పాపమని నిర్ణయించుటకు మీకు ఏ శ్రుతి ప్రమాణమో, ఆశ్రుతియే దేవుని స్మరించినచో పాపమంతయు దహించుననుటలో మీకును ప్రమాణమే గదా. (నాకు ప్రమాణము కాదేని, నీకును అదే శ్రుతి ప్రమాణము కాదు గదా.)

అయం వేణుధ్వని స్సాయం సూతే రాగం విలక్షణమ్
పయోధర పరిచ్ఛన్నం హృదయే వ్రజయోషితామ్. (23)

ఈ వేణు నాదము సాయంకాలమున, గోపికల హృదయము నందు పయోధర (స్తనములు / మేఘములు) ములకు లోపలి భాగమున దాగిన విలక్షణ (సంధ్యా ) రాగ (ప్రేమ / ఎరుపు) మును పుట్టించు చున్నది. (సంధ్యా రాగము పయోధరములకు బయట కనిపించును కాన యీ రాగము విలక్షణము.)

ముక్తావళీభిర్వలితంను కృష్ణం
కృష్ణోరగైర్వా ధవలం శరీరమ్
వర్ణద్వయ వ్యత్యయ ఇత్యమాని
స్వప్నే త్వయి ప్రాప్త శివే నరేణ. (24)

"తెల్లని ముత్యముల హారములతో నల్లని శరీరము (కృష్ణుడు), నల్లని పాములతో తెల్లని శరీరము (శివుడు). ఈ ఇరువురి శరీరములు చూడగ రంగుల మార్పే తప్ప తత్త్వభేదము లేదు" అని స్వప్నమున కృష్ణుడు శివునితో కలిసియండగ, అర్జునుడు తలచెను.

వత్సే వత్సాసుర ధ్వంసీ కృష్ణః కృష్ణత మో హరః
ఇతి శైలోద్ధరే గోపా స్స్వజనత్రాణ శఙ్కినః (25)

వత్స కృష్ణుడు వత్సాసురుని చంపెను. కృష్ణుడై కృష్ణమైన తమస్సును హరించెను. "స్వజనముల నిట్లు హరించువానిని నమ్మకముగ ఆశ్రయించ వచ్చునా?" అని గోవర్ధన పర్వతము నెత్తిన కృష్ణుని చూచి గోపాలురు సంశయించిరి (చిన్న శిశువు కొండనెత్తగ దానిక్రిందకు పోయి నిలచుటకు సంశయించు గోపాలుర సంశయ మీ విధముగ నని ఆరోపించబడుచున్నది).

క్షీరామ్భోధి ప్లవన లహరీ గోకులోల్లఙ్ఘనాయ
గోపీవల్లీ భ్రమర రవవన్నూపురోన్నర్తనాయ
గోవిన్దేన స్వయముపచితం పుణ్యవద్భి ర్భవద్భి
ర్వేణోర్గానం మధురమధురం శ్రూయతాం శ్రూయతాం తత్. (26)

క్షీరసముద్రమున నెగురుచున్న తెల్లని తరంగముల వంటి గోవులు గంతులు వేయుటకు కారణమును, గోపికలను లతల యొక్క తుమ్మెదలను కాలి నూపుర ధ్వనులతో కూడిన నృత్యములకు కారణమును, గోవిందుడు స్వయముగ చేసినట్టి మధుర మధుర వేణు గానమును, పుణ్యాత్ములగు మీరు వినండి, వినండి.

మద్యం యాదవ యోషితాం తనులతా విద్యుత్ప్రవాహప్రదం
సద్యశ్ఛేద్యత మోహరం యదమృతం విద్యావతాంయోగినామ్
ఉద్యానే తవ ఖణ్డఖాద్య తటినీ ప్రోద్యన్మధుద్యోతకం
పద్యం హృద్యతమం కిమద్య మురళీ వాద్యేన నానద్యతే ? (27)

యాదవకాంతల శరీర లతలలో విద్యుత్ప్రవాహమును కలిగించుటలో మద్యము వంటిదియును, విద్యావంతులగు యోగుల యొక్క తపస్సును వెంటనే హరించుటలో అమృతము వంటిదియును, బృందావనమున కలకండల నదీప్రవాహము వలె మాధుర్యమును వ్యక్తము చేయుచున్నదియునగు, ఏ పద్యము ఈ రోజు మురళీ వాద్యమున వాయించబడుచున్నది ?

వామానాం నయనై రహం వినిహతో మీ నై స్ఫుర ద్విభ్రమై
ర్మగ్నో గూఢవిసర్పినక్రవిషయే సంసార ఘోరార్ణవే
త్వద్వంశీయ కృతాపరాధకలనా మర్యాదయా కృష్ణ! మా
మస్మాదుద్ధర తావకీయ మధునా మీనావతార! ప్రభో! (28)

మెరయు విభ్రమము గల సుందరీమణుల యొక్క నయనములను మీనములచేత కొట్టబడి, మకరముల సంచరించు సంసార ఘోరార్ణవమునందు మునిగియుంటిని. ఓ కృష్ణా! మీనావతారా! ప్రభూ! నీ మీనావతార వంశమునందు పుట్టినవారు చేసిన ఈ అపరాధమును నీవు చూచి సవరించవలసిన మర్యాద ( ఒక వంశములో పుట్టిన అల్పులు చేసిన తప్పులను సవరించవలసిన బాధ్యత అదే వంశములోని గొప్పవానికి ఉన్నది కదా) ననుసరించి, నీ వాడనైన నన్ను ఇప్పుడు యీ సముద్రము నుండి ఉద్ధరింపుము.

పానస్రావ పయోధారా చరణా త్పరివర్తినీ
మన్దాకినీవ తేభాతి విష్ణుస్త్వమితి వాదినీ. (29)

పాలు త్రాగుచున్నప్పుడు నీ శరీరము మీదుగా నీ పాదము నుండి కారుచున్న యీ తెల్లని పాలధార, నీ పాదోద్భవమగు గంగ వలె భాసించుచు నీవు విష్ణువని చెప్పుచున్నది.

పయో హరసివృద్ధ్యర్థం ప్రియోఽసి హలధారిణః
కృష్ణమేఘ! త్వయి వ్యక్తే హంసానా ముత్త రాగతిః (30)

వృద్ధి చెందుటకు పయస్సును (పాలను / నీటిని) దొంగిలించు చున్నావు. (మేఘము కూడ నీటిని ఆవిరి రూపమున ఎవరి కంటికి కనిపించ కుండ నపహరించును). హలధారికి (బలరామునకు / రైతునకు) ప్రియుడవు. ఓ కృష్ణ (కృష్ణుడును / నల్లని) మేఘమా! నీవు కనిపించగనే హంసలు (జ్ఞానులు / పక్షులు) ఉత్తర మార్గమునకు (దేవయానము / హిమాలయము) ప్రయాణము చేయుచుండుట ఉన్నది. (వర్షాకాలమున హంసలు హిమాలయము చేరును. జ్ఞానులు కృష్ణ దర్శనము చేత దేవయాన మార్గమును చేరి ముక్తులగుదురు).

సల్లాపై స్సరసీవ లోక విషయైః కల్లోలితా వారణై
ర్భిల్లైర్మే హరిణీవ రౌతి ధిషణా చావేల్లితా షడ్గుణైః
చాణూర ప్రతిమల్ల! తాం త్యజ భవల్లోలాం క్షణం మత్కృతే
వల్లీం వల్లవ వల్లవీకులవతీం గోవల్లి కాం మల్లికామ్. (31)

ఏనుగుల చేత కల్లోలితమైన సరస్సు వలెను; కిరాతుల చేత చుట్టబడిన లేడివలెను, లోక విషయముల చేతను, షడ్గుణముల చేతను నా బుద్ధి ఘోషించుచున్నది. ఓ చాణూర ప్రతిమల్లుడా! గోపికలను పల్లవములతో గూడినదియగు, తెల్లని ఆవులను మల్లెపూవులతో గూడినదియును, ఆ మల్లె తీగ వంటి గోవల్లె నీయందాసక్తితో (నీకాలికి చుట్టుకొని యున్నది) నున్న దానిని ఒక్కక్షణము నా కొరకు తీసి దూరముగ నుంచి నా వద్దకు రమ్ము.

శ్రీ పాదో గఙ్గయా య స్తవ నిజరజసా శక్తి ధౌతాంశు రజ్వా
పాతాలా దార్షరోష క్షపితసగరజ స్వర్గమార్గై కదీపః
కస్మాద్దాక్షిణ్యలేశం మయి నస భజతే పుణ్యవత్పుష్టి కాయాం
పాతాళస్థే దయాళో! నిరయపతిరుషా కృష్ణా! దగ్ధే విదగ్ధే. (32)

దేని ధూళివంటి గంగయే, శక్తితో గూడిన కిరణ పుంజమను త్రాడును పాతాళము నుండి స్వర్గలోకము వరకు పోవుచు, ఋషి రోషముతో భస్మమైన సగర కుమారులకు మార్గ దీపమయ్యెనో, అట్టి నీ

శ్రీ పాదము, పుణ్యాత్ముల పట్టికలో చిట్ట చివరయును పాతాళమునను న్నట్టియు, నరకపతి యముని రోషముచే విదగ్ధుడనైన కారణమున (చిలిపి పనులు చేసినందున) దగ్ధుడైన నాకు పైకి వచ్చుటకు సహాయము చేయుటకు కొంచమైనను దయ చూపుట లేదు. కారణమేమి? కృష్ణా! చెప్పుము.

పతివ్రతానామపి పశ్య పశ్య
విధూత నాథోద్ధత ధావనాని
రసాదనా వర్జిత వస్తు విష్ణో
ర్వేణు ధ్వనే రధ్వని కింకిమస్తి ? (33)

చూడు చూడు. తమ భర్తలను గూడ విదలించి వేసి, వేగముగ పతివ్రతలు గూడ పరుగెత్తుచున్నారు. ఆ విష్ణువు యొక్క వేణునాదము యొక్క రసమునకు దారిలో లొంగని వస్తు వేది ఏది ఉన్నది ?

తం హంసమాలా నవ నీల మేఘం
ముక్తావళీ మేఖలయాఽభిరామమ్
ప్రాణార్పణే నాపి వృణోమికృష్ణం
సపాతకోఽప్యస్మి స చాతకోఽహమ్. (34)

ముత్యముల మొలనూలుతో సుందరమైన కృష్ణుడు హంస మాలతో గూడిన నవనీల మేఘమువలె నుండును. ప్రాణములనిచ్చి యైనను ఆ కృష్ణనే సేవించు నేను పాతకముతో కూడినప్పటికిని చాతకమునే. (ఆత్మ హత్యా పాపమైనను, వ్రతమును విడువని చాతకము గొప్పది అని భావము).

ఇతఃపరం నమే భీతిః పర్వతా దపి పాతనాత్
అస్తి పాణిద్వయం విష్ణో ర్మమాలమ్బాయ పావనమ్. (35)

ఇక కొండపై నుండి కిందకు పడవేసినను, నాకు భయము లేదు. ఏలనన, నన్ను పట్టుకొని కాపాడుటకు పావనమైన విష్ణుపాణి ద్వయమున్నది గదా.

హే తర్క్యశాస్త్ర! భవతే క్రియతే ప్రణామ
స్సర్వస్య హేతురితి గాము సంహరత్వమ్
విష్ణో రకారణ దయా యది చోద్ధృతస్స్యాం
హేతు ప్రయుక్త దయయాఽహమయోగ్య ఏవ. (36)

ఓ తర్క్య శాస్త్రమా! నిన్ను నమస్కరించుచున్నాను. ప్రతి దానికిని కారణముండవలయునను మాటను ఉపసంహరింపుము. ఏలనన, అకారణముగ విష్ణుదయ నాపై కలిగెనని నేను ఉద్ధరింపబడుదును. ఆయనకు కారణము ఉండవలయునని యన్న నేను అయోగ్యుడను కాన ఉద్ధరింపబడను.

నా హేతుకం కిమప్యస్తి త్యుచ్యతాం నాచ్యుత! త్వయా
అహేతు స్త్వం హి దృష్టాన్తా న్మయ్యహేతు దయాంకురు. (37)

అచ్యుతా! ''కారణము లేనిది ఏదియును లేదు కాన అకారణముగ దయనెట్లు చూపగలను ?'' అని నీవు మాత్రము చెప్పవద్దు. కారణము లేని (నీకు కారణము లేదు. నీవు సర్వమునకును కారణము కాన) నీవు ఉదాహరణముగ నున్నావు కదా. కాన కారణము లేని దయను నాపై చూపుము.

యస్యోత్తమాఙ్గవితతో యమునా ప్రవాహే
ఛత్రాయితః ఫణిపతి స్తరత స్సపిత్రా
తం బోధయత్యహహ! కాలియ వారి పూరా
ద్దూరం చరేతి జననీ ప్రతిభాత మమ్బా. (38)

యమునా నదీ ప్రవాహమున ఎవరికి వసుదేవుడైన తండ్రితో దాటుచుండగ, ఆదిశేషువు గొడుగు వలె పైన నిలచెనో, అట్టి వానికి ''కాళియుడున్న నీటి మడుగు వైపునకు పోవద్దు'' అని ప్రతిరోజు ఉదయము యశోద మాత చెప్పుచున్నది. అహహ! ఎంత గొప్ప హాస్యాస్పదము!

ప్రాయేణ వేణు పూత్కార । చౌర్యాద్యై ర్వక్రవర్తన ।
కృష్ణ సర్ప । త్వయా దష్టా చుమ్బనే కాన మోహితా ? (39)

ఎక్కువగా వేణుగానమున నోటితో గాలిని ఊదుచు, దొంగ తనము మొ॥ వాటి చేత వక్రముగ పోవుచున్న ఓ కృష్ణసర్పమా ! నీ చేత ముద్దుపెట్టుకొనబడునప్పుడు (అధర) దష్టయైన ఏ స్త్రీ మోహము (అనురాగము / మూర్ఛ) చెందలేదు ?

హిరణ్య కలహే ధర్మం పాతుం త్వాం జాతమాశ్రయే
భీమా త్పశ్చా న్నరా త్పూర్వ మూర్ధ్వసింహ మధోనరమ్. (40)

హిరణ్య కలహమునందు (హిరణ్య కశిపుడు / రాజ్యము) ధర్మమును (భక్తి ధర్మమును / ధర్మరాజును) రక్షించుటకు, భీమునకు తరువాతను, నరునికి ముందును (భీమార్జునలలో మధ్య వయస్కుడు కృష్ణుడు) పుట్టిన ముందు సింహము తరువాత నరుడగు వానిని ఆశ్రయించు చున్నాను.

సుఖేషు న త్వం క్షణ మప్యవేక్ష్యసే
స్మృతో౽సి దుఃఖేషు ఫలాన్త విస్మృతః
తథాపి మయ్యేవ కృతఘ్న శేఖరే
ముకున్ద । కస్మా దియతీ దయా తవ ? (41)

సుఖములందు, ఒక్క క్షణము కూడ నీవు కనపడుట లేదు. దుఃఖములు వచ్చిన వెంటనే నిన్ను తలచుచున్నాను. ఆ దుఃఖములు పోయి, నీవు సుఖఫలముల నీయగనే మరల నిన్ను మరచి పోవుచున్నాను. ఇటు వంటి కృతఘ్నులలో శేఖరుడైన వాడినైనను, ఓ ముకుందా ! నాయందు నేలనింత దయను చూపుచున్నావు. ?

తవ స్మరణ లోలస్య ప్రాణానద్యైవ సంహర
అథవా మృతి పర్యన్తం దేహి మే స్మరణం తవ. (42)

నీ స్మరణమునందు నిప్పుడున్నాను. కాన వెంటనే నా

ప్రాణములను తీసుకొనుము లేదా మరణ పర్యంతము నీ స్మరణ నిమ్ము. (అంతిమ క్షణమున నీ స్మరణము కలుగవలయునని భావము).

చిరా ద్విరావాలస కిఙ్కిణీనాం
వేణోరపి శ్రాన్తతనో స్స్వనేన
న్యాయ్యో విరామః క్రియతాం చ కిఞ్చి
త్స మే విలాపస్య చ వీక్షణేన. (43)

చాలాకాలము నీ కాలిగజ్జెలు మ్రోగి అలసిపోయినవి. నీ వేణువు కూడ గానము చేసి అలసిపోయినది. కాన, ఆ రెండిటికి కొంత విరామము నీయవలసి యుండుట న్యాయము. అట్లు చేసిన, నన్ను చూచుటకును వీలుండును కాన, నా విలాపము కూడ నీ వీక్షణము చేత విరామము పొందును కాన, అదియును న్యాయమే.

వైలక్షణ్యం భవా న్మూర్తం సత్త్వతత్త్వం తమోరుచి
క్వచిజ్జాతః క్వచిత్పుష్టో గీత మేకం పరం కృతమ్. (44)

నీవు మూర్తిభవించిన వైలక్షణ్యము. నీ తత్త్వము సత్త్వగుణము నీ వర్ణము తమోగుణము. ఒకచోట పుట్టితివి, మరియొక చోట పెరిగితివి. నీవు చెప్పినది ఒకటి, చేసినది మరియొకటి. (నీకే చెల్లునని భావము).



శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ కృష్ణ భాగవతమ్

## పఞ్చమ దళమ్

సహస్ర శీర్ష శయనా త్సహస్రదళలోచనః
సహస్రశీర్షః పురుష స్సాక్షా దవతరత్యహో । (1)

వేయి తలలు గల శేషుని శయ్యనుండి దిగి, వేయి దళములు గల కమలముల వంటి రమ్యమైన నేత్రములు గల, సహస్రశీర్షుడైన సాక్షాత్పురుషుడే అవతరించుచున్నాడు.

నీలబాలేధరాలోలే దేవనీలాలకా దివి
వ్యత్యాసా న్నీలమేఘశ్చ నన్నృతు ర్నీలబర్హిణః. (2)

నీలబాలుడు భూమిపైన ఆడుచుండగ, దేవజాతి నీలాలకలు ఆకాశమున ఆడిరి. వ్యత్యాసముగ, ఆకాశమున నీలమేఘము ఆడుచుండగ, భూమిపైన నీలమయూరములు ఆడినవి. (వర్షాకాలమున కృష్ణ జన్మదినము కావున.)

తులసీదళదామ కణ్ఠదేశే,
మకుటాన్తస్ఫురదేకచారుబర్హమ్
వసనం కనకాంశు, పాణివేణు
స్తవసౌన్దర్య విలాస దీపవన్తః (3)

కంఠదేశమున తులసీదళ హారము, కిరీటము కొసలో మెరయునొక సుందరమైన నెమలి పింఛము, బంగారు పీతాంబరము, చేతిలో వేణువు ఇవి అన్నియు నీ సౌందర్యవిలాసముచే దీపింపబడుచున్నవి.

అమ్భోరాశి ప్రళయ చటుల క్షోభకల్లోల భిన్నే
బ్రహ్మాణ్డేఽపి స్థిరచర భరే క్రీడయా చాలితాఙ్గః
కోఽయంబాలః ప్లుతవట దళేకాణ్డపత్రాశ్రయస్య
వాతాలోల ద్దళకువలయ శ్రీనిధేరేకచోరః ? (4)

మహాప్రళయ సముద్రము యొక్క చటుల క్షోభతో గూడిన పెద్ద తరంగముల స్థిరచరమైన బ్రహ్మాండము భిన్నమగుచుండగ, క్రీడతో కదిలించు అవయవములతో, వట పత్రమున, తనతొడిమకు నున్న ఆకు పై వాయువు చేత కదలు దళములు గల నీలోత్పలము యొక్క శోభయొక్క నిధిని దొంగిలించుచున్న ఈ బాలుడెవరు ?

జ్యోతిశ్చక్రం స్ఫులిఙ్గభ్రమణమవత రత్యన్తరిక్షాత్కిమేత ?
త్కస్మాద్దాశావకాశే ష్వటతి పటుతర శ్శఙ్ఖలాశఙ్ఖరావః ?
నృత్యన్త్యేవం కుతః ఖే త్రిదశయువతయః పుష్పవర్షం కిరన్త్యః ?
కారాగారం చ గర్భం ప్రవిశతి భగవా న్మోక్షదేవోఽపి బన్ధమ్ (5)

అగ్ని కణములతో తిరుగుచున్న యీ జ్యోతిశ్చక్రము ఆకాశము నుండి క్రిందకు దిగుచున్నది ఏమిటి అది? నిరంతరమైన శంఖారావము అన్ని దిక్కుల అంతరములందును ఎందుకు వినబడుచున్నది ? పుష్ప వర్షమును వెదజల్లుచు దేవ యువతులు ఆకాశమున ఏల యీ విధముగ నృత్యమును చేయుచున్నారు ? మోక్ష దేవుడైన విష్ణువు కారాగార బంధమును, అందులోనున్న గర్భబంధమును గూడ పొందుచున్నాడు.

అర్ధరాత్రి సమయే తమోగుణే
రాజబన్ధన గృహే రజోగుణే
దేవకీసుకృత సత్త్వ దౌహృదా
జ్జాయతే త్రిగుణ మాయిపూరుషః (6)

తమోగుణమైన అర్ధరాత్రి సమయమున, రాజకారాగృహమను రజోగుణమున, దేవకి యొక్క పుణ్యగర్భమను సత్త్వగుణము నుండి, త్రిగుణములను ప్రకృతితో గూడిన మాయగల పురుషుడు పుట్టు చున్నాడు.

గోదాన భూదాన హిరణ్యదానై
ర్నదీం మృతా వైతరణీం తరన్తు
కృష్ణస్య నామాక్షరయోః ప్రభావా
జ్జీవ న్భవామ్భోధి మహం తరామి. (7)

గోదాన, భూదాన, హిరణ్య దానములను చేసి, చనిపోయిన తరువాత, వైతరిణీ నదిని దాటుదురు గాక. నేను బ్రతికియుండగనే, కృష్ణ అను నామాక్షరముల ప్రభావము చేత, సంసారసముద్రమునే దాటుచున్నాను.

లలితాలకలోలవలీముకుళం
విలసత్తులసీదళదామగళమ్
నిరయారిరయోపరమాయ జయే
యదునాయకసాయకమానయ మే. (8)

లలితములైన అలకల చలించు వళులందు పుష్ప ముకుళము లను గలిగినదియును, ప్రకాశించు తులసీదళ హారము మెడయందున గలదియును, నరకమను శత్రువు యొక్క వేగమును శాంతింపచేయు విజయము కొరకు నా యదు నాయకుడను బాణమును తీసుకురమ్ము.

చిన్తా కుతః పాన్థ! కిము ప్రయుక్తం
నాకర్ణితం కర్ణరిపోః కృతే యత్
మోక్తుం మహాపాపచయా దపి త్వా
మేక స్సమర్థోఽహ మితీహ వాక్యమ్. (9)

ఓ బాటసారి ! ఏల చింతించెదవు. కర్ణ శత్రువైన అర్జునుని కొరకు ఇచటనే చెప్పినట్టి కృష్ణ వాక్యమును వినలేదా? ఆ వాక్యము ''నిన్ను మహా పాప సంఘములనుండియు విముక్తిని చేయుటకు ఒకే ఒక సమర్థుడను నేనే'' (''సర్వ ధర్మాన్....'')

బ్రహ్మభూతాస్సురాస్సన్తు సిద్ధాశ్చాన్యే సహస్రశః
అహం బ్రహ్మవదో హ్యేకో విశ్వరూప ప్రదర్శకః (10)

పరబ్రహ్మమైన దేవతలు, సిద్ధులును వేలకు వేలు ఉన్న ఉందురు గాక. నేనే బ్రహ్మమని చెప్పి విశ్వరూపమును చూపించినది శ్రీకృష్ణ డొక్కడే.

పశ్యచాణూర యుద్ధాయ సంవ్యానకటిబన్ధనమ్
శృఙ్గార నవనీతంవా తప్తం వీర ఘృతాయితమ్ (11)

చూడుము. చాణూరునితో ముష్టి యుద్ధమునకు తలపడి ఉత్తరీయమును నడుముకు చుట్టిన కృష్ణుడు శృంగారమను నవనీతము, తాపము చెంది వీరరసమను ఘృతముగ మారినట్లున్నాడు.

కలయామి పీతపటసాయదీధితిం
నవనీతపిణ్డకరచన్ద్ర మణ్డలమ్
ముహురుద్యదాహసిత విద్యుదుజ్జ్వలం
నభసి ప్రపన్న భవకృష్ణ వారిదమ్ (12)

బంగారు పీతాంబరమను సంధ్యా కాంతితో కూడిన, వెన్న ముద్దను చేతిలో నుంచుకొని చంద్రమండలముతో గూడిన విధముగ (కర=చేయి / కిరణము) మాటిమాటికిని నవ్వు అను విద్యుత్తుతో ఉజ్జ్వలముగ ప్రకాశించుచు శ్రావణమాసమున పుట్టిన కృష్ణుడను మేఘమును చూచుచున్నాను.

గోవర్ధనోద్ధరణ కాళియమర్దనాభ్యాం
ప్రాప్తేన కిం ను యశసా ముదితోఽసి కృష్ణ!
ఉద్ధృత్య మాం మమ చ మర్దయ దర్పభావం
పశ్చాజ్జగత్త్రయ విశిష్టతయాసి గేయః (13)

గోవర్ధనమునుద్ధరించి, కాళియుని మర్దించినందున, వచ్చిన కీర్తి చేత మురిసిపోవుచున్నావా ? నన్ను ఉద్ధరించి, నా గర్వభావమును మర్దించుము, అప్పుడు ముల్లోకములలో నీవు విశిష్టుడవని కీర్తింప బడుదువు.

ముక్తాబర్హ కిరీట మౌళి కమల శ్రీలోచనాలోకనం
దర్పోల్లేఖిత కుఙ్కుమాఙ్కతిలకం చక్రాంశు బిమ్బోజ్జ్వలమ్
స్వర్ణచ్ఛాయదుకూల ధారి తులసీదామస్ఫురత్సౌరభం
కిఞ్చిద్వేణుమధుస్వనం మమ పురో నిత్యం మహో నృత్యతి. (14)

ముత్యముల కిరీటములో నెమలి పింఛము, కమల కాంతితో గూడిన నేత్రముల నుండి వచ్చు చూపులతో గూడినది, దర్పుతో పైకి గిచిన కుంకుమ తిలకముతో గూడినది, చక్రము యొుక్క కిరణ మండలముతోనుజ్జ్వల మైనది, కొంచెముగ వేణువు యొుక్క మధుస్వనము నిచ్చుచున్నది యగు నొకానొక తేజస్సు నా ముందు నిత్యము నృత్యము చేయుచున్నది.

నాహం భవానివ నగోద్ధరణే సమర్థ
స్త్వజ్జార చౌర్యగుణ కర్మణి తుప్రవృత్తః
సాధ్యక్రియానుసరణం కృత మంశహేతో
స్తాత। ప్రసీద మయి బాలక లీలయేవ. (15)

నేను నీవలె పర్వతము నెత్తుటలో సమర్థుడను కాను. నీవు చేసిన జార చౌర్య గుణ కర్మలలో మాత్రము బాగుగ సమర్థుడను. నేను నీ అంశను కాన, అంశి చేసినది చేయలేక, నాకు చేతగునది మాత్రము చేసితిని. తండ్రీ। ఇది అంతయు చిన్నపిల్లవాని చేష్టవలె భావించి నాయందు మురిసి ప్రసన్నుడవు కమ్ము.

నివేదయన్తీ తే స్వీయే పుణ్యపాపే పయోవిషే
ముముచే పూతనా పూతా త్వయ్యేవాన్త్యస్థిరేక్షణా. (16)

నీకు పాలు, విషములను పుణ్యపాపములను సమర్పించుచు, చివరి క్షణమున నీయందే దృష్టి నుంచి పవిత్రురాలైన పూతన ముక్తిని పొందెను.

కంసో హంసపదం జగామ భవతా దైత్యః ఖలో మారిత
శ్లాఘ్యో దేవనదీసుతోఽపి న తథా ముక్తోఽపి యత్నే కృతే
అస్యోపస్థిత భోజనాదివ భవత్పాణిక్షతే ర్భాగ్యతః
కృష్ణః కృష్ణ! నరేణ శాశ్వత మహం విద్ధో జితశ్శత్రుణా (17)

"ఖల రాక్షసుడైన కంసుడు జ్ఞానులు పొందు విముక్తి పదమును, నీచే చంపబడి పొందెను. శ్లాఘ్యుడైన గంగాపుత్రుడు యత్నము చేసియు, ఆ ముక్తి పదమును పొందలేదు. నీచేత మరణమును మహాభాగ్యము అను వర్ణించిన విస్తరి ముందు నుండి నేను యీ అర్జునుడి చేత దూరము చేయబడితిని (అర్జునుడు కృష్ణుని దూరముగ లాగుకొని పోవుట). దీనివలన శత్రువైన అర్జునుడు నన్ను నిజముగ హతుని చేసెను." (భీష్ముడు చెప్పుమాట)

తథాజజ్ఞే గవాంక్షీరం గోకులే తవ జన్మనా
యథా త్వా మన్వగాదేవ క్షీరాబ్ధిరపి తత్త్వతః. (18)

నీవు పుట్టిన రోజు ఆవులు ఎంతో హెచ్చుగ గోకులమున పాలు ఇచ్చినవి. అది చూడగ, నీతోబాటు నీవలె ఏ వికారమును చెందకుండ పాలసముద్రము కూడ క్రిందకు వచ్చినట్లున్నది.

ప్రాక్కర్మ చ ఫలం పశ్చా న్నృణాం త్వంతు విలక్షణః
కారాగారే పురః పశ్చా న్నవనీతస్య తస్కరః (19)

సాధారణముగ నరులు ముందు కర్మనాచరించి, తరువాత దాని ఫలముననుభవించుదురు. కానీ నీవు విలక్షణుడవు. ముందు కారాగారవాస ఫలముననుభవించి (కారాగారమున పుట్టుట) తరువాత వెన్నను దొంగిలించితివి.

ఏహి గోపీమనశ్చోర! భక్తి పాశైస్సమన్తతః
చరన్తి యోగినశ్చిన్నా స్త్వాం బద్ధు మనిశం భటాః. (20)

ఓ గోపీమనశ్చోరా ! రమ్ము నావద్ద దాగుకొనుము. యోగులు అను భటులు భక్తి పాశములను చేతనుంచుకొని, కనపడిన నిన్ను కట్టి వేయుటకు భూమియంతటను సంచరించుచున్నారు.

ముగ్ధే ! రసే తామరసైః కిమేభిః ?
కిమిన్దిరే ! చన్దన ధారయావా ?
రాధా వియోగ స్మృతిధార యైవ
తామ్యత్యయం తామరసాయతాక్షః. (21)

శృంగారమునందు ప్రావీణ్యములేని ఓ ఇందిరా దేవతా! ఈ పద్మముల చేత గానీ, ఈ చందన రసధార చేతగానీ యీ విష్ణు తాపము శాంతించదు. ఈ కమలాయతాక్షుడు, రాధా వియోగ స్మరణమను నిరంతర ధార చేతనే బాధపడుచున్నాడు.

చేతశ్చోర ! భవత్పదగ్రహగుణై స్సత్త్వాధికై స్సర్వత
స్సద్భక్తై రనిశం భటై రివ భవాన్బ ద్ధాయ చాన్విష్యతే
అస్మచ్చేతసి వాసమాశ్రయ హరే ! క్షేమాయ య న్మాం ఖలం
పశ్యన్తో న భవే దిహేతి సహసా మాం వర్జయన్త్యేవ తే (22)

ఓ చిత్త చోరా ! నీ పాదములను గ్రహించుటలో (సత్త్వగుణము/బలము) ము నెక్కువ గలిగినవియనుగుణ (గుణములు = పాశములు) ములతో నంతటను సద్భక్తులు ఎల్లప్పుడును నిన్ను బంధించుటకు వెతుకుచున్నారు. ఓ హరీ ! నీవు నా మనస్సునందు దాగియున్నచో క్షేమము. ఏలనన, ఆ భక్తులు నన్ను చూచి యీ దుర్మార్గుని వద్ద కృష్ణుడేలయుండునని తలచి నన్ను పరిత్యజించి పోవుదురు గాన వెతకరు (కాన, నీకు క్షేమము).

బధ్వా స్వగేహే నవనీత చోరం
తమేవ మాతు స్సవిధే విలోక్య
నాబుధ్యత స్థాన వశా త్ప్రయుక్త
మర్థాన్తరం శబ్దమివానభిజ్ఞా. (23)

ఒక గోపిక, నవనీత చోరుని తన యింటిలో పట్టుకొని కట్టివేసి, యశోదకు చూపవలయునని యశోద ఇంటికి పోయి, అచ్చటను ఆ కృష్ణుడుండుట చూచి, స్థానవశమున రెండవ అర్ధమువ, ప్రయోగించ బడిన ఒకే శబ్దమును, రెండవ అర్ధమును అర్ధము చేసుకొనలేనట్లు బిత్తరపోయినది.

హే గోపికా । నను మృషా భవదుక్త మస్మ
ద్బుద్ధేరపి స్ఫురతి చ ప్రసువోఽస్య నైవ
క్షీరార్ణవా త్క్రిమవతీర్య పయో ఘటాయ
నిశ్శ్రేణికా వ్రజశిశు వ్రజ మారురోహ ? (24)

ఓ గోపికలారా । మీరు చెప్పునది, యశోదమాతకే కాదు, నాకును అబద్ధమనియే అనిపించుచున్నది. ఏలననగా, పాలసముద్రము నందు శయనించి దిగివచ్చినవాడు, ఒక ముష్టి పాలకుండ కొరకు గోపబాలురను ఒకరిపై నొకరి నెక్కించి నిచ్చెన వేసి ఎక్కియుండెనా ? (నమ్ముటకు వీలుగాదని కవి యొక్క ఉక్తి).

భో। భో। గోప్యః క్షీరచోరో హ్యపూర్వః
ప్రాప్తోహాసై ర్మోహయ న్నావతిస్మ
విద్యుద్వేగా స్తం ఝటిత్యేవ బద్ధ్వా
నేత్రద్వన్ద్వం తత్క్షణం మీలయధ్వమ్. (25)

ఓ గోపికలారా । ఈ పాలదొంగ చాల క్రొత్త పద్ధతి గలవాడు సుమా! ఎదురుపడగనే చిరునవ్వులు నవ్వి మిమ్ము మోహింపచేసి పరుగెత్తి పోవును. కాన, అతడు కనపడగనే విద్యుద్వేగముతో దూకి ఆ దొంగను చిక్కించుకొని వెంటనే మీ కన్నులను మూసుకొనుడు. (చిరునవ్వులను చూడకుండుటకు).

పాపపుణ్య వివేకాయ కుతోఽయం శాస్త్రవిస్తరః?
హరేః కోపకరం పాపం పుణ్యం తస్య ప్రియప్రదమ్ (26)

పాపమేది ? పుణ్యమేది ? అనుదాని కొరకు ఎందుకు ఇన్ని

ధర్మశాస్త్రములను వ్రాసియున్నారు. హరికి కోపము కలిగించునది పాపము, హరికి సంతోషమును కలుగచేయునది పుణ్యము.

ప్రసన్న బృన్దావన మధ్య శోభినే
విభిన్న నీలాంశుభిరుజ్జ్వలత్విషే
మధుప్రఫుల్లాయ మధుస్మితాయ తే
మధూక పుష్పాయ మధుద్విషే నమః (27)

ప్రసన్నమైన బృన్దావనము మధ్య శోభించుచున్నదియు, బాగుగ ప్రసరించు నీల కిరణములతో ఉజ్జ్వల ప్రకాశము కలదియు, మధు (వసంత / తేనె)వు చే బాగుగ ప్రఫుల్లమైనదియు (వికసించు / ఉత్సహించు), మధుస్మితము గల మధూక పుష్పము వంటి మధుసూదనునికి నమస్కారము.

త్వదీయ పద నర్తన వ్యధిత భోగపార్శ్వవోఽ
వ్యదృశ్యత స కాళియః ఫణిపతి స్సరోవీచిషు
ప్రభాతరళ విస్ఫుర ద్విషమనేత్ర్వ నీలోజ్జ్వల
తృణావలిరివ స్వయం నటన తత్పరో దుర్మదః. (28)

నీ పాదనృత్యము చేత బాధపడిన పడగలతో ఊగుచున్న సర్పరాజు అగు కాళీయుడు సరోవీచికలయందు ఎట్లు కనపడెననగా - పడగపై చలించు కాంతితో మెరయు విషమనమైన ఇంద్రనీలమణి (కృష్ణుడు ఇంద్రనీలము వలె కనిపించగ) తో గూడిన పడగలతో తానే స్వయముగ దురహంకారముతో పైకి లేచి స్వయముగ నృత్యమును చేయుచున్నట్లు కనపడెను.

శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ కృష్ణ భాగవతమ్

## షష్ఠ దళమ్

అరవిన్ద దళాక్షాయ గోవిన్దాయ నమోనమః
కాళిన్దీ తట మన్దార – మూల సున్దరమూర్తయే. (1)

అరవింద దళనేత్రుడైన, యమునా నదీ తటమునందు మందార వృక్షమునకు మూలమందున్న సుందరమూర్తియునగు, గోవిందునకు నమోనమః.

క్షిప్తశైల మృగనాద సానవే
బన్ధుమోహతిమిరాన్ధ భానవే
వేణుగాన వినివృత్తధేనవే
వన్దనాని వసుదేవ సూనవే. (2)

ఎత్తబడిన గోవర్ధన పర్వతము పైన గుహలలో మృగములు నాదములు చేయుచున్నట్టి గిరిధారియును, బంధుమోహమను (అర్జునుని) చీకటికి సూర్యుని వంటి వాడును, వేణుగానము చేత త్రిప్పబడిన ధేనువులు గలవాడునగు, వసుదేవ పుత్రునకు వందనములు.

పాదపద్మమధునో మధుద్విషః
పశ్య తాత। తవ జీవితే పరైః
స్వాపసఙ్గమ ధనాశనాదిభిః
కిం బభూవ భవితా భవత్యపి. (4)

నాయనా। మధుసూదనుని పాదపద్మమకరందము కన్న వేరగు నిద్రా, రతి, ధన, ఆహారము మొ॥ వాటిచేత ఈ జీవితములో ఒరిగినది, ఒరుగుచున్నది, ఒరగబోవుచున్నది ఏమో తెలుపుము.

కవితావేణు సజ్గీతే తవ నామధరే మయి
అస్తు కశ్చి ద్దయాబిన్దు స్తవ మాధవ! మాధవ! (5)

నా కవిత్వమే వేణుగానము. నీ పేరు నాకును నున్నది. ఓ మాధవా! మాధవా ! నీదయా బిందువులలోనేదియైనను సరే ఒక్కటి నాయందు ఉండుగాక.

ఆసార కల్లోల జనావనాయ
గోవర్ధనం పల్లవకాఙ్గుళేన
సోల్లాస ముత్క్షిప్తవతే స్మితేన
తస్మై నమో వల్లవ వల్లభాయ. (6)

పెద్ద వర్షము యొక్క దెబ్బచేత కల్లోలితులైన జనులను రక్షించుటకు, చిగురుటాకు వంటి తన వ్రేలితో గోవర్ధన పర్వతమును, చిరునవ్వుతో, ఉల్లాసముగానెత్తిన ఆ వల్లవ వల్లభునకు నమస్కారము.

విచిత్ర విక్షేప పదాను నాది -
కాఞ్చీలతానూపురకి జ్కిణీకమ్
త్రిలోచనే నాప్యవలోక్యమానం
కృష్ణం భజే కాళియ తాణ్డవస్థమ్. (7)

విచిత్రములైన పాదక్షేపములననుసరించి శబ్దము చేయుచున్న గజ్జెలుగ గల మొలనూలు, కాలిపట్టాలు గల వాడును, త్రినేత్రుడును విస్మయముతో చూచుచుండగ, కాళీయ సర్పము పైన తాండవము చేయుచున్న కృష్ణుని భజించెదను.

కృష్ణ కోకిల! గోపీనా మధరై శ్చూత పల్లవైః
తవ వేణురవే దృశ్యా స్సమ్భృతోత్సాహ సంపదః. (8)

ఓ కృష్ణ కోకిలా ! గోపికల అధరములను చూత పల్లవముల నుండి నీకు లభించిన ఉత్సాహ సంపదలు నీ వేణగానమునందు కనపడును.

మధురానగరం గతే హరౌ
మధురాలోచనలోచనా శ్రుభిః
విలలాప కలాప మౌక్తికైః
కలితై ర్గోపవిలాసినీ జనః. (9)

కృష్ణుడు మధురానగరమునకు పోయియుండగ, మధురా లోచనముల వలన లోచనములందు బాష్పములతో గూడిన ముత్యముల హారములతో గోప విలాసినులు ఏడ్చిరి.
( ఈ క్రింది 8 శ్లోకములును గోపికా విలాపములు)

కరే వంశవాద్య శ్శిరస్యేకబర్హ
స్సువర్ణాంశుకౌశేయమఙ్గేవసానః
కిమాలోకిత స్సున్దరో నన్ద బాలో
న కిం సోదరీ చూత। చూతోష్ఠ్యహం తే –? (10)

ఓ చూత (మామిడి) వృక్షమా । చూత పల్లవముల వంటి పెదవి గల నేను నీకు సోదరిని గాదా ? చేతిలో వేణువు గలవాడును, తలపై నొక నెమలి పింఛము గల వాడును, బంగారు కాంతిగల పీతాంబరమును శరీరమున ధరించినవాడునగు నొక నందబాలుడిటు వచ్చెను. నీవు చూచితివా ? చూచిన చెప్పుము.

పుష్పచ్ఛాయా హాస మర్యాదయాఽలం
జాతాకమ్పే। సౌరభోచ్ఛ్వాసవేగే।
మల్లీ వల్లీ మణ్డలి। త్వం న కృష్ణం
రోలమ్బం వా ఛాదయస్యఙ్గసఙ్గమ్–? (11)

ఓ మల్లెతీగె పొదరిల్లా। నీ తెల్లని పూల నవ్వుతో చేసిన మర్యాద చాలును. నీవు కంపించుచున్నావు. ఉచ్ఛ్వాస వేగముతో సౌరభమును చిమ్ముచున్నావు. ఆ కృష్ణుడను తుమ్మెదను నీ అంగసంగమును కలుగజేసి దాచియుంచలేదా ? ( నీ ఉచ్ఛ్వాస వేగ కంపములు చూడ, కృష్ణుని నీవే దాచినట్లు ఉన్నావని భావము).

శాఖాసు కశ్చిత్క్షణభిన్నభోగః
కృష్ణోరగ శ్చన్దన! కచ్చిదస్తి?
ఏతం దయాశీతల? దర్శయిత్వా
బాహూరగీనాం భవ సౌఖ్యదో నః (12)

ఓ చందన వృక్షమా! నీ కొమ్మలయందు, క్షణ కాలమున భిన్న భోగము గల (భోగ = స్త్రీ భోగము / పాముపడగ) కృష్ణ సర్పము ఉన్నదా? ఓ దయా శీతలుడా! ఆ సర్పమును చూపించి, మీ యీ బాహువులను స్త్రీ సర్పములకు సౌఖ్యము కలిగించుము (కృష్ణాలింగన సౌఖ్యమును కలుగ జేయుమని భావము).

మన్దార! తావకసుమం శిరసి స్థితం నః
పూజానిదర్శన మితః కిము మాననీయ?
బృన్దావనేఽత్ర కితవ స్సహి కుత్ర లీన
స్తద్దర్శయ భ్రమర రాజి విలోకనైర్వా. (13)

ఓ మన్దార వృక్షమా! నీ పుష్పమును మా శిరస్సుననుంచితిమి. నిన్ను పూజింతుమన్న దానికింత కన్న నిదర్శనమేమి కావలయును? కాన, ఓ పూజ్యుడా! ఈ బృందావనమున, ఆ తుంటరి కృష్ణుడెచ్చట దాగెనో చూపుము. నీ పూల తుమ్మెదల పంక్తులను చూపులతోనైనను సూచింపుము. అది చాలును. (అట్లు చేసిన, నీవు చూపినట్లు కృష్ణున కును తెలియకుండునని భావము).

అశోక! శోకం న నిరస్యసీవ నో
హరిం వినిర్దిశ్య సమత్వ శఙ్కయా
అథాపి సామ్యం తవ నః ప్రపద్యతే
ప్రఫుల్ల పుష్పైరుణ! రోషలోహితాః. (14)

ఓ అశోక వృక్షమా! హరిని చూపి మా శోకము పోయిన మేమును అశోకులమై నీతో సమానముగనగుదుమన్న భయముతో హరిని చూపకున్నావు. ఇప్పుడైనను నీతో సమానులమే. నీవు నీ పూలతో ఎఱ్ఱగ

నున్నావు. మేము కోపముచే నెఱ్ఱగనున్నాము. (సామ్యమును ఎటూ తప్పించుకొలేవు గాన హరిని చూపి పుణ్యము కట్టుకొనుమని భావము).

కాయేన వాచా పిక! తత్సమోఽపి
విశిష్యసే త్వం మనసా తు కృష్ణాత్
త్వం పోషకోత్సారిత ఏవ యాత
స్త్యక్త్వా స్వయం నో మధురాం యయౌ సః. (15)

శరీరము రంగు చేతను, మధురవాక్కు చేతను, ఓ కోకిలా! నీవు కృష్ణునితో సమానమైనను, నీ మనస్సు మాత్రము కృష్ణుని మనస్సు కన్నను చాల గొప్పది. ఏలనన, నిన్ను పెంచినవారు (కాకులు) నిన్ను తరిమివేయగా నీవు వారిని త్యజించియున్నావు. కానీ, కృష్ణుడు తాను పెరిగిన ఈ గొల్లపల్లెను స్వయముగ తనే త్యజించిపోయెను గదా. ( ఆ బుద్ధి నీకు రాలేదు కాన గొప్పదానివే అని భావము).

వల్లవక్షత్రశాఖాభ్యాం కృష్ణ! సార స్తవాకలి
శాఖాశృఙ్గయుగాటోపః కృష్ణసారోఽద్యలక్ష్యతే. (16)

ఓ కృష్ణా ! గోపాలురు, క్షత్రియులునగు రెండు వంశములు నీకు ఉన్నవని తెలిసినది. కాన, శాఖలు గల రెండు కొమ్ములు గల కృష్ణ సారము యీ రోజు గంతులు వేయుచున్నది !

నామార్థాభ్యాం సమఃకృష్ణో మాయినాఽయ మమాయికః
నామార్థ విపరీతేన తేనాక్రూరేణ నీయతే. (17)

కృష్ణుడును పేరుకు తగినట్లు అర్థము కూడ ఉన్నది ( ఏలనన నల్లని వాడు కాన) కాన అమాయకుడు. అక్రూరుడట్లు కాదు. పేరు అక్రూరుడైనను కృష్ణుని తీసుకుపోవుటయను క్రూర కార్యమును చేయువాడు. కాన అక్రూరుడు మాయికుడు. అందువలననే, మాయకుడైన అక్రూరుడు, అమాయకుడైన కృష్ణుని తీసుకుపోవు చున్నాడు.

**దివే దివే భస్మలలాటరేఖా**
**రుద్రాభిషేకప్రయతా వయం హి**
**అస్మాకమన్తః కరణం తు మగ్నం**
**క్షణక్షణం మౌళిమయూరపిఞ్ఛే.** (18)

ప్రతిదినమును మేము భస్మరేఖలను ఫాలమునందున ధరించి, రుద్రాభిషేకము చేయు పవిత్ర కర్మగల వారము గదా. అయినను, మా మనస్సు ప్రతి క్షణము, తలపై నెమలి కన్ను గలవానియందే మగ్నమైనది.

స్ఫురత్ప్రవాళాధర వేణునాదా
న్మయూర పిఞ్ఛంమకుటేదధానాత్
కృష్ణావతారా దపరం సఖే! కిం
విలోకనీయం చ విచిన్త నీయమ్ ? (19)

మెరయుచున్న చిగురుటాకుల వంటి పెదవులయందు వేణు నాదము కలవాడును, నెమలి పింఛమును కిరీటము పై ధరించిన వాడును, అగు, కృష్ణావతారము కన్న వేరు చూడవలసినది కానీ చింతించవలసినది కానీ ఏమున్నది ? మిత్రమా ! చెప్పుము.

మయ్యస్య తవ కారుణ్య - పారావారస్య సర్వతః
కః పారో వద కో హేతు రితి ప్రశ్నజితో భవాన్ (20)

నాయందు ప్రసరించుచున్న నీయీ కారుణ్య సముద్రమునకు కారణమేమి? గట్టు ఏమి? - ఈ ప్రశ్నలకు నీవు సమాధానము నీయలేవు కాన నాచే జయించబడితివి. (అపార - అకారణ కరుణా సముద్రమని భావము).

అతారయస్స్వస్తనికాం కరాభ్యా
మరత్ని మాత్రా మయి బాలకృష్ణమ్
జానాసి వా నన్ద! ఫలం భవాబ్ధిం
త్వం తార్యసే తస్య దృగఞ్చలేన. (21)

ఓ నందుడా! ఒక మూరవెడల్పు గల కాలువను, బాలకృష్ణుని దాటించితివి గదా! దాని ఫలమేమి నీకు తెలియునా? ఆ బాలుని కనుచూపు కొసమాత్రము చేతనే సంసార సముద్రమును దాటుచున్నావు.

గోపాల! త్వాం పాలయన్తీ యశోదా
గోవిన్ద! త్వాం నన్దయ న్నేష నన్దః
సంసారాబ్ధిం తౌ త్వయా తారితౌ య
న్మాతా తాతః పాలితా నన్దితశ్చ. (22)

గోపాలా! నిన్ను యశోద పోషించి పాలించినందునకును, నందుడు నిన్ను ఆడించి సంతోషింపచేసినందునకును, వారు ఇరువురును సంసార సముద్రమును దాటింపబడి నీచే పాలింపబడి సంతోషింపబడిరి.

ఆకమ్ప్రి బర్హః కరలోల వేణు
స్సాయన్తనే గోకుల పృష్ఠదృశ్యః
ముహుర్ముహు ర్మోహయతి ష్లవన్మే
గోపాల బాలః కలానాశిలాసు (23)

చలించు నెమలి పింఛముతో, చేతిలోని వేణువునూపుచు, సాయంకాలమునందు గోకులము వెనుక కనిపించుచున్న గోపాల బాలుడు నా చూపులను శిలలయందు గంతులు వేయుచు నన్ను మోహింపచేయుచున్నాడు.

"కింకృష్ణ! తావకగృహం విదితం న? యస్మా
దన్యాలయా న్ప్రతిదినం విశసి ప్రమాదాత్"
"హుం హుం" "కిమిత్యపి సతీ రయసే వరా శ్శో్వ
"హుం హుం", గృహంహిగృహిణీతి నచ స్స్మయాయ. (24)

" ఓ కృష్ణా ! నీ ఇల్లు నీకు గుర్తులేదా ? ప్రతిరోజూ, ఇతరుల ఇండ్లలోనికి పోవుచున్నావు". "అవును అవును" " ఓహో ! అట్లు అగుచో రేపు నీ భార్య కూడ నీకు గుర్తు ఉండక, పర భార్యల వద్దకు పోవుట చేయుదువా ?" "అవును. అవును గృహిణి గృహమే కదా. కావున పరగృహముల వంటివే గదా పరగృహిణులు" అని గోపికకు సమాధానము నిచ్చి ఆశ్చర్యమును కృష్ణుడు కలిగించెను.

కృష్ణేతి కృష్ణా కురుభి స్సభాయాం
చక్రన్ద చీరే పరికృష్యమాణే
విలోక్య భామా చ విలోకమానం
గోవిన్ద మాన్దోళిత లోచనాభ్యామ్. (25)

" ఓ కృష్ణా" అని కేకలు పెట్టుచు, చీరెలాగ బడుచుండగ, కృష్ణ (ద్రౌపతి) సభలో మొర పెట్టెను. వెంటనే, వ్యాకులము చెందిన కన్నులతో చూచుచున్న గోవిందుని చూచి కారణము తెలియక, సత్యభామయు, ఆందోళనముతో కేకలు పెట్టుచుండెను.

యమునాం వసుదేవ ! నీలతోయాం
నలినాక్షం యదతారయ స్స్వమూర్ధ్ని
ఫలమస్య రహస్య కర్మణస్తే
భవితా నీలమహోబ్ధి తారణం తత్. (26)

ఓ వసుదేవుడా ! నీలజలముగల యమునా నదిని, యీ నలినాక్షుని దాటించుచున్నావు గదా. ఈ రహస్య కర్మమునకు నీవు ఫలమును భవించవలసియున్నది. ఆ ఫలమేమనగా నీలమైన (కలుషము గల) సంసార సముద్రమును నీవును ఇట్లే దాటింపబడుదువు. (ఎంత రహస్య కర్మమునకును ఫలము తప్పదని భావము).

**భవాబ్ధి మబ్ధిం భక్తస్తే భావిబ్రహ్మ కపిః పురా**
**తారితో నకుతోఽప్యేకం కవిబ్రహ్మహ మచ్యుత !** (27)

ఓ అచ్యుతా ! ముందు ఎప్పుడో బ్రహ్మ కాబోవు ఒక కపిని సముద్రమును, సంసార సముద్రమును, దాటించితివి గదా. ఈ కవిబ్రహ్మను ఆ రెండు సముద్రములలోనొక దానినైనను దాటించక పోయినందుకు కారణమేమి ?

అప్రకాశ్యోఽసి సర్వేషా మవిద్యాఽఽలోక జీవినామ్
అన్ధకారప్రతీకారార్థం కృష్ణవర్ణో భవాన్నకిమ్ ? (28)

చీకటిలోనున్న వస్తువు కనపడదు. అందరును అవిద్య దృష్టియందు కలవారే కావున పరమాత్మ ఎవరికిని కనపడదు. ఈ భావమునకు ప్రతీకగ నీవు కనపడని వాడవు కాన చీకటి రంగును కలియున్నావు గదా ?

అఙ్గుష్ఠం పురుషం హ్యహంమతిరియం సాతర్జనీ త్ర్యఙ్గులీ
త్రైగుణ్యప్రకృతిం విహాయ మిళితా తే జ్ఞానముద్రా కరే
వేత్రం చేన్ద్రియవృత్తి ధేను విషయగ్రాసాశన ప్రేరకం
ధత్సే చాన్యకరే సమం కరయుగే ముక్తిశ్చ బన్ధశ్చ తే. (29)

అంగుష్ఠమే పరమాత్మ. చూపుడువేలు అహంకారము. ఈ అహంకారము వేలు మిగిలిన మూడువేళ్ళు అను త్రిగుణములను వదలి పరమాత్మతో కలియుటయే జ్ఞానముద్రకు అర్థము. ఆ జ్ఞానముద్రను ఒక చేతితో చూపుచు మోక్షమును నీ ఒక చేతియందుడుటను సూచించుచున్నావు. రెండవచేతిలో, ఇంద్రియములను ధేనువులను, విషయములను గడ్డిని తినిపించుటకు ప్రేరేపించు దండమును (మాయను) ఉంచుకొనియున్నావు. కాన మరియొక చేతిలో బంధమునుంచుకొనుటను సూచించుచున్నావు. (మోక్షమును, బంధమును రెండును కల్పించుటకు సమర్థుడవని భావము.)

నీలోత్పల శ్యామఘనోఽసి బన్ధే
త్వచ్చాతకోఽహం రస వర్షదస్త్వమ్

బన్ధః ప్రియో మే ప్రియ! జీవమోక్షా
త్త్వం సచ్చిదానన్ద ఘనోఽస్మి యత్ర. (30)

సంసారబంధమునందు నీవు రసమును వర్షించు నీలోత్పల శ్యామల మేఘము. నేను ఆ రసమును గ్రోలు నీ చాతక పక్షిని. కాన, నాకు ఓ ప్రియ కృష్ణా! జీవుని ముక్తియను మోక్షము కన్నను నాకు ఈ సంసార బంధమే ప్రియము. మోక్షమునందు ఆ సచ్చిదానంద ఘనమును నేను అగుటకన్న నిదియే బాగున్నది. (అద్వైత సాయుజ్యము కన్నను భక్తి గొప్పది అని భావము)

అద్వైతమేవ యది సేవక సేవ్యభావో
నశ్యత్యయం రసమయో మమతే చ మధ్యే
సాయుజ్యసర్వ మధునైవ న దేహి ధీ ర్మే
స్వామిన్! కుచేల కరుణాక్షణ రుక్మిణీవ. (31)

అద్వైత సాయుజ్యమునందు సేవించబడు - సేవించుట అను ద్వైత భావము మన ఇరువురి మధ్య నశించుచున్నది. అది ఎంతో రసవత్తర మైనది. కాన, ఓ స్వామీ! అద్వైత సాయుజ్యమను పూర్ణముక్తినిప్పుడే మొత్తమును నాకీయవలదు. నా బుద్ధియను రుక్మిణి ముక్తి మొత్తమును ఈ కుచేలునకు నిచ్చివేయకుండగ నిన్ను ఆపుచున్నది. (కుచేలునికి దాన మిచ్చునపుడు మూడవ పిడికిలి అటుకులను తినకుండ రుక్మిణీ దేవి ఆపినట్లు పూర్ణముక్తి నీయవలదిని నా బుద్ధి నిన్ను కోరుచున్నది యని భావము.

పటేన బధ్వా ఘటమభ్రపద్మా
న్యుద్ధూయ పద్మాక్ష ముపాసతే యే
తేషాం యమః పూర్ణఘటః పటేన
వైకుణ్ఠమార్గం పిదధాతి భక్త్యా. (32)

ఘటమును పటముతో బంధించి, ఆకాశ కమలములనవతల పారవేసి, కమలాక్షుని సేవించిన వారికి (తర్క చర్చలను త్యజించి విష్ణు

భజన సేయువారికి అని భావము. తర్కములో ఘట,పట, గగనార విందములు వచ్చును), పూర్ణ ఘటముతో యముడు ఎదురుగ వచ్చి, మెత్తని పటముతో వైకుంఠ మార్గమును కప్పి భక్తితో సేవించును. (పూజ్యులు వచ్చునప్పుడు మార్గమును మెత్తని కంబళితో కప్పి దానిపై నడచునట్లు చేయుదురు).

''మాత! ర్మేబలరామ సోదరకరోత్క్షిప్తం రజోదృశ్యతాం
మౌలా'' ''వమ్బ! నఖక్షతంకలయమే కృష్ణేన గణ్డే కృతమ్''
''మాంక్షీరాదపసార్యచోద్ధరసి'' ''మాం వక్రేతి నిన్దస్యయా''
త్యేవం వర్ధిత విష్ణు శేషకలహో నిశ్శేష తోషాయ వః (33)

'' అమ్మా! అన్నయ్య బలరాముడు చేతితో నా నెత్తి పై పోసిన దుమ్మును చూడుము'' ''అమ్మా ! కృష్ణుడు నా బుగ్గపై గిల్లినాడు చూడుము'' ''నన్ను పాలనుండి దూరముగ నెట్టి పైకి ఎత్తియుంటివి గదా! ''(పాలసముద్రము నుండి శేషుడు పైకి ఎత్తుట). ''మరి నన్ను వంకరవాడా ! అని ఏల తిట్టితివి (శేషుడు పాము కాన వంకరగ పోవును గదా)'' ఈ విధముగ విష్ణువు - ఆదిశేషుల యొక్క పెరిగినకలహము, మీకు అపార సంతోషమును కలిగించు గాక !

సర్వాధిపస్య కలయాపి తవాగ్రజస్య
త్వత్సఙ్గజాతనటనం శయనాయితస్య!
త్వం కాళియేన వివశ స్సచ సర్పసర్ప
సర్పస్స ఇత్యతిభయస్ఫురణ స్తటస్థః (34)

నీయన్నయగు బలరాముడు సర్వాధిపతియైనను, నీకు శయ్యగ నుండిన కారణముగ, నీ సంగము వలన పొందిన నటనమును చూడుము. నీ అగ్ర జాడని, నీ నటనముకన్న పెచ్చు నటనము వలన నిరూపించు చున్నాడు. నీవు కాళీయుని చేత వివశుడవైనట్లు నటించుచుండగ, ఆ సర్పరాజా బలరాముడు కాళియ సర్పమును చూచి ''అయ్యో ! పాము పాము పాము'' అనుచు భయముతో తటము పైనుండి కంపించు చున్నాడు. (సర్వాధిపతి సర్పమునకు భయపడుట మిక్కిలి ఆశ్చర్యకర మైన నటనమని భావము).

నవనీతం తక్రభాణ్డే నిధ్యాయ వికసత్యయమ్
పూర్ణేన్దుం శరదాకాశే విలోక్యేవ నవోత్పలమ్. (35)

మజ్జిగ కుండలో వెన్నముద్దను చూచి వికసించుచున్న కృష్ణుడు శరత్కాల ధవలమగు ఆకాశమున పూర్ణచంద్ర బింబమును చూచి వికసించు కొత్త కలువ పూవు వలె నున్నాడు.

వజ్రబాల! రహస్యంతే, కర్ణవాచ్య మితో వ్రజ
అద్వైత పక్షం గచ్ఛామి, నకుర్యాశ్చే ద్దయాం మయి. (36)

ఓ గోపాలబాలా! నీకు చెవిలోనొక రహస్యమును చెప్పెదను. ఇటురమ్ము. నాయందు దయను చూపవేని, అద్వైతమతపక్షములో చేరెదను సుమా! (అద్వైతులు కార్యబ్రహ్మ నామరూపములను మిథ్యయందురు గాన సగుణ బ్రహ్మమునకు ప్రతి పక్షము. ప్రతి పక్షములో చేరుదనని బెదరించుట).

ఊర్ధ్వత్రి పుణ్డ్ర తిలకా వయ మత్ర కాశ్యా
మృజ్వాయతో ఽసి కలితో నను లిఙ్గరూపః
తిర్యక్ఛయశ్చ స తథైవ విభూతి ఫాలా
శ్రీరఙ్గ పుర్యపి వయం కలహః కుతో వః? (37)

కాశియందు పరమాత్మ నిలువుగ లింగరూపమున కనవడినాడు కాన నిలువుగ ఊర్ధ్వత్రి పుండ్ర తిలకమును పెట్టితిమి. శ్రీ రంగ పట్టణమునందు ఆ పరమాత్మయే అడ్డముగ శయనించి కనపడినాడు కావున అడ్డముగ విభూతి రేఖలను పెట్టుకున్నాము. ఎందుకు మీరు నాతో ప్రతి స్థలమునందున కలహించుచున్నారు.

పక్షం త్వం నీలకణ్ఠస్య శిరసా ధృతవానసి
పఞ్చాక్షర్యా తతో ధ్యాయే దష్టాక్షర్యధిదైవతమ్ (38)

నీలకంఠ పక్షమును (శివపక్షము / నెమలి కన్ను) శిరస్సున పెట్టుకున్నావు గాన అష్టాక్షరీ దేవతయగు నిన్ను పంచాక్షరీ మంత్రము చేత (శివమంత్రము చేత) ధ్యానింప వలయును.

అన్యోన్యసఙ్క్రమిత మాయుధమేవఫాలే
కిం వా న వక్తి శివకేశవయోర భేదమ్ ?
కింనాగ్ని దీధితి సుదర్శన మక్షిచక్రమ్ ?
ఊర్ధ్వత్రిపుణ్డ్ర తిలకం న చకింత్రిశూలమ్ ? (39)

శివకేశవులు ఒకరి ఆయుధములను మరియొకరు తమ తమ నుదుటిపైన ధరించియున్నారు. ఇది వారి అభేదమును చెప్పదా ? విష్ణువు నుదుటిపైనున్న ఊర్ధ్వత్రిపుండ్రము శివుని త్రిశూలము కాదా ? శివుని నుదుటిపైనున్న అగ్నిప్రకాశమానమగు మూడవ నేత్రము విష్ణువు యొక్క సుదర్శన చక్రము కాదా ?

అయి కౌస్తుభకణ్ఠ ! కాళికేశ !
కమలావల్లభ ! కాలకూటకణ్ఠ !
యువయో స్సమవాయ బన్ధసన్ధి
స్స హి లోకక్షయ విశ్వరూపధారీ. (40)

ఓ కౌస్తుభ కంఠా ! ఓ కాళీపతీ ! ఓ కమలా వల్లభా! ఓ కాలకూట కంఠా! మీ ఇరువురి సమవాయ సంబంధ రూపమైన బంధ సంధియే లోకస్థితికారుడయ్యును లోకములను క్షయింపజేయు విశ్వరూపధారియగు కృష్ణుడు.

విధివిష్ణుశివస్త్రిధా విభిన్నః
క ఇతిప్రశ్న నిరూపణాయ నూనమ్
ఉదితస్థితిలీన విశ్వరూపా
దవతీర్ణ స్స తురీయ వాసుదేవః (41)

ఏ ఆదిపురుషుడు, బ్రహ్మ, విష్ణు, శివులైన త్రిమూర్తులుగ భిన్నమయ్యెనను ప్రశ్నకు సమాధానమును నిరూపించుటకు, విశ్వమే అగు విశ్వరూపమును పుట్టించి బ్రహ్మగను, ధరించి విష్ణువుగను, ఉపసంహరించి శివునిగను నిరూపించి, త్రిమూర్తులకు మూలమూర్తి తానేనని ప్రదర్శించిన తురీయుడే శ్రీ వాసుదేవుడు.

అథవా స విధి స్సృజ న్జగద్ధి
స వహ న్విష్ణురనన్య విశ్వరూపమ్
స శివో౽ప్యుపసంహర న్నభిన్న
స్స హి మూర్తిత్రయనామ వాసుదేవః (42)

మరియొక విధముగ చెప్పవచ్చును. విశ్వమును సృష్టించునపుడు యీ కృష్ణుడే బ్రహ్మ. విశ్వమును ధరించినపుడు యీ కృష్ణుడే విష్ణువు. విశ్వమునుపసంహరించినపుడు యీ కృష్ణుడే శివుడు. అభిన్నుడైన యీ కృష్ణుడే త్రిమూర్తులను మూడు నామధేయములను కలిగియున్నాడు.

సహిభిన్నో౽ప్య భిన్నశ్చ లోకదృష్టాన్త దూరగః
ఊహ్యానూహ్యానిసాధ్యాని తస్య శక్త్యా హి మాయయా (43)

ఈ కృష్ణుడు త్రిమూర్తులుగా భిన్నుడయ్యును అభిన్నుడే అగుచున్నాడు. దీనిని చెప్పుటకు లోకమున ఉపమానము లేదు (మాయా శక్తిలేని కేవల ప్రకృతి భాగ వస్తువు మాయకి ఉపమానములేదు). ఆయన మాయాశక్తికి ఊహ్యములు అనూహ్యములు నన్నియును సాధ్యములే.

జన్మాద్యస్య యతః కిలేతి కథితం వేదేన మూల ప్రభో
ర్ముఖ్యం లక్షణ మేతదేవ పరమ బ్రహ్మప్రమాణస్య హి
విశ్వస్య స్థితి మూహయామ్యపి జనిధ్వంసౌ న తౌ దర్శితౌ
తస్మిన్నేవ హి విశ్వరూపముదితం దృష్టం క్షణం చాహృతమ్ (44)

మూలవిరాట్టు ప్రభువు అగు పరమబ్రహ్మమునకు ప్రమాణము ముఖ్యలక్షణము "దేనినుండి యీ విశ్వము పుట్టుచున్నదో, దేనిచేత యీ విశ్వము ధరించబడుచున్నదో, దేనియందు విశ్వము లీనమగుచున్నదో" అని శ్రుతిచేతను (బ్రహ్మసూత్రము చేతను) చెప్పబడినది. ఈ జగత్తు ఒక ఆధారముపై ఆధారపడి ఉన్నది. అని విశ్వమును ధరించు స్థితిని మీచేత నూహింపచేయగలను కానీ విశ్వముయొక్క పుట్టుక, ఉపసంహారములను ప్రదర్శింప చేయలేను. ఈ మూడు స్థితులను ముఖ్య లక్షణము ఆ ఒక్క శ్రీకృష్ణుని యందే కనపడినది. విశ్వరూపమగు

విశ్వము ఆయన యందు పుట్టి, ధరింపబడి ప్రదర్శింపబడి, ఉపసంహరింప బడినది. (కాన మూల లక్షణము లక్ష్యమునందున్నది కాన శ్రీకృష్ణుడే పరబ్రహ్మమని భావము.)

స ఏవముక్తో మరణా త్పురః పరం
తదన్తి మం జన్మ చ తస్య నిశ్చిను
య ఏవ యస్మి న్నవ పిఞ్ఛ శేఖరం
త్రిమూర్తి మూలం స్మరతి క్షణక్షణమ్. (45)

ఎవడు త్రిమూర్తులకు మూలమైనట్టి, కొత్త నెమలి పింఛమును తలపైగల వానిని ప్రతి క్షణము ఏ జన్మయందు స్మరించునో, అతడు మరణమునకు ముందు వెనుకలయందు ముక్తుడు. అతడికి ఆ జన్మ చివరి జన్మయని నిశ్చయించుము.

స ధర్మరక్షా సచ జారచోర
స్తమాశ్రిత స్సద్గుణ దుర్గుణౌఘః
ఆధారహేతు స్త్రి గుణాత్మికాయా
స్స ఏవసృష్టేః పరిపూర్ణ ఏకః. (46)

అతడే ధర్మమును రక్షించువాడు. అతడే జారుడు చోరుడు. అతడియందే సద్గుణదుర్గుణములన్నియు ఆశ్రయించి ఉన్నవి. త్రిగుణములతో గూడిన సర్వసృష్టికిని అతడే ఆధారము. (కావుననే త్రిగుణములన్నియునతనియందు కనపడుచున్నవి). కారణము కూడా నగుచున్నాడు. అతడొక్కడే పరిపూర్ణుడు.

శివధ్యానై ర్విష్ణు స్మరణమభవ ద్విష్ణు మననై
శ్శివాసక్తి శ్శైవం చిరమపి తయోః కేలిరచలత్
అధాహం వ్యాఘూర్ణవ్యథిత నయనో రోదిమితదా
తయోరైక్యం కస్మింశ్చిదపి కలితం పిఞ్ఛమకుటే. (47)

శివధ్యానములు చేయుచుండగ, విష్ణు స్మరణము కలిగెను. విష్ణు మననముల చేత శివాసక్తి కలిగెను. ఈ విధముగ వారి ఇరువరి మధ్య చాలా కాలము క్రీడ జరిగెను. ఇట్లు అటునిటు తిరుగుచు, కన్నులు బాధతో గిరగిర తిరుగుచుండగ, నేడ్చితిని. అప్పుడు ఆ శివ విష్ణువులిరువురును ఒకానొక మయూర పింఛ కిరీటము కలవానియందు కలసి అంతర్ధానము చెందిరి.

శైవవైష్ణవయో ర్మామా కలహఃకలకణ్ఠయోః
స్వదేవ స్తుతి పుణ్యోక్తి పరద్వేషాఘకాలయోః (48)

తమతమ దేవుని స్తుతించు పుణ్యోక్తి మాధుర్యము కలవారును, ఇతర దేవనింద చేయు పాప వాక్య కలుషకాలవర్ణము కలవారును అగు, శైవ, వైష్ణవులను కోకిలల మధ్య కలహము వద్దు.

శ్రీవాసుదేవ తత్త్వస్య సకారణ నిరూపణాత్
నిశ్చయజ్ఞాన భక్తస్య మోక్షస్సాక్షా న్న సంశయః (49)

శ్రీ వాసుదేవుని తత్త్వమీ విధముగ కారణ సహితముగ నిరూపింప బడిన యీ జ్ఞానమునందు నిశ్చయముగ గలిగి, భక్తుడగు వానికి సాక్షాన్మోక్షము కలుగుగును. నిస్సంశయము.

వయంవారణసీయాత్రా – మధ్యే బృన్దావనంగతాః
కృష్ణమేఘంయదాలోక్య నీలకణ్ఠో౽పినృత్యతి (50)

మేము కాశీయాత్రకు బయలుదేరి, దారిలో బృందావనము వైపునకు తిరిగితిమి. ఏలనన దారిలో మాకు ఒక దృశ్యము కనవడినది. కృష్ణమేఘమును చూచి నీలకంఠుడును (శివుడు / నెమలి) నృత్యము చేయుచున్నాడు.

వామదేవ మహంవన్దే వాసుదేవం నమామి యత్
స్తూయతే సవితా సాన్ధ్య స్సాయం ప్రాత స్స ఏవ హి. (51)

వాసుదేవుని నమస్కరించుచున్నాను గాన, వామదేవుని(శివుని) నమస్కరించినట్లే యగును. ప్రాతఃకాల, సాయంకాల సంధ్యా వందనము లందు రెండు విభిన్న మంత్రములతోను ఆ ఒక్క సూర్యుడే ఉపాసింప బడుచున్నాడు గదా. (కావున వామదేవ వాసుదేవులొక్కరేయని తాత్పర్యము).





శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ కృష్ణ భాగవతమ్

## సప్తమ దళమ్

వేణునాద మధువాఙ్మయేన మే
వేణునామకకవేః ప్రతి క్షణమ్
గీయతాం స మధుసూదనో మధౌ
యేన వేణు నినదేన గీయతే. (1)

ఎవని మధురవేణు నాదము వసంతకాలమున గానము చేయుచున్నదో, అట్టి మధుసూదనుడు వేణువను పేరుగల నాయొక్క వేణునాదము వలె మధురమైన వాఙ్మయము చేత ప్రతిక్షణము స్తుతింపబడు గాక.

కరోషి కరుణాం కృష్ణ! మహాపాపిని మయ్యపి
యత్తచ్చారు యశశ్చన్ద్రే కృష్ణసారాయతే తవ. (2)

ఓ కృష్ణా ! మహాపాపియగు నాయందు గూడ కరుణను చూపించు చున్నావు. ఈ నీ సుందరమైన పని, నీ కీర్తియను చంద్రుని యందు కృష్ణసారము వలె అందముగనే వుండును.

లీలాగతిస్పన్ది విలాసమూలం
పిఞ్ఛం మణిస్వర్ణ కిరీట బద్ధమ్
ఆలోక్య దూతాయ దదే హృదేవ
దూరాత్కురుస్త్రీభి రనఙ్గ రాజ్యమ్. (3)

లీలగానడుచుచుండగ, స్వర్ణమణి కిరీటమునందు బద్ధమైది యును, విలాసములకు కారణమైనదియునగు నెమలి పింఛమును చూచి, పాండవ దూతయగు కృష్ణునికి, కురు స్త్రీలు మన్మథ రాజ్యమగు తమ హృదయమునే ఇచ్చిరి. (తమ భర్తలు రాజ్య భాగము నిచ్చుటకు సైతము

అంగీకరింపకపోయినను, తాము సంపూర్ణ హృదయరాజ్యమునే ఇచ్చిరి. శత్రు స్త్రీలకు సైతము మోహమును కలిగించు సుందరురుడని భావము).

శతమన్మథకోటి సున్దరాయ
వ్రజకన్యాహృదయాబ్ధిమన్దరాయ
యదువంశ పయోధి చన్ద్రరాయ
ప్రణతిః పాణ్డవ చిత్త మన్దిరాయ. (4)

నూరుకోట్ల మన్మధుల సౌందర్యము కలవాడును, గోపికల హృదయ సముద్రములను మందర పర్వతము వలె మధించువాడును, యదుకుల సాగరమున పుట్టిన చంద్రుడును, పాండవుల చిత్తమే మందిరముగ గలవాడునునగు వానికి ప్రణామము.

క్షీరాబ్ధి ప్రియదుహితు స్స్వయంవరస్ర
క్పాణిస్థా తరళసురై స్త్రైలోక్యతే తత్
పద్మాయా శ్చిర సమయా దపాఙ్గమాలా
పద్మాక్షే యదకలితా నివేశితైవ. (5)

పద్మయైన లక్ష్మి యొక్క కటాక్షమాల, చాలకాలము నుండియే పద్మాక్షునియందు సమర్పించబడినది. ఈ విషయమును చూడనివారైన దేవతలు, పాలసముద్రము యొక్క ప్రియ పుత్రికయగు లక్ష్మీదేవి యొక్క చేతులందున్న స్వయంవరమాల వైపు మాత్రమే సంభ్రమముతో చూచుచున్నారు! (విష్ణు సక్త లక్ష్మియని గ్రహించక, ఆ స్వయంవర మాలపైన చూపులనుంచి యున్నారని భావము).

ప్రసన్నయైవ హి దృశా కమలాక్షస్య కేవలమ్
జ్వాలయా జాయతే భస్మ మహాపాతకపఞ్జకమ్. (6)

కమలాక్షని యొక్క చూపు చాల ప్రసన్నముగ నుండును. అట్టి ఎఱ్ఱని కమలముల కాంతిగల చూపుయను జ్వాల చేతనే మహాపాపము లైదును భస్మమగును. (ప్రసన్న దృష్టికి, కమలాక్షుని అరుణకాంతి

సహజము కాన, క్రోధ దృష్టి అవసరము లేకయే పాపములు భస్మమగుట విశేషము).

అధిష్ఠానం సత్త్వం సితమపి తమోవర్ణ వపుష
స్తవైత ద్ధౌతాంశు స్తవ హృదయవాసీ స హి శివః
అధిష్ఠానం శమ్భో స్తమ ఇతి వసస్యస్య హృదయే
నతర్క్యం వాం ద్వైతం యుగవదపి చాద్వైత మవతు. (7)

విష్ణువు యొక్క అధిష్ఠానగుణము సత్త్వము, కానీ తమోగుణ వర్ణమును కలిగియున్నాడు. అనగా తమోవర్ణ శరీరము గల విష్ణువునకు అధిష్ఠానము తెల్లని రంగు గల (తెల్లని సత్త్వము) శివుడు కాన శివుడు విష్ణుహృదయమందుండుట సిద్ధించును. అట్లే శివుని అధిష్ఠాన గుణము తమస్సు, కానీ సత్త్వగుణ వర్ణము కలిగియున్నాడు. అనగా సత్త్వ వర్ణ శరీరము గల శివునకు అధిష్ఠానము నల్లని రంగు గల (నల్లని తమస్సు) విష్ణువు శివుని హృదయమందుండుట సిద్ధించుచున్నది. కాన, మీ ఇరువురి ద్వైతము అదే సమయమున అద్వైతము, తర్కమునకు అందదు.

యాదవాయ యమునా జలకుమ్భం
పాదపానతపదాయ వహన్తీ
అధ్వని ధ్వనితకిఙ్కణికా కా
గోపికా చ న చకార వికారమ్ ? (8)

మార్గవృక్షమునందు క్రిందకు కాలుజాపి కూర్చున్న యాదవుని (కృష్ణుని) కొరకు, యమునా జలమును ఘటమున తెచ్చుకున్న ఏ గోపిక, మార్గమునందు కాలిగజ్జెలను స్పష్టముగ ధ్వనింప జేయుచు మన్మధ వికారమును చూపలేదు ? (కృష్ణాకర్షణము కొరకు చేయు నూపుర ధ్వని విలాస సుందరగమనమని భావము.)

మత్తానాం తాళ మద్యేన వంశవాద్యేన చ స్త్రియామ్
దణ్డఖణ్డ ధ్వనిక్రీడా తేన వ్రీడా చ వర్ధతే. (9)

తాటికల్లు త్రాగుట చేతను, వేణుగానము వినుట చేతను గోపికల యొక్క కోలాటము కర్రల యొక్క క్రీడాధ్వనియు, కృష్ణుడు చేయు చిలిపి చేష్టల వలన గోపికల సిగ్గుకూడ నంతకునంతకు ఎక్కువగు చున్నది.

ఘటం భినత్త్యేష జలావహానాం
స్నానే హరత్యేవ పటం కి మాసామ్ ?
ఘటం పటం పూర్వభవే వితర్క్య
న మోక్షమాపు ర్మునయో యతో౽మీ (10)

నీరు తెచ్చుకొను గోపికల ఘటములను పగులకొట్టుచున్నాడు. స్నానము చేయు గోపికల పటములను హరించుచున్నాడు. ఈ గోపికలు పూర్వజన్మమున ఘటపటములను తర్కించి తర్కించి ముక్తిని పొందలేదు. కావున, ఈ జన్మలో తిరిగి ఆ ఘట పటములతో (తర్క శాస్త్రముతో) సంబంధము వలదని ఇట్లు చేయుచున్నాడా ? (తర్కములో తరచుగ ఘటపటముల నుదహరింతురు).(గోపికలు పూర్వజన్మలో ఋషులు).

వల్లవస్య కథయామి కథం ను
మౌళిపిఞ్ఛ మకుటస్య విలాసమ్ ?
తం సహస్రగుణ షోడశ కన్యా
యాన్తి కో ను యువరాజ వివాహః ? (11)

నెమలి పింఛమును కిరీటమునందు గల యీ గొల్లవాని యొక్క విలాసము నేమని వర్ణించగలను ? భూమిలోనున్న పదునారువేల రాజకన్యలు యితడినే వరించుచున్నారు. ఇక భూమిలో ఏ యువరాజునకు వివాహము జరుగుటకు అవకాశమున్నది ? (రాజకుమారులకు కన్యయే చిక్కుటలేదని భావము).

ఆవాహయామి మురలీ మధుర స్వరామ్బుః
కల్లోల సాగర పరిప్లుత లోకజాలమ్

లీలావతార మతిసున్దరమద్య కఞ్చి
న్ముక్తావలీ మకుట చఞ్చల చారు పిఞ్ఛమ్. (12)

మురలి యొక్క మధుర స్వరమును జలకల్లోలములు గలగాన సాగరమునందు సమస్తలోకములను ముంచివేసినవాడును, ముత్యముల హారములతో నున్న కిరీటమునందు నెమలి పింఛము కలవాడును, అతి సుందరుడునగు నొక లీలావతారమును ఇప్పుడు ఆవాహనము చేయుచున్నాను.

శ్రవణ కనక భూషా నద్ధ మాణిక్యరోచి
స్స్ఫురదరుణ కపోలాలోల కన్యా సహస్రమ్
తిలకుసుమ సుగన్ధి శ్వాస నాసాభిరామం
ముఖకువలయమేకం రమ్య మారాధయామః (13)

చెవులందు బంగారు కుండలములందున్న ఎర్రని మాణిక్య కాంతులచే ప్రకాశించు ఎర్రని చెక్కిళ్ళయందు ఆసక్తమైన కన్యాసహస్రము కలదియు, సుగంధముతో గూడిన శ్వాసతో గూడిన నూగుపూవు వంటి సుందరమైన ముక్కు గలదియునగు నొక రమ్యమైన ముఖ కువలయము నారాధించుచున్నాము.

గగన మివ చ సన్ధ్యా కాన్తి మార్గం యదేకం
కుశవిలిఖిత మూర్ధ్వం కుఙ్కుమాఙ్కం చ ధత్తే
భ్రమరరుచిరవృన్తా న్కాక పక్షాం శ్చ పశ్చా
న్ముఖ కువలయమేకం ముగ్ధ మాలోకయామః. (14)

దర్భతో పైకి గీచిన కుంకుమరేఖను, నీలాకాశము బారుగ నేర్పడిన ఒకే సంధ్యాకాంతి మార్గమును ధరించినట్లు కలిగినదియును, వెనుక భాగమున తుమ్మెదలవలె మెరయు వలయములు గల గిరజాల జుట్టుగలదియునగు నొక ముగ్ధమైన ముఖమును చూచుచున్నాము.

నిరవధి రస వాగ్భిః క్షీరపానే కరేణ
చిబుక పియశోదా లాలయామాస యస్య
కరపిహిత విహాస క్షీర కన్యేక్షితం ఖా
న్ముఖకువలయమేకం రమ్య మారాధయామః (15)

అంతులేని వాత్సల్య రసముతో గూడిన వాక్కులతో పాలను త్రాగించు సమయమున దేని యొక్క గడ్డమును పట్టుకొని యశోద లాలించి పలికెనో, ఆ సమయమున ఆకాశమునుండి చూచుచున్న క్షీరాబ్ధి కన్యయగు లక్ష్మీదేవి (స్వామి వారు ఆ విధముగ బ్రతిమలాడించుకొనుట చూచి) పెద్దగ నవ్వురాగ దానిని చేతితో నడ్డము పెట్టుకొని ఆలోకించినది యునగునొక రమ్యమైన ముఖ కువలయము నారాధించుచున్నాము.

తిలమమలకపోలం యస్య ధత్తేఽవ్యవామం
ముకురమివ కరాబ్జ్యం కజ్జలాలబ్ధ్రియాయాః
మునిజనహృదయానా మేక కల్లోలకారి
ముఖకువలయమేకం ముగ్ధమాలోకయామః (16)

దేనియొక్క విమలమైన కుడిబుగ్గయందు పుట్టుమచ్చ, కాటుక పెట్టుకొను దానిచేతిలోని అద్దమునందు అంటుకొన్న కాటుక చుక్కవలె యున్నదో, మహర్షుల హృదయములను కలచి వేయుట ఏ ఒక్కటియే చేసినదో, అట్టి ఒక ముగ్ధమైన ముఖ కువలయమును చూచుచున్నాము.

మృదశన పరుషామ్బా తర్జితం సాశ్రు భీతం
వివృత మధర మధ్యే దర్శితాశేషలోకమ్
తరళ కణ పరాగైః పూరితం కర్ణికాయాం
ముఖకువలయమేకం రమ్యమారాధయామః (17)

'మట్టి తిన్నావు గదా' అను శంకతో తల్లి బెదిరించగ కన్నీటి భాష్పములతో, భయముతో ''తినలేదు'' అనుచు నోరు తెరచి సమస్త లోకములను నోటిలో చూపించినదియును, నోటిలో తిరుగుచున్న లోకములు తన మధ్య భాగమున తిరుగుచున్న పుప్పొడివలె నోటియందు

నిండియుండ, నొక రమ్యమైన ముఖ కువలయమును ఆరాధించు చున్నాము.

అపహరణ రయేణ క్షీరదధ్నా విలిప్తం
తరళనయన మమ్బా దర్శనా త్సంభ్రమేణ
హిమచయపరిణద్ధం లోల రోలమ్బయుగ్మం
ముఖకువలయమేకం ముగ్ధమాలోకయామః. (18)

దొంగిలించు సమయమున తొందరపాటు చేత పాలు పెరుగు అచట నచట నంటి యుండగ, తల్లిని చూచిన సంభ్రమము చేత కన్నులను త్రిప్పుచున్నదియును, అచటనచట మంచు అంటుకొనియుండగ తిరుగుచున్న రెండు తుమ్మెదలను కలిగియున్నట్టి ఒక ముగ్ధమైన ముఖ కువలయమును చూచుచున్నాము.

మధురమధుర నాదై ర్మన్ద ఫూత్కార గీతైః
కరకమలమురళ్యా రాసకేలిం విధాయ
అనిమిషకలనానాం ధారయా రాధికాయాం
ముఖకువలయమేకం రమ్యమారాధయామః. (19)

మెల్లగ నోటితో నూదుచు మధురమధురవేణు గానములను కరకమలమందున్న మురళితో చేయుచు, రాసక్రీడను జరుపుచు, రెప్పపాటు లేని చూపుల ధారతో రాధను చూచుచున్న నొక రమ్యమైన ముఖ కువలయమును ఆరాధించుచున్నాను.

గోవిన్ద మరవిన్దాక్షం మాధవం మధుసూదనమ్
గోపాలం గోపికా లోల మస్మదీయ ముపాస్మహే. (20)

అరవిందాక్షుడగు గోవిందుని, మధుసూదనుడగు మాధవుని, గోపికాలోలుడగు గోపాలుని, మావాడగు వానిని ఉపాసించుచున్నాము.

ఆషోఢోదయ బాలకోమల రసచ్ఛాయామ్బుద శ్యామలం
ప్రాతర్భిన్న సుగన్ధి పద్మముకుళ శ్రీలోచనార్చిర్ముఖమ్

శ్రీవత్సాఙ్కవిశాలవక్షస ముషస్తామ్రోష్ఠ భానుస్మితం
పుంసాం మోహన మాకలయ్య తమిమం కన్యా వరం కా స్మరేత్ ?

ఆషాఢ మాసమున బాలకోమల రసకాంతితోనున్న మేఘము వలె శ్యామల వర్ణము కలవాడును, ఉషఃకాలమున వికసించుచు సుగంధముతోనున్న కమలముకుళ నేత్రముల శోభాకాంతితోనున్న ముఖము కలవాడును, విశాల వక్షస్థలమున శ్రీవత్సమను పుట్టుమచ్చ గలవాడును, ఉదయకాల సంధ్యాసూర్యకాంతుల వంటి ఎర్రని పెదవిపై తెల్లని మందహాసము కలవాడును, పురుషులకును తనయందు మోహమును కలిగించువాడునగు ఆ యీ కృష్ణుని చూచి ఏ కన్య మరియొకని తలచును ?

కస్మాదిదం మత్తమయూర పిఞ్ఛం
మాణిక్య ముక్తా మకుటాన్త బద్ధమ్
ముకున్ద ! మన్దాఞ్చల చఞ్చలంతే
విలోక్య చక్షు శ్చిరనిశ్చలం మే ? (22)

ముకుందా ! మాణిక్యములను, ముత్యములతో పొదిగిన నీ కిరీటము కొన పై బంధింపబడినట్టిదియును, మెల్లగ చలించు కొసలు గలదియునగు, మదమయూర పింఛమును చూచి నా కన్నులు ఏల నిశ్చలములైనవి ?

శరీరస్యోపరిస్థానే పిఞ్ఛే మకుట గోచరే
విశ్వరూపస్య చైతన్యం సర్వసాక్షీవ లోచనమ్. (23)

నీ శరీరమునకు పైన కిరీటమునందున్న నెమలి పింఛము నందున్న కన్ను, విశ్వరూపమైన యీ విశ్వమునకు పైనుండి సర్వమును చూచుచున్న సర్వసాక్షియగు నేత్రము వలెనున్నది. (కృష్ణ శరీరము విశ్వరూపము).

నిర్వ్యాణ నిర్వాణ పరాయణానా
మానన్ద మాకన్ద రసాతురాణామ్
కారుణ్య తారుణ్యతయా వరేణ్య
శ్రీ వాసుదేవో నితరాం శరణ్యః (24)

చివరి సమయమునందు మోక్షమునందు నాసక్తి గలవారును, ఆనందమాకందరసము నందు ఆ తరులైన వారునగు వారికి కారుణ్యము, తారుణ్యము చేత శ్రేష్ఠుడగు శ్రీ వాసుదేవుడే అత్యంత శరణ్యుడు.

అద్య లోలుపతి మామకం మనో
ద్రష్టు మర్క్యవలయే దినోదయే
హేమపాత్ర పిహితం పరాత్పరం
శఙ్ఖచక్రభుజమబ్జలోచనమ్. (25)

ఈ రోజు ఉదయుకాలవమునందు సూర్యబింబవమున, హిరణ్యపాత్ర చేత దాచబడినవాడును, శంఖచక్రములను భుజములందు ధరించినవాడును, కమలలోచనుడగు, పరాత్పరుని చూచుటకు నా మనస్సు చాల ఆతురముగనున్నది.

ఆవర్జయత్యహహ! తావక మౌళి పిఞ్ఛం
నీలామ్బువాహతల మిన్ద్ర ధనుః పినద్ధమ్
కస్మా దహర్నిశ మిదం హృదయం నిశాయాం
బృన్దావన ప్లవన చఞ్చల మేక దృశ్యమ్. (26)

ఇంద్రధనస్సుతో గూడిన నీల మేఘతలమువలెనున్నదియు, బృందావనమున నీవు నృత్యములో నెగురుచుండగ చంచలమగునది యును, చూడవలసిన ఒకే ఒకటియగునదియునగు నీ తలపై నెమలి పింఛము నన్ను రాత్రింబగలునేల ఆకర్షించుచున్నది ?

వక్రత్వ ముక్తాం కురుషే యధా తాం
పటోలికాం గణ్డవ దత్ర కుబ్జామ్
శ్వవాల వక్రాం ధిషణాం తథా మే
కృత్వా తవ ఖ్యాపయ కృష్ణ! శక్తిమ్. (27)

పొట్లకాయకు రాయినికట్టి చక్కచేసినట్లు, కుబ్జయొక్క వంకరను తీసియున్నావు. కానీ, ఓ కృష్ణా ! కుక్కతోకవలె నిత్యము వంకరగనున్న నాబుద్ధిని సరిజేసి నీ శక్తిని నిరూపించుకొనుము.

చక్షుః కువలయాపీడం సజ్ఞాౘరే నగరస్త్రీయామ్
హన్తుం కువలయాపీడ స్త్వామేతి సమమత్సరీ. (28)

నగరసంచారము చేయుచున్నపుడు స్త్రీల యొక్క చక్షుః కువలయా పీడమగువానిని (నేత్రములను కలువపూలకు పీడను కలిగించు వానిని) నిన్ను, సమునియందు మాత్సర్యము వహించి కువలయా పీడమను గజము చంపుటకు వచ్చుచున్నది.

దయా చ శక్తిః కియతీ తవ ప్రభో!
నమత్సమః పాపకృదేవ విద్యతే
పురశ్చ పశ్చాత్తవ దర్శనా దహో!
నమత్సమః పావన ఏవ విద్యతే. (29)

ప్రభూ! నీయొక్క దయయు, శక్తియును ఎంతగొప్పదో కదా! ఏలనన, నీ దర్శనమునకు ముందు నాయంత పాపాత్ముడును లేడు. నీ దర్శనము తరువాత నాయంత పవిత్రుడును లేడు.

ఆస్తాం కోకిలకాకలీ కిల మరా వేరణ్డ వృక్షాయితా
సంసారే మధుమాసి మే మధుగిరా యేయం పురావర్ణితా
అస్మాభి ర్మధుసూదనస్య వచనాభావై రుదీర్ణాశ్రుభి
ర్గీతి స్సంప్రతి వేణునిస్వనసుధా బృన్దావనే శ్రూయతే. (30)

చెట్టులేని ఎడారి దేశమునందు ఆముదపు చెట్టు మహావృక్షముగ సంభావింపబడినట్లు, యీ సంసారమునందు, వసంతకాలమున, నా మధుర కవిత చేత వర్ణింపబడిన యీ కోకిల కాకలి, ఇక చాలు చాలును. మేము, ఇప్పుడు వాక్కులతో వర్ణించుటకు వీలుగాక, కన్నుల బాష్పములను రాల్చుచు, మధుసూదనుని వేణుగానామృతమును బృందావనమునందు వినుచున్నాము. (కృష్ణ వేణుగానము వినని పూర్వకాలమున కోకిల కలము మధురముగ నుండెను కానీ యిపుడు కాదని భావము).

అహం జాయే త్రయః పుత్రాః పుత్రీ సభ్యా హి పాలితాః
పాలకోఽస్య కుటమ్బస్య త్వమేవ కమలేక్షణః. (31)

నేను, దారాపుత్రీపుత్రులును గల యీ కుటుంబము అంతయు పాలితులగు సభ్యులమే (నేను పాలితుడనే కాని పాలకుడగు యజమానిని కానని భావము) ఈ కుటుంబమునకు పాలకుడవు కమలేక్షణుడవైన నీవే. (కుటుంబముతో ఆత్మను సమర్పణము చేసి, యజమానుడనను అహంకారమును వదలి శరణమునొందుట).

త్వద్దయా క్షీర సిన్ధోశ్చ మత్పాప లవణామ్బుధేః
న హేతు ర్న చ పారస్తి త్సమ స్సమ్భాష్యతా మయమ్. (32)

నీ దయయును పాలసముద్రమునకును, నా పాపమును ఉప్పునీటి సముద్రమునకును రెండింటికిని కారణము లేదు, పారమును లేదు. కాన, నేను నీతో సమానుడను. అందువలన సముడైన నాతో సంభాషించుట మర్యాద కాన సంభాషించుము.

దత్తం త్వయా హృన్నలినం జనన్యై
శివాయ చక్షుఃకమలం ప్రియాయ
పాదమ్బుజం మేతనయాయ శిష్టం
దానక్రియా రక్షిత పాణి పద్మమ్. (33)

తల్లియైన లక్ష్మీదేవికి నీ హృదయ కమలమునిచ్చియున్నావు. ప్రియుడైన శివునకు నేత్రకమలము నిచ్చియున్నావు. (మేరు పర్వతము నందు నారాయణుడు శివుని కొరకు తపస్సు చేసి, ప్రతి దినము సహస్ర కమలార్చనము చేయుచుండగ నొకనాడు ఒక కమలము తక్కువయైన ప్పుడు తన నేత్రకమలమును తీసి యిచ్చెనని ప్రసిద్ధి). నీ తనయుడనైన నాకు నీ పాదకమలము నిచ్చియున్నావు. ఇక, మిగిలిన పాణి కమలము, ఎవరికైనను దానము చేయుట కొరకు నుంచుకొన్నావు.

అనేకాసుర సంహారి భక్తకీర్తి ప్రదంభజే
వేణుగోపాల కృష్ణాఖ్యం జ్యోతిఃకిమపి సున్దరమ్. (34)

అనేక రాక్షసులను చంపియు, కీర్తిని భక్తులకిచ్చునట్టి (కౌరవుల చంపి పార్థునకు కీర్తి నిచ్చెను) వేణుగోపాల కృష్ణ నామధేయముగల, ఒకానొక సుందరమైన జ్యోతిని సేవించుచున్నాను.



శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ కృష్ణ భాగవతమ్

## అష్టమ దళమ్

అయి శరదుజ్జ్వల రాత్రి వివర్తన విభ్రమ నర్తన గోప వధూ
కిసలయమణ్డల చఞ్చల కుణ్డల చారుశిఖణ్డక వేణుకలమ్
చలయమునాజల వీచిఝుల‌ఝ్ఝల కిఙ్కిణికాకులలోలరవం
భజభజ పల్లవ కోమలముల్లసిత స్మిత వల్లవవంశ రసమ్ (1)

శరత్కాలకాంత రాత్రులయందు మెలిదిరుగుచు విభ్రమములతో నర్తించుచున్న గోప వధువులను పల్లవ మండలమున, కుండలములు కదలుచుండ, సుందరమైన నెమలిపింఛములతో వేణుకలమును చేయువాడును, యమునా నదియందు చలించు తరంగములతోబాటు ఝుల ఝుల మను కాలిపట్టా గజ్జెల యొక్క వ్యాకులమైన చలించు రవము గలవాడును, చిగురుటాకువలె కోమలమైన వాడును, చిరునవ్వుతో నున్న వల్లవ వంశముయొక్క రసమైన కృష్ణుని భజించుము భజించుము.

ఇహ యమునా సలిలేషు సమాగమ మర్మర బమ్భరమేకమహో!
కువలయ పుష్ప లతాకుల మిచ్ఛతి వాతచరచ్చర ముత్సురభి
ఇహ చ తమాలవనే తరుణీ తతిరేక హరిం మురలీ మధురమ్
భజ భజ...

ఇచట యమునా నదీ సలిలములందు వాయు చంచలమైన, కలువపూల తీగలకులము, సంగమము కొరకు ధ్వనించుచు తిరుగు నొకే ఒక తుమ్మెదను కోరుచున్నది. ఇచటనే తమాల వనమునందు మధుర మురళీరావమును చేయు హరిని గోప యువతి కులమును అట్లే కోరుచున్నది. చిగురుటాకు వలె...... (2)

వ్రజ యువతి వ్రజ చక్ర పరిక్రమ వక్రచలాలక నృత్యమయే
కిణుకిణునిస్స్వన చఞ్చలకాఞ్చన కఙ్కణ సఙ్కుల తాళలయమ్
మధుమధు వేణు మధుస్వన గీతి సురీతిభి రాతత రాసతతిమ్
భజ భజ...

వంకర తిరుగు ముంగురులు కల గోప యువతుల సమూహము చక్ర విధముగ తిరుగుచు నృత్యము చేయుచుండగ, కిణుకిణు స్వనములతో చలించు బంగారు కంకణముల సంకులమైన తాళలయ ధ్వని ప్రసరించుచుండగ, మధురమధుర వేణు మకరంద స్వనగీతముల యొక్క మంచి రీతులతో రాసక్రీడను విస్తరింపచేయు, చిగురుటాకు...

భ్రమరయమణ్డల ఖణ్డనకుణ్డల మణ్డనగణ్డ విహాసకలే
కరయుగ దణ్డ సమాయత ఖణ్డ పరస్పర చణ్డ విఘాతరవే
యువతి పిచణ్డ వలిత్రయ పిణ్డ కుచద్వయ కుణ్డ విలోల కరమ్
భజ భజ... (4)

చుట్టు తిరుగుచు, మధ్యలో నడ్డముగ పోయి మండలమును ఖండించుచు, కుండలములనలంకారముగ గల చెక్కిళ్ళయందు పెద్దగ నవ్వు కళ యుండగ, రెండు చేతులలో గల సమానమైన కర్ర ముక్కల కోలాట ధ్వని తీవ్రముగ నుండగ, గోప యువతుల ఉదరములందు వలి త్రయముతో గూడిన భాగములను, కుచఘటములను కరములతో స్పృశించు, చిగురుటాకు...

నిజలలనాకృత చిత్రలతాకుల చిత్రసురేశ ధనుర్ధరణా
వరుణ వినీల సితాసితపీత పిశఙ్గ హరిద్ద్యుతి పిష్టరుచి
పదలయ లఞ్ఛన లఞ్ఛిత శబ్ద విడమ్బర కావ్య కళా నిపుణమ్
భజ భజ... (5)

గోపకాంతలచే వేయబడిన చిత్రమైన తీగలతో నాకులమై చిత్రమైన ఇంద్రధనస్సు యొక్క అరుణ, నీల, తెలుపు, నలుపు, పసుపు, కాషాయ, పచ్చరంగుల పిండి ముగ్గుల కల భూమిపైన, పదముల గంతుల చేత, శబ్దాడంబరముగల కావ్యకళానిపుణుని దాటిన వాడుగను, చిగురుటాకు...

అధరసమీర సమీరిత వేణు నివారిత కోకిల కేళికలం
మకుట పరిస్ఫుర దఞ్చల చఞ్చల శక్రధనుశ్ఛవి బర్హదళమ్
కమల విలోచన కాన్తివికర్షిత ఘోషసతీజన మాన ధనమ్
భజ భజ... (6)

పెదవుల మీదుగ వచ్చిన గాలితో నూదుచున్న వేణుకలము చేత కోకిల కేళి కలమును నివారించినవాడును, కిరీటముపైన మెరయుచున్న చలించు కొసలుగల ఇంద్రధనస్సు కాంతిగల నెమలి పింఛమును గలవాడును, కమల నేత్రముల కాంతిచేత ఆకర్షింపబడిన గోపసతీ జనముల మానధనము కలవాడునగు, చిగురుటాకు...

ఉదయవిలమ్బిత కాన్తి విడమ్బిత హేమకలామ్బర కమ్పిపదం
లలితనవామ్బుద నాద విడమ్బర సమ్మితలమ్బిత హారరవమ్
వ్రయువతి బిమ్బ ఫలాధర చుమ్బిత చారు కదమ్బ సుమావయవం
భజ భజ... (7)

ఉదయకాలమున క్రిందకు వచ్చు సంధ్యా కాంతితో సమమగు బంగారురంగు గల పీతాంబరముతో చలించు పదములు కలవాడును, లలితమైన మేఘముయొక్క నాదాడంబరముతో సమమైన వ్రేలాడు హారముల ధ్వని కలవాడును, గోపయువతుల దొండపండువంటి పెదవుల చేత ముద్దు పెట్టుకొనబడిన సుందరమైన కడిమి పూవులవంటి అవయవముల కలవాడును చిగురుటాకు....

తవ కరుణా చరణస్య ఝులజ్ఝల నిస్వన నూపుర నృత్యవత
స్స్ఫురతటినీ యమునాం ప్రవిహాయ సమేతు మదీయమతిం మలినామ్
అసితకలాం చ సరస్వతి! నస్ఫుట రీతిమతీహ తదన్తరితే।
భజ భజ... (8)

ఝులఝుల ధ్వనికల కాలిపట్టాలతోగూడిన నృత్యము చేయుచున్ననీ పాదముయొక్క కరుణయను గంగ, అచ్చటనేయున్న యమునను వదలి, మలినమైన నల్లని నా బుద్ధియను యమునను

పొందుగాక ఈ గంగాయమునల మధ్య వ్యక్తము కాని రీతి (కవితారీతిప్రవాహము)తో నున్న ఓ నా కవితా సరస్వతీ నదీ ! చిగురుటాకు...

నారాయణేతి మరుతా క్వణితాఽపి వీణా
యస్యోచ్చరత్యనిశ మేవ గురో ! గురూణామ్
దేవర్షి నారద ! వదోషసి మూఢ బుద్ధే
స్స త్వం కథం మమ దృశాం పురతో మహాత్మన్ ? 9

ఓ గురువులకు గురువైన దేవర్షి నారదా ! గాలిచేత తీగెలు కదిలినను నీ చేతిలోని వీణ 'నారాయణా' అనియే సతతము పలుకును. ఈ ఉషఃకాలమున మూఢ బుద్ధియగు నా యొక్క చూపుల ముందు, ఓ మహాత్మా ! నీ వేల కనవడియున్నావు ?

అహో ! తేభక్తి సూత్రాణాం భాష్యయాజ్ఞాం దదాసి మే
నివేదయామి చాత్మానం తమసా మాలయం మునే ! 10

అహో ! నీ భక్తి సూత్రములకు భాష్యమును వ్రాయుటకు ఆజ్ఞనిచ్చుచున్నావు. కానీ ఓ దేవమునీ ! వీడు తమస్సులకు నాలయమైన మూఢాత్ముడు (ఎట్లు వ్రాయగలడు ?).

ప్రాణావశేష సమయో మమ యాతు కోఽపి
పింఛావతంస పురుషస్య గుణస్తవేన
యోఽనర్తయ ద్ద్రుమ దళాన్యపి మన్దమన్దం
గోగోపికాభి రభిత స్సహ వేణుగానైః. 11

దేవమహర్షీ ! నా యీ ప్రాణావశిష్టమైన జీవితమెంత మిగిలి యున్న, అంతయు, పింఛాలంకారముగల పురుషుని గుణస్తవము చేత వెళ్ళిపోవు గాక. అతడు, గోవులను, గోపికలతోబాటు తనచుట్టునున్న చెట్ల ఆకులను గూడ మందముగ, తన వేణుగానములచేత నర్తింపచేసెను.

గోపగోపికా – గోకులాన్తరే, వేణుగీతికా – లోలమాశ్రయే 12

గోపాల, గోపికా, గోకులమునందు, వేణుగాన లోలుడగు వానిని ఆశ్రయించుచున్నాను.

దేవదేవహృత్ – ఏవధావితమ్, తస్యవిద్యుతా – కే మహర్షయః? 13

ఆ కృష్ణ మేఘము యొక్క సౌందర్య విద్యుత్తు చేత, దేవదేవుని హృదయమే పరుగెత్తినది. ఇక మహర్షులెంత ?

వంశవాద్యవ త్పల్లవాధరః, శ్రేయసే శ్రియో – వల్లభస్య మే 14

లక్ష్మీవల్లభుని యొక్క వేణునాదమును చేయు చిగురుటాకు వంటి పెదవి, నాయొక్క క్షేమమునకు అగుగాక.

తస్యనర్తనం–హృద్వివర్తనం, ఝుల్లిలజ్ఝల – ధ్వాన పాదయోః 15

ఆ కృష్ణుని యొక్క ఝులఝుల ధ్వనులు గల పాదముల ప్రతి నర్తమును నా హృదయము మెలికలు తిప్పుచున్నది.

దృశ్యతే మయా–కః పునఃపునః? నీలరోచిషాం–రాశిరుజ్జ్వలః 16

నీలకాంతుల యొక్క ఉజ్జ్వలరాశి నాచే మాటిమాటికిని చూడబచుచున్నది. ఎవరు ఆ రాశి ?

రాస కేళయే – పిఞ్ఛ మౌళయే, మామకం నమో –మాధవాయ తే

నెమలి పింఛమును తలయందు గలవాడును, రాసక్రీడను చేయువాడునగు మాధవునకు నీకు నా నమస్కారము.

రాధయా రహో – రుద్యతే సదా, క్వాసి కృష్ణ! మే–దృశ్యతామితి

రాధ రహస్యముగ నెల్లప్పుడును, " ఓ నా కృష్ణా ! ఎచ్చట నున్నావు? కనపడుము" అనుచు విలపించుచున్నది.

రాస గోపికా –మణ్డలే శతమ్, భిన్న మాశ్రయే – మధ్యగం చ తమ్

రాసక్రీడయందు గోపికల మండలమునందు నూరు రూపములతో నుండి, మరియును మధ్యదేశమందున నుండువానిని ఆశ్రయించుచున్నాను.

బ్రహ్మణా హృతం – గోపగోకులమ్, త్వం స్వయం భవం – స్తేన వన్యసే 20

బ్రహ్మదేవుని చేతనపహరింపబడిన గోపాలురును, గోకులమును, స్వయముగ నీవేయగుచు, తరువాత ఆ బ్రహ్మదేవుని చేత నమస్కరింప బడితివి.

అస్తు తే దయా– తావకాభిధే, వేణునాదవ – చ్ఛ్వసిప్రభో। 21

నీ వేణునాదము వంటి పద్యరచన చేయుచు, నీపేరును గల నాయందు నీ దయ కలుగు గాక.

ఆవర్తోజ్జ్వల దీధితి స్ఫుటకణ శ్రీపాణిచక్రభ్రమం
దిగ్దన్తావళ మూర్ఛిత ధ్వనికర శ్రీపాఞ్చ జన్యోన్ముఖమ్
ఉద్వేల్ల ద్గరుడ ధ్వజాఙ్క రథికం ప్రాగ్జ్యోతిష ప్రస్థితం
కిఞ్చిచ్చారు చరత్యహో। మమ పురో మాయూర పిఞ్ఛం మహః

చక్రముగ తిరుగు కాంతి యొక్క స్పష్టమైన కణముల తేజస్సుతో గూడిన చక్రము చేత గలదియు, దిగ్గజములు కూడ మూర్ఛపోవునట్లు ధ్వనిని చేయుచున్న శ్రీ పాంచజన్య శంఖమును ముఖమునందు కలదియు, బాగుగ ప్రకాశించు గరుడధ్వజము చిహ్నముగ కల రథము నందున్నదియు, ప్రాగ్జ్యోతిష పురమునకు నరకాసురుని చంపుటకు బయలుదేరినదియును, నెమలి పింఛము గల అందమైన ఒకానొక తేజస్సు నాముందు మెదలుచున్నది.

ప్రత్యఙ్గాయిత పల్లవం దద దివ స్మేరామృతం చోత్తమం
మోహిన్యా కమలేక్షణ భ్రమచణం సౌన్దర్య విద్యున్మయమ్
నృత్యన్నిశ్చల మర్ణవం పశుపతే శ్చిత్తం చ కల్లోలయత్
క్షీరోదన్వతి కిఞ్చిదుత్థి తమహో। నారాయణీయం మహః 23

ప్రతి అంగము చిగురుటాకువలె నున్నదియు; ఉత్తమమైన మందహాసామృతమును విచ్చుచున్నదనియును, కమలముల వంటి చూపులను త్రిప్పుచున్నదనియును, సౌందర్యవిద్యుత్తులతో గూడినది యును, పశుపతియొక్క నిశ్చలమైన చిత్త సముద్రమును కూడ కల్లోలితము చేయుచు, పాలసముద్రమున ఆహా! ఒకానొక నారాయణీయ మైన తేజస్సు మోహినీరూపముతో పైకి లేచినది।

అహహ! తావకం లోచనద్వయం
కమలకోమలం రాగపాటలమ్
తరుణ। రాధికా మార్గలాలసం
మయి వివర్తితం కిఞ్చిదస్తుతత్ 24

అహో! కమల కోమలము, అనురాగ పాటలము అ నీలోచన ద్వయము రాధ వచ్చు మార్గమునందే లగ్నమైయున్నది. ఓ యువకుడా! నీ దృష్టిని కొంచెము నావైపుకు త్రిప్పుము.

కిఞ్చిదావల్గితగ్రీవా - ధేను మధ్య పురస్థితః
వ్యత్యస్త చరణఃకోఽయం మనోమథ్నాతి వేణునా ? 25

కొంచెము వంచిన మెడగల ఆవు యొక్క మధ్యభాగమునకు ముందువైపున, రెండు పాదములను తారుమారుగ పెట్టి, వేణుగానము చేత మనస్సును మథించుచున్నట్టి ఇతడెవరు ?

దయారసాన్తః కరణార్ద్రకోమల
స్సుదామసన్దర్శన దుఃఖవేపథుః
శ్రుతిద్రుమాన్త స్థితిమా నవేక్షతాం
స మాం క్షణం వల్లవ వంశ పల్లవః 26

దయారసముతో ఆర్ద్రమైన అంతఃకరణ కోమలమును, కుచేలుని చూచుటచేత దుఃఖముతో కంపించుచున్నదియును, వేదవృక్షము యొక్క కొస భాగమున నున్నదియునగు యాదవ వంశ పల్లవము నన్ను ఒక్కసారి చూచుగాక.

నీలోర్వీ వ్యోమ భృఙ్గ ద్వయ మధుభరణాయత్త పాదాబ్జయుగ్మం
ముక్తా నక్షత్ర రాశీకరణ తత తనుశ్యామల స్నిగ్ధవాసః
ఆనమ్రం దైత్యమేకం కణమివ తమసః క్షేప్తు మర్కాంశు హాసై
రాహో! శ్రీ వైష్ణవం యత్త్రిపద మపదగం జృమ్భతే జృమ్భతాం తత్

నీలమైన భూమియు ఆకాశము అను రెండు తుమ్మెదలకు మకరందాహారమునిచ్చుటకై వాటి వద్దకు వచ్చిన రెండు పాదపద్మములు కలదియు, నక్షత్రములను ముత్యములను పోగుచేసుకొనుటకు పరచబడుచున్న శరీరమను నీలపు పట్టువస్త్రమును గలదియు, ముందు నమ్రుడైన రాక్షసుడను ఒక చీకటి అణువును, తన నవ్వు అను సూర్యకాంతి చేత విసరి వేయుటకై, మూడు పదములు కలదియు, పదములకు (వర్ణించుటకు) చిక్కనిదియునగు ఏ వైష్ణవము, ఆహో! విజృభించుచున్నదో, అది విజృంభించుగాక.(త్రివిక్రమావతారము).

అలం కమల నేత్రయా కమల శత్రుణా చాప్యలం
సదాశివ విరోధినా కమలసాయకేనాప్యలమ్
క్షణక్షణ సముల్లస న్మదన తాత లీలా శత-
స్మృతి త్రుటితబన్ధనం నమత బన్ధనం ఛన్దసామ్. 28

కమలాక్షితోనింక చాలును. కమల శత్రువైన చంద్రునితో నింక చాలును. సదాశివుని విరోధియగు కమలసాయకుడగు మన్మధునితో నింక చాలును. ప్రతి క్షణము ఉల్లాసముతో కూడిన మన్మధనుని తండ్రియగు విష్ణులీలాశతముల స్మరణము చేత జారిపోవుచున్న సంసారబంధనములు గల ఛందోబంధములగు యీ పద్యములను నమస్కరించుడు.

వన్దే తమర విన్దాక్షం గోవిన్దం నన్దనన్దనమ్
బృన్దావన వనానన్ద - మన్దహాసాంశుమన్దిరమ్. 29

అరవిందనేత్రములు గలవాడును, బృందావనమునకు ఆనందమునిచ్చుచున్న మందహాస కిరణముల మందిరమైన, నందనందనుడైన గోవిందుని నమస్కరించుచున్నాను.

స్మరస్య హి రసోఽస్మాభి శ్శృఙ్గార స్సమగీయత
తత్రాత స్స్మరతాతస్య రస స్సంప్రతి గీయతే. 30

మాచేత పూర్వము కావ్యములలో మన్మధుని శృంగార రసము కీర్తింపబడినది. ఇప్పుడు ఆ మన్మధుని అబ్బయగు విష్ణువునకు సంబంధించినదియును, శృంగార రసము అబ్బయగు భక్తిరసము వర్ణింపబడుచున్నది.

జారశ్చోర ఇతీరితోఽపి భగవా నస్మాభి రాలోక్యతే
సాక్షద్బ్రహ్మ హి తేన దత్త చరమజ్ఞానార్క చక్షుస్స్ఫుటమ్
భూభార ప్రశమార్థ మాగత మభిజ్ఞాతుం స నేచ్ఛత్యపి
తత్కారుణ్యవశా ద్వయం భవమహావారాశి ముత్తారితాః. 31

జారుడు, చోరుడని చెప్పబడినను, మాకు భగవంతుడిగను, సాక్షాద్బ్రహ్మముగను, ఆయనచే నీయబడిన జ్ఞానసూర్య నేత్రమునకు స్పష్టముగ చూడబడుచున్నాడు. భూభారమును తగ్గించుటకు వచ్చిన వానిని గుర్తించుటకు ఆయన ఇష్టపడక పోయినప్పటికిని, ఆయన దయచేత మేము సంసార మహాసముద్రమును దాటింపబడితిమి.

విలాసశతసున్దరం నటనకోటి చూడామణిం
సవిభ్రమ పదక్రమం చలకిరీట పిఞ్ఛోజ్జ్వలమ్
స్వప న్నపి పిబం శ్చల న్మధుర హాస మస్మత్పురః
కమప్యమిత కోమలం కమలనేత్ర మాలోకయే. 32

నూరు విలాసములతో సుందరుడును, కోటి నటనలు చేయుటలో శిరోరత్నము, విభ్రమముతో గూడిన పాదవిన్యాసము కలవాడును, మధురహాసమును గలవాడునగు అమితకోమలుడైన కమల లోచనుని, నిద్రపోవుచు, త్రాగుచు, కదలుచు, నాముందు ఎల్లప్పుడును చూచుచున్నాను.

అస్మాకం వసతి ర్భవత్వపి పయోరాశేశ్చ పారే వరే
జన్మోర్వ్యామథ తేన కిం ? సమమిదం పశ్చైవ భూతాని హి
సంసారార్ణవ మధ్య గుప్త నగరీ హృద్ద్వారకాయాం సదా
ఛన్దో బన్ధన దోలికాసు చలితః పింఛావతంసోయది 33

సంసార సముద్రము మధ్య మందుమునుగక రక్షింపబడిన హృదయమను ద్వారకయందు పద్యబంధనములను ఊయెలలయందు, పింఛాలంకారము గలవాడు ఊగుచుండునేని. మా నివాసము జన్మ స్థలములోనగు గాక – లేక సముద్రము యొుక్క ఆ గట్టునగాక. దీనివలననేమున్నది ? అన్ని ప్రదేశములందును ఆ పంచభూతములే వున్నవి గదా.

ఉద్యత్కాలియ మర్దనోచ్చల శిరోనీలాంశుమత్పక్షకం
గోపీపీన పయోధరేక్షణ సముల్లాస స్ఫురన్నర్తనమ్
ఆలోలంభువి ధార్త రాష్ట్ర దమనే బృన్దావనాదాహృతం
ధత్తే నీలమయూర రాజమవరం క్రీడావనం మే మనః. 34

పైకి వచ్చుచున్న కాలియ సర్పమును మర్దనము చేయునపుడు చలించుచున్న శీర్షనీల కాంతి పక్షము గలవాడును (నెమలి శీర్షపక్షము/ నెమలికన్ను) గోపికల పీన పయోధరముల (మేఘములు / స్తనములు) ను చూచుటచేత ఉల్లాసము ప్రకాశించు నృత్యము చేయువాడును, ధార్త రాష్ట్రుల (సర్పముల / కౌరవులు) నణచుటయందు నాసక్తి గలవాడును, బృందావనము నుండి తీసుకురాబడిన అపర నీలమయూర రాజము (నెమలి / కృష్ణుడు)ను, ఉద్యానమైన నా మనస్సు ధరించియున్నది.

సౌవర్ణాభరణైరలఙ్కృత తను స్స్వన్ద్వాంశుభి ర్విద్యుతా
ముక్తాహార చలత్విషా రసమయో జాతః కిల శ్రావణే
బర్హాఖణ్డల చాపఖణ్డ శిరసా బృన్దావన ప్రాణదః
కశ్చి న్నీలవలాహకో మయి దయాౖ౽౽సారం చిరం వర్షతు. 35

బంగారు ఆభరణములను సంధ్యాకాంతులతో నలంకరింపబదిన దియును, ముత్యముల హారమను విద్యుత్తు యొక్క చలించు కాంతితో, రసమయమై, శ్రావణమాసమందు జన్మించిన, నెత్తిమీద నెమలి పింఛమను ఇంద్రధనస్సుతో, బృందావననమునకు ప్రాణమునిచ్చుచున్న ఒకానొక నీలమేఘము నాయందు దయయను మహావర్షమును కురియుగాక.

పిఞ్ఛావిష్కృత శేఖరాయ, తులసీహారాయ, పీతామ్బర
వ్యానద్ధాయ కటేరథః కరతలే పారిప్లవద్వేణవే
సాయంకాల వనాన్త రాగత గవాం పశ్చాత్కృతాయ వ్రజె
ర్వామాఉఉలోకన వామలోచనకృత స్పన్దాయ తే వన్దనమ్. 36

పింఛాలంకారము తలపైనున్న వాడును, తులసీ హారము కలవాడును, నడుముక్రింద భాగమున పీతాంబరమును ధరించిన వాడును చేతిలో త్రిప్పబడుచున్న వేణువు గలవాడును, అందమైన స్త్రీని చూచి ఎడమకన్ను గీటుచు సాయంకాలమున ఆవుల వెంట వచ్చుచు బాగుగ వెనుకబడిన వాడునగు నీకు వందనము.

పాదక్షేప ఝుల్ఝ్ఝల ధ్వనిరయై రానన్ద మాతన్వతే
ముక్తా మేఖలయావిశిష్ట కలయా చక్షు స్సమాకర్షతే
ఆలిప్తాయ పయోభి రన్తిమగృహద్వారా ద్బహిర్ధావతే
కస్మైచి న్మహసే నమాంసి మహతే బాలాయ నీలాయ తే. 37

ఇంటి వెనుక వాకిలి ద్వారా పరుగెత్తుచున్నదియును, ఒంటి నిండా పాలు కారుచున్నదియును (దొంగతనము చేసి పాలుత్రాగియని భావము) పాద విన్యాసములందు గజ్జెల ఝులఝుల ధ్వనులతో ఆనందమును అందరికిని కలిగించుచు, ముత్యముల మొలనూలు యొక్క విశేషకాంతి చేత నేత్రములనాకర్షించున్నట్టి ఒకానొక బాలరూపమగు మహానీలతేజస్సునకు నమస్కారములు.

తస్యేచ్ఛా యది శత్రురేవ పరమం మిత్రం సక్ప జ్జాయతే
మిత్రం స్యా దథ శత్రురేవ సహసా సజ్జః కుత స్తజ్జనైః

నాలం వా భువనస్థ జఙ్గమమనోయన్త్రాణి యస్యేచ్ఛయా
చాల్యన్తే యది చిన్తిత స్స భగవా న్నారాయణః కేవలమ్ ? 38

ఆయన సంకల్పమున్నచో శత్రువు గూడ పరమమిత్రుడగు చున్నాడు, మిత్రుడు పరమశత్రువుగను నగుచున్నాడు. కాన, మైత్రి కొరకు జనులతో సంగమేల? ప్రపంచములోగల సర్వప్రాణుల మనోయంత్రములు ఎవరి ఇచ్ఛచేత చలించుచున్నచో, ఆ భగవంతుడైన నారాయణుని చింతించిన చాలదా ?

ఏకేనైవ కిలాక్రమేణ గగనం యస్యావృతం చ క్షితిః
పాతాళ ప్రతిపాదితో బలిరధః క్షిప్తో మహాదానవః
యద్ధూళిప్రసరేణ గౌతమసతీ నిన్యే శిలాస్వస్థితిం
శ్రీపాదం తవ చిన్తయామి సతతం శ్రీశఙ్ఖచక్రాఙ్కితమ్. 39

దేనియొక్క ఒకే ఒక అక్రమణము చేత భూమియును, గగనమును ఆవరింపబడినచో, ఒకే ఒక తొక్కుచేత మహాసురుడైన బలిక్రిందకు నెట్టబడి పాతాళమునకు పంపబడెనో, దేని ధూళిచేత గౌతమ భార్యయైన అహల్య తిరిగి తన స్వరూపమును పొందెనో అట్టి శ్రీ శంఖ చక్రములతో గూడిన నీ శ్రీపాదమును చింతించుచున్నాను.

పాపధ్వాన్తనిరాస దీధితిమతాంగ ఙ్గామ్బుసాం కారణం
బ్రహ్మాస్త్రా హత పాణ్డవా ఙ్కుర శిశోస్సుర్శేన జీవప్రదమ్
గోపీ చఞ్చల నూపురధ్వనికరం స్పన్దేన బృన్దావనే
వన్దే శ్రీ చరణారవిన్ద మరుణం శ్రీపాణినా లాలితమ్. 40

పాపమను చీకటిని పోగొట్టు తెల్లని కాంతిగల గంగాజలములకు జన్మస్థానమును, బ్రహ్మాస్త్రము చేత కొట్టబడిన పాండవ వంశాంకురమైన పరీక్షిత్తు శిశువుకు జీవిని ఇచ్చినదియును, బృందావనమునందు కేవల స్పందనముల చేత గోపికల చంచలములైన పాదములందు గజ్జెల ధ్వనితో గూడిన నృత్యమును కలిగించునదియును, లక్ష్మీదేవి పాణిచే లాలింపబడిన దియునగు శ్రీచరణ కమలమును నమస్కరించుచున్నాను.

ముక్తాహార కులాకులైరవయవై స్స్వర్ణామ్బరో వర్ణితో
మధ్య స్థాపిత వేణునా చ మకుటే మాయూర పిఞ్ఛేన చ
వ్యత్యస్తేన పదద్వయేన హసతి శ్రీ రుక్మిణీ భామయో
రంసాలమ్బిత బాహురాత్మని మహ ప్రాణప్రియాం రాధికామ్. 41

ముక్తాహార కులములతో నాకులమైన అవయవములతో, పీతాంబర ధారియైన వాడు, నడుమునందు దోపియున్న వేణువుతో, కిరీటమున నెమలి పింఛముతో, పదములను వ్యత్యస్తముగనుంచి, రుక్మిణీ సత్యభామల భుజముల మీదుగ తన బాహువులను వేసి, మనస్సులో ప్రాణప్రియమైన రాధికను ధరించియున్నట్టి, నాచే వర్ణింపబడిన కృష్ణుడు నవ్వుచున్నాడు.

సమ్పాదితే యశో ద్రవ్యే మనుష్యైః కోటికోటిభిః
అనిత్యే కాలయోగేన భూతే సంప్రతి భావిని. 42
తత్సర్వ శక్తి విజ్ఞానా దహమ్భావస్య చ చ్యుతేః
అస్వార్థాఽకారణం ప్రేమ తస్మిన్నిత్యం హి కస్యచిత్. 43

వెనుక, ఇప్పుడును, ముందు కాలమునందును, మనుష్యుల చేత సంపాదింపబడిన కీర్తి, ధనము యీ రెండును కాల యోగముచేత అశాశ్వతములగుచున్నది. ఆ భగవంతుని సర్వశక్తి వంతునిగ తెలుసుకొని, అహంకారమును పరిత్యజించి, ఆ భగవంతునియందు స్వార్థ రహితమైనట్టిదియు, కారణములేనట్టియునగు ప్రేమరూపమగు భక్తి ఏ ఒక్కనికో కలుగును.

నీలో నృత్యతి కృష్ణ ఏష యమునా తోయం చ నీలం సదా
ప్రజ్ఞానం ఘనరమ్యకాన్తి సగుణం తన్నిర్గుణం బ్రహ్మ హి
నక్తంనక్త మపూరయం స్తను ఘటా నాద్యేన బృన్దావనే
జీవాకాశ ఘటాన్తరాణ్య హరహో గోప్యః పరేణోత్తమాః. 44

నీలమైన కృష్ణుడు సగుణ బ్రహ్మము, నీల యమునా తోయము నిర్గుణ బ్రహ్మము – రెండును నిత్యము నర్తించుచునే యున్నవి. ప్రజ్ఞాన

ఘనమైన నీలమేఘ సుందర కాంతిని రెండును కలిగియున్నవి. ప్రతిరాత్రి యును, మొదటి సగుణ బ్రహ్మముతో, బృందావనమున ఉత్తమ గోపికలు తమ శరీర ఘటములను నింపుకొనిరి. ప్రతి పగలును శరీర ఘటములకు లోనున్న జీవాకాశములను రెండవ నిర్గుణ బ్రహ్మముతో నింపుకొనిరి. (పగలు మననము, రాత్రి శరీర సంగమును చేసిరని భావము. యమునా జలముతో తను=చిన్న ఘటములను నింపుకొనుటయు కలదు).

కామోఽపి కణ్టకేధ్మేవ పావకే ఫాల భస్మసత్
ధర్మోఽపి నాస్తికస్యాత్ర పల్వలస్థేవ శర్కరా. 45

కామమైనను, పరమాత్మ సమర్పితమైనచో, పిచ్చి ముళ్ళకంప అగ్నిలోబడి పవిత్రమైన నుదుట ధరించు విభూతియగుచున్నది! నాస్తికుడా చరించు దానాది ధర్మమైనను, భగవంతుని వదలి కేవల లోకమునకే సమర్పితమైనప్పుడు (అనగా లోకోపకారములను చేయుట), బురద గుంటలో పడిన చక్కెర వలె అపవిత్రము నిరుపయోగమే అగును.

యః కామః పరపూరుషప్రణిహితో వైవస్వతప్రాపక
స్సోఽయం గోపవధూజనస్య భగవత్ప్రాప్తి ప్రదస్తత్కథమ్?
స స్వామీ జగతాం జనిస్థితి లయా యస్మాత్స దత్తప్రభుః
ద్వారగ్రన్థి శలాకయా నపరయా తౌబన్ధ మోక్షౌకిల. 46

పరపురుషునియందుంచబడిన ఏ కామము పతివ్రతను యముని వద్దకు చేర్చుచున్నదో, అదే కామము భగవంతునియందుంచబడగా మోక్షపదమును చేర్చుచున్నది. ఇది ఎట్లు? ఆ భగవంతుడే సర్వజగత్తులకు సృష్టి, స్థితి, లయుమును చేయు స్వామియగు దత్తప్రభువు. ఒకే తాళము-చెవి, ఒక వైపునకు తిప్పబడిన బంధమును, మరొకవైపునకు తిప్పబడినచో మోక్షమును కలుగచేయుచున్నవి కదా.

స ఏవ పురుష స్సర్వే స్త్రియో జీవా ఇతీర్యతే
పురుషాధీనయోషిద్భి ర్నాటకే తత్త్వతః పరమ్ 47

పరమాత్మ ఒక్కడే పురుషుడు. సర్వజీవులును స్త్రీలే. ఈ

విషయమే ఈ విశ్వనాటకములో బోధించబడుచున్నది. భర్తయగు పురుషుని శరణము జొచ్చిన పతివ్రతయగు స్త్రీ, సర్వజీవులును స్త్రీలే కావున పురుషుని శరణమునొందవలయునని సూచించుచున్నది. ఈ సత్యమైన అర్థమును వదలి పురుషవేషమునున్న, స్త్రీ స్వరూపుడగు జీవుడు నాటకభ్రమలోపడి అహంకరించరాదు. ఇట్లే యీ సత్యార్థమును తెలియక, స్త్రీ వేషముననున్న స్త్రీ స్వరూపుడగు జీవుడును, నాటకభ్రమలో పడి, పురుషుడగు భర్తను ద్వేషించరాదు. అహంకార -ద్వేషములు జీవులకు ముక్తికి అవరోధములు. ప్రకృతి రూపులగు సర్వజీవులును (పరాప్రకృతి=జీవుడు, అపరాప్రకృతి=దేహము) పురుషుడగు పరమాత్మకే, సర్వభావములతో, శరణాగతులై, సమర్పితులు కావలయును. (జీవుడు ప్రకృతియైనచో, పరమాత్మ పురుషుడు. పరాప్రకృతినే పురుషుడన్నచో, పరమాత్మ పురుషోత్తముడనబడును. కావున, శంకర రామానుజాదుల భాష్యములలో శబ్దభేదమే తప్ప అర్థ భేదము లేదు). ఇదే కృష్ణభాగవతములోని తత్త్వము.

పురుషాహన్తయా బద్ధా స్సర్వాహఙ్కార వర్జితాః
యాచ మానా వనేరామం ముక్తాః కృష్ణప్రసాదతః. 48

బ్రహ్మర్షులందరును తమ సర్వవిధములగు అహంకారములను (విద్యారూపకులాదులు) త్యజించగలిగిరి కానీ, లింగాహంకారమును (తాము పురుషలము అన్నది) విడువలేక పోయిరి. వారు శ్రీరాముని వనములో వారు స్త్రీలుగా మారి భగవంతుని ప్రియునిగా భావించి సేవించ దలిచిరి. వారిని భగవంతుడు స్త్రీలుగా జన్మించమని ఆదేశించి కృష్ణావతారమున వారి ప్రార్థనను మన్నించెను. (ఇచట తాత్కాలిక స్త్రీరూప ధారణ చేత, అహంకారము పోదు కావున, స్త్రీలుగా జన్మించ వలసినదేనని స్వామి అభిప్రాయము). ఇట్లు బ్రహ్మర్షులు సైతము గోపికలుగా జన్మించి, కడపటి జన్మ - స్త్రీ జన్మ ద్వారానే ముక్తిని పొందిరి. ఈ విధముగ కృష్ణలీలలకు పూర్వజన్మ కారణమును గుర్తించవలయును. అది జీవ (స్త్రీ) ఈశ్వర (పురుష) యోగము. పరమ పావనము.

## శ్రీ మద్భాగవత తత్త్వమ్

నవనీత దధిక్షీర – మనోవాక్కాయ కర్మభిః
త్రిహంసాత్మక హంసాయ, గోప్యో హంసత్రయం దదుః 49

ముగ్గురు హంసల (త్రిమూర్తుల) ఏకరూపమైన హంసకు అనగా శ్రీదత్తకృష్ణపరమాత్మకు, గోపికలు మూడు హంసలనిచ్చిరి. ఆ హంసలేవియనగా – పాలు–పెరుగు–వెన్న. ఇవే శరీర – వాక్ – మనస్సులు. ఇవి సత్త్వగుణ నిర్మలములు కాన తెల్లని హంసలు. అనగా త్రికరణములను స్వామికే సమర్పించిరి.

నరకత్రాసముల్లఙ్ఘ్య – పతిపుత్రాంశ్చబాన్ధవాన్
శ్రుతేవేణురవే రాత్రౌ – ఛిన్నబన్ధాః ప్రదుద్రువుః 50

రాత్రియందు కృష్ణవేణునాదము వినిపించగనే, పతులను, శిశువులను, బంధువులను త్యజించి, ధర్మభంగమువలన నరకము వచ్చునన్న భయముకూడ లేక, సర్వబంధములను తెంచుకొని స్వామి వద్దకు పరుగెత్తుకొని వచ్చిరి.

అజ్ఞోనయాదవోఽప్యేతా, దత్తశ్చ మునయశ్శ్రితాః
పరాప్రకృతి జీవస్త్రీ – పురుషజ్ఞాన బోధితాః 51

కృష్ణుడుకానీ, గోపికలు గాని, పామరులగు గొల్లలుగా భావించరాదు, కృష్ణుడు దత్తుడే. గోపికలు మహర్షులు. ఈ మహర్షులు త్రేతాయుగమున దత్తుని ఆశ్రయించినవారే. జీవులందరును పరాప్రకృతియగు చైతన్య స్వరూపులేననియు, పరమాత్మయే పురుషుడను జ్ఞానమును శ్రీదత్త సద్గురువు నుండి పొందినవారే.

సర్వబన్ధన విచ్ఛేదాః, దత్తం ఛిన్నమితి శ్రుతాత్
అధర్మాద్ధర్మమప్యత్ర, తాధర్మా త్తత్ప్రియంశ్రితాః 52

''దత్తంఛిన్నం'' అను లోకోక్తిననుసరించి, గోపికల రూపంలో ఉన్న ఈ మహర్షులకు సర్వబంధములు విచ్ఛిన్నములైనవి. లోకములో అధర్మమును త్యజించి ధర్మమునాచరించిరి. కానీ స్వామి విషయమున, ధర్మమును సైతము త్యజించి స్వామి యొక్క ఇష్టమే పరమాధర్మమని తెలుసుకున్న మహాబ్రహ్మజ్ఞానులే యీ గోపికలు.

పాదధూళిం దదుః కృష్ణ – శిరః పీడార్థ మౌషధమ్
నారదాయ వరం ఘోరం – నరకం భోక్తుముద్యతాః 53

శ్రీకృష్ణుని తలనెప్పి తగ్గుటకు భక్తుల పాదధూళియే ఔషధమని నారదుడు చెప్పగా, సర్వభక్తులును తమ పాదధూళినిచ్చిన మహాపాపము, నరకము వచ్చునని నిరాకరించిరి (రుక్మిణి మొ॥ వారు సైతము). నారదుడు వ్రజమునకు పోయి అడుగగ, గోపికలు వెంటనే తమ పాదధూళినిచ్చిరి. నారదుడు ''దీనివలన మీకు మహాపాపము, ఘోరనరకము వచ్చును. స్వామి నుదుట జీవుల పాదధూళినుంచుట వలన మహాపాపము వచ్చును గదా'' అని చెప్పగా, గోపికలు ''అట్టి ఘోరనరక మైనను మేము అనుభవించుటకు సిద్ధమే. ముందు స్వామి తలనెప్పి వెంటనే తగ్గవలయును పొమ్ము ''అని వచించిరి. ఇట్లు స్వామి కొరకు భయంకర నరకముననుభవించ సిద్ధమైనారు !

స్వామి న్ని మాని న చ కిం తులసీ దళాని
సౌరభ్యవ త్సగుణ నిర్గుణ పావనాని
శ్రీకృష్ణ భాగవత దామ మయా తులస్యా
బద్ధం హరే! ప్రియ! గళే తవ చార్పయామి. 54


ఓ స్వామీ! ప్రియమైన హరీ ! ఈ తులసీదళములు సగుణ బ్రహ్మ సౌరభమును, నిర్గుణబ్రహ్మ పవిత్రతను కలిగియుండలేదా?

వీటితో కృష్ణ భాగవతమను గ్రంథమును తులసీమాలగ కూర్చి, నీ కంఠమున వేయుచున్నాను.

కథఞ్చిద్బహుజన్మాన్తే
మయా భాగవతం కృతమ్
శ్రీకృష్ణ పరిరమ్భాన్త -
ర్విజృమ్భిత సుధారసమ్. 55

శ్రీకృష్ణాలింగనము వలన లోపల విజృంభించిన అమృతము యొక్క రసము గల యీ భాగవతము ఎట్టకేలకు, అనేక జన్మల తరువాత నా చేత వ్రాయబడినది.

ఇతి శ్రీ కాశ్యపసగోత్ర, జన్నాభట్లోప నామక శ్రీ హనుమామ్బా వీరభద్ర విద్వత్సుత, గోపి నామాన్తర, వేణుగోపాల కృష్ణమూర్తి కృతం కృష్ణ భాగవతం సమాప్తమ్.



## శ్రీ కృష్ణస్తుతి

వైజయంతీ దర వనమాలాధర
శంఖచక్రధర పీతాంబరధర
శ్రీకర పురందర గిరిధరనాగర
మురలీధర ఘనశ్యామ మనోహర ॥

## శరణాగతి - భజన్

నందలాల నందలాలా
దయాకరో భగవాన్ ।
భవ సాగర్ సే పార్ ఉతారో
దయాకరో భగవాన్
తుమరి శరణ్ బిన్ అనాధ హే హమ్
దయాకరో భగవాన్
కృపాకరో భగవాన్
బాబా కృపాకరో భగవాన్ ॥ నందలాల నందలాలా
దయాకరో భగవాన్ ॥




బృందా విహారం ప్రేమ స్వరూపం, ద్వారపురీశం ధర్మాధారమ్
శ్రీ యోగిరాజం గురుస్వరూపం శ్రీకృష్ణదత్తం ప్రణమామ్యహమ్



(గోపీగీతలు)



(శ్రీ కృష్ణ భాగవతము)



(దత్త గీతలు) రచనా సమయాలలో

**ప్రొ॥డా॥ జన్నాభట్ల వేణుగోపాల కృష్ణమూర్తి** M.Sc., Ph.D.